26-09Pg1exHMNWJQE 1 GNT_26-09Pg1exHMNWJQE.qxd 9/25/2025 11:58 PM Page 1



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు : fb.com/vaartha Digital

జగన్ హయాంలో సినీ పరిశ్రమకు అవమానం: బాలకృష్ణ 2లో

జిఎస్టీ సవరణలపై ప్రతిపక్షాలు తప్పుదారి: పిఎం 9లో

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-9-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 236 పేజీలు: 12 వెల: 6.50

# ఇక యేటా డిఎస్సీ నోటిఫికేషన్



గురువారం డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగ పత్రాలు అందిస్తున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్

## అత్యంత పారదర్శకంగా ప్రక్రియ చేపట్టాం

## ఉపాధ్యాయులు నిత్యం అప్‌డేట్ కావాలి

## మెగా డిఎస్సీ విజేతల సభలో సిఎం చంద్రబాబు

## 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి: ముఖ్యమంత్రి

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో ఇకపై ప్రతి యేడాది డిఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిరుద్యోగులు ప్రిపేర్ అవుతూ ఉండాలన్నారు.. తొలి సంతకం మెగా డిఎస్సీ ఫైల్ పైనే పెట్టానని గుర్తుచేశారు. వెలగపూడిలోని సచివాలయం సమీపంలో ఏర్పాటు చేసిన వేదికపై 15,941 మంది మెగా డిఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న అందరిని సిఎం అభినందించారు. అవినీతి లేకుండా పారదర్శకంగా డిఎస్సీ ప్రక్రియ చేపట్టి టీచర్ల నియామకం చేపట్టామని వెల్లడించారు. 'బాబు ష్యూరిటీ జాబు గ్యారెంటీ' అనిచెప్పి దాన్ని నిజం చేస్తున్నామని అన్నారు. రూ.10 లక్షలకోట్లు పెట్టుబడులకు ఎంఒయూలు కుదుర్చుకున్నామని త్వరలో 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయని తెలిపారు. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నామని, సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్నభోజనం అందిస్తున్నామని సీఎం అన్నారు. పేరెంట్ టీచర్ల మీటింగులు నిర్వహిస్తున్నాం, మన బడి మన భవిష్యత్‌పేరుతో మౌలిక సదుపా >>2

అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్ 2లో



# ఓడిపోతే అశాంతిని సృష్టిస్తారా?

## బాధ్యత కలిగినవారు శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం బాధాకరం

### అసెంబ్లీలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** శాంతి భద్రతలకు విఘాతం కలిగించే దిశలో కొందరు బాధ్యత కలిగిన వ్యక్తులు వ్యవహరించడం తనకు ఎంతో మనస్తాపం కలిగిస్తుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు, ఓడిపోతే ప్రజలకు మంచిచేయరా,అశాంతిని సృష్టిస్తారా ! అన్నారు.రాష్ట్రంలో శాంతిభద్రతలపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా, నాకుకూడా కొంతఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం,పీకలుకోస్తాం...రప్పారప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్‌పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా....ఓడిపోతే రప్పారప్పానా.... ఇందిరా గాంధీ వంటి మహానాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు.సభకురారు, ఎమ్మెల్యేలను రానివ్వరు... క్వశ్చన్‌లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండిచాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంత మంది >>2

# రెడ్‌బుక్ అంటున్న వాళ్లకు డిజిటల్‌బుక్ చూపిస్తాం

## వైఎస్సార్సీ కార్యకర్తలకు ఇది శ్రీరామరక్ష: మాజీ సిఎం జగన్




**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కార్యకర్తలకు శ్రీరామ రక్షలా డిజిటల్ బుక్ తీసుకొచ్చాం. ఇప్పుడు రెడ్ బుక్ అంటున్న వాళ్లందరికీ రాబోయే రోజుల్లో డిజిటల్‌బుక్ ఎలా ఉంటుందో అర్థమయ్యేలా చేస్తాం'అని మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. ఆ మేరకు జగన్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. జగన్ కార్యకర్తల కోసం డిజిటల్ బుక్ వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. వైకాపా కార్యకర్తలకు ఎవరికి అన్యాయం జరిగినా ఈబుక్‌లో నమోదు చేసుకోవాలి. దీనిలో నమైదేన కేసులపై అధికారంలోకి వచ్చాక ప్రత్యేక బృందాలు వేస్తాం. అన్యాయం చేసిన వాళ్లు రిటైరైనా,ఎక్కడున్నా తీసుకొచ్చి చట్టం ముందు నిలబెట్టి శిక్షపడేలా చేస్తాం.ఈ రోజు అన్యాయానికి గురైన వ్యక్తికి సంతోషం కల్గిస్తాం'అని జగన్ వెల్లడించారు. 'ప్రభుత్వ వైద్యకళాశాలను ప్రైవేటు వారికి అమ్ముతా మంటున్నారు. వీటిని పూర్తి చేయడానికి రూ.5వేలకోట్లు ప్లాన్ చేశారు. కానీ ప్రజలందరికీ >>2

# కక్షసాధింపు చర్యలుండవు

## క్రిమినల్స్ తప్పించుకోలేరు.. వారిని చట్టమే శిక్షిస్తుంది

## ఈగల్ టాస్క్‌ఫోర్స్ ద్వారా మాదకద్రవ్యాల కట్టడి

### సైబర్ క్రైం నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ: అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** కక్షసాధింపు చర్యలకు ఏఒక్కరిపైన తమ ప్రభుత్వం పాల్పడదని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టంచేసారు.అది ప్రభుత్వ ఆలోచన కాదన్నారు.అలా అనుకుంటే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే స్కాములు చేసిన వారిపై చర్యలకు ఉపక్రమించి ఉండేవారమన్నారు. ఉద్దేశ పూర్వకంగా ఆర్థిక నేరా లను చేసిన వారిని చట్టమే శిక్షిస్తుందన్నారు. క్రిమినల్స్ ఎన్ని ముసుగులు కప్పుకున్న తప్పుకో లేదరన్నారు.ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత పాలకుల హయాంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు, కేసులు, నేరస్థులకు అండగా నిలిచిన పరిస్థితులపై గట్టిగా మండిపడ్డారు. >>2

# దూసుకొస్తున్న వాయు గుండం

## పలు జిల్లాలకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్త ప్రతినిధి:** వాయవ్య బంగాళాఖాతంలో ఉత్తర ఒడిశా తీరంలో అల్పపీడనం కొనసాగుతోంది. ఇది గురువారం ఉదయానికి బలహీనపడనుంది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది పశ్చిమ దిశగతా కదులుతూ, శుక్రవారం నాటికి వాయుగుండంగా బలపడే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. దీని ప్రభావంతో రాబోయే అయిదు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ >>2



26-09pg2exHMNWJQE F 2ND_26-09pg2exHMNWJQE F.qxd 9/26/2025 12:14 AM Page 1





యుపిలోని గ్రేటర్ నోయిడాలో అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభిస్తున్న ప్రధాని మోడీ, సిఎం యోగి ఆదిత్యనాథ్ చిత్రంలో ఉన్నారు

# మెగా డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన అందరికీ శుభాకాంక్షలు: డిసిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఉపాధ్యాయ ఉద్యోగార్థులు ఎన్నో ఏళ్ళు డీఎస్సీ కోసం నిరీక్షించారు. ఏక కాలంలో 15,941 మంది ఉపాధ్యాయులను నియమించిన ఈ శుభ సమయం రాష్ట్ర విద్యారంగంలో చిరస్థాయిగా మిగిలిపోతుందని ఉప ముఖ్యమంత్రి కల్యాణ్ "ఎక్స్" వేదికగా పవన్ తెలిపారు. ఎన్నికల్లో యువతకు ఇచ్చిన మాటకు కట్టుబడి మెగా డీఎస్సీ ద్వారా వారికి దారి చూపిన ఘనత కూటమి ప్రభుత్వానిదే దక్కుతుంది. సీఎం చంద్రబాబు డీఎస్సీ నియామకాలపై తొలి సంతకం చేశారు. మంత్రి నారా లోకేష్ గారు ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియను విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లారు. ఈ ప్రక్రియలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాను. ఆరోగ్యం సహకరించని దృష్ట్యా డీఎస్సీ నియామక పత్రాల ప్రదానం కార్యక్రమానికి నేను స్వయంగా హాజరు కాలేకపోయాను. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవితకు బాటలు వేసే బృహత్తర బాధ్యత ఈ రోజు నియామక పత్రాలు అందుకుంటున్న ఉపాధ్యాయులపై ఉంది. మరొక్కసారి మెగా డీఎస్సీ - 2025లో ప్రతిభ చూపి ఉద్యోగ విధుల్లో చేరుతున్న ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.



గురువారం తిరుమలలో శ్రీవారి ధ్వజస్తంభానికి మొక్కుతున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు

## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు
# తిరుమలేశుని దర్శనం

**తిరుమల, సెప్టెంబరు 25(ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలందరూ ఆరోగ్యంగా, సంతోషంగా, సంతృప్తిగా జీవించాలని ఆకాంక్షిస్తూ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు ప్రార్థించారు. తిరుమల పవిత్రతను కాపాడే ఆవశ్యకతను ప్రజల్లో విస్తరింపలన్నారు. ఇందుకు టిటిడితోపాటు శ్రీవారిసేవకులు కూడా ముందుండాలని సిఎం చంద్రబాబు కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు గురువారం ఉదయం ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ దంపతులు, కుటుంబంతో కలసి సిఎం చంద్రబాబునాయుడు ఆలయం వద్దకు చేరుకున్నారు. ఆలయ మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, బోర్డుసభ్యులు భానుప్రకాశ్ రెడ్డి, దివాకర్‌రెడ్డి, నరేశ్, పనబాకలక్ష్మి, టిటిడి ఇఒ అనిల్‌కుమార్ సింఘాల్, ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆలయ సాంప్రదాయంతో ఇస్తికఫాల్‌తో స్వాగతంపలికారు. ఆలయం లోపలకు చేరుకున్న వీరివురూ తోలుత ధ్వజస్తంభానికి నమస్కరించారు. ఆనందనిలయంలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకులు మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ బిఆర్నాయుడు, సిఎం చంద్రబాబు, ఇఒ సింఘాల్‌కలసి శ్రీవారితీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి చిత్రపటం, శేషవస్త్రంతో సత్కరించారు. దేవదేవుని దర్శనంచేసుకోవడం ఆనందంగాఉందని రాధాకృష్ణన్ అనుభూతి చెందారు.

# కక్షసాధింపు చర్యలుండవు

>> తాను, ప్రస్తుత మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు అందరూ గత ప్రభుత్వ అరాచకాలకు బలయ్యారని, కేసుల వలయంలో ఇరుక్కుపోయారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారు. ప్రస్తుత స్పీకర్ అయ్యన్న పాత్రుడిపై అత్యాచార యత్నం కేసు కూడా పెట్టారు. గత పాలకుల ఆరాచకాలకు నేను మొదటి బాధితుడిని. నా మీద 17 కేసులు పెట్టారు. ఇది అరాచకానికి పరాకాష్ట" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర చేసిన మంత్రి లోకేష్ మీద కూడా కేసులు పెట్టారని గుర్తు చేశారు. అంగళ్లులో తనపై దాడి చేసి, మళ్లీ తనపైనే కేసులు పెట్టారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజలతో మాట్లాడేం దుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు కట్ చేసి వేధించారు" అని దుయ్యబట్టారు. ఆ సమయంలో అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్ధన్ రెడ్డి, ధూళిపాళ్ల నరేంద్ర, జెసి ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి వంటి నేతలందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. రఘురామకృష్ణరాజును అరెస్టు చేసినప్పుడు తాము నిద్రపోలేదని, అమరావతి రైతుల పాదయాత్రలో కూడా అడుగడుగునా అడ్డంకులు కల్పించారని గుర్తు చేశారు. రైతులు స్నానం చేసే బాత్రూములపై డ్రోన్లు ఎగరేశారని, పారిశ్రామికవేత్తలే భరించలేక రాష్ట్రం విడిచిపోయారని వ్యాఖ్యానించారు. గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తరలించారని, రాజకీయాల నుంచే తప్పుకున్నారని చెప్పారు. గత పాలకులు ప్రవర్తించిన విధంగా మనం ప్రవర్తించకూడదు. తప్పు చేసిన వారెవరైనా శిక్ష తప్పదు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసుకుంటాం" అని సిఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. 'జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సిఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం' అని వ్యాఖ్యానించారు. 'రాష్ట్రంలో డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమాన్ని చేపట్టాం. ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికడుతున్నాం. పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర వస్తున్నా, కఠిన చర్యలు తీసుకుంటున్నాం' అని వివరించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ 'మహిళలపై నేరాలు గతంతో పోలిస్తే 4.84 శాతం తగ్గాయి. వరకట్న మరణాలు 43శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15శాతం తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25 తగ్గాయి. 343 మందికి శిక్షలు పడ్డాయి" అని వివరించారు. మహిళలపై నేరం జరిగితే 810 నిమిషాల్లోనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకునేలా వ్యవస్థ ఏర్పాటు చేశాం. శక్తి టీమ్‌లను ఏర్పాటు చేశాం. సెక్సువల్ అఫెండర్లపై రౌడీషీట్లు తెరుస్తాం. వారి ఫోటోలను ఆన్‌లైన్‌లో పెట్టి ఎక్స్‌పోజ్ చేస్తాం. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుంది" అని హెచ్చరించారు.

గత పాలకుల హయాంలో కేసులు, వేధింపులు, నేరస్థులకు అండ, ప్రజాస్వామ్యంపై దాడులు జరిగాయని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం చట్టప్రకారం నడుస్తుందని, శాంతిభద్రతల పునరుద్ధరణ, సైబర్ క్రైమ్ నియంత్రణ, డ్రగ్స్ అరికట్టడం, మహిళల భద్రత వంటి అంశాల్లో కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు,వివేకా హత్య కేసు విషయాన్ని ప్రస్తావిస్తూ ఆ ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నాడు. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా నన్ను ఏమార్చారు. శంకరయ్య ఒక సిఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. క్రిమినల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, ప్రస్తుతం ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైమ్స్ ఎక్కువయ్యాయి. 'పేటీఎం బ్యాచ్' లు పెద్ద ఎత్తున ఫేక్ ప్రచారాలు చేస్తున్నారు. వీరిని ఎక్కడఉన్నా తీసుకువస్తాం. ఈ వ్యవహారంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేశాం" అని అన్నారు. సైబర్ ఫ్రాడ్స్ వల్ల కోట్ల రూపాయల నష్టం జరుగుతోందని, ఇడి, కస్టమ్స్ పేరుతో ప్రజలను మోసగిస్తున్నారని చెప్పారు. ఈ సమస్యను అరికట్టడానికి ప్రత్యేకంగా కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు.

తప్పు చేసిన వారెవరైనా శిక్షతప్పదు. చట్టం ప్రకారం మాత్రమే చర్యలు తీసుకుంటాం" అని సిఎం స్పష్టం చేశారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఎలాంటి రాజీ లేదని, ప్రజల్లో భద్రతా భావన కలిగించేందుకు కూటమి కట్టుబడి ఉందని తెలిపారు. జైల్లో నా కదలికలు చూడ్డానికి కూడా డ్రోన్ ఎగరేశారు. అయినా ప్రజలు నాపై నమ్మకంతో నన్ను నాలుగోసారి సీఎం చేశారు. కక్ష రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టులు చేసేవాళ్లం" అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఓ ఉద్యమంగా డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నాం.ఈగల్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి, మాదక ద్రవ్యాలను కట్టడి చేస్తున్నాం డ్రగ్స్, గంజాయి పండించినా, స్మగ్లింగ్ చేసిన వ్యక్తులపై కేసులతో పాటు ఆస్తులు సీజ్ చేసేందుకు కూడా చర్యలు చేపట్టాంరాష్ట్రంలో గంజాయిని జీరో కల్టివేషన్ స్థాయికి తీసుకువచ్చాం. అయితే పొరుగు రాష్ట్రాల నుంచి కొంతమేర అక్రమంగా రవాణా అవుతోంది. సోషల్ మీడియా ద్వారా తీవ్రస్థాయిలో వేధింపులు చేస్తున్నారు.వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి ప్రపంచ వ్యాప్తంగా పేటియం బ్యాచ్ లను పెట్టి ఫేక్ ప్రచారం చేయిస్తున్నారు ఈ వ్యవహారంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశాం. ఫేక్ ప్రచారాలు చేసే నేరస్తులు ప్రపంచంలో ఎక్కడున్నా తీసుకువస్తామన్నారు. మహిళలపై కించపరిచేలా పోస్టులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ తరహా నేరాలపైసీరియస్‌గా వ్యవహరిస్తాం.. అలాగే రాష్ట్రంలో సైబర్ ఫ్రాడ్స్‌తో కోట్లలో నష్ట పోతున్నారు.. బాగా చదువుకున్న వ్యక్తులు కూడా సైబర్ ఫ్రాడ్స్ ఉచ్చులో పడి నష్ట పోతున్నారు. ఇడి కస్టమ్స్ అనే పేరు చెప్పి డబ్బులు కాజేస్తున్న పరిస్థితి ఉంది.. సైబర్ క్రైమ్స్, ఫ్రాడ్స్‌పై మోసపోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను.. సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేకంగా కార్యాచరణ చేపట్టాం.. ఫోరెన్సిక్స్ ను కూడా బలోపేతంచేస్తున్నాం.. తోట చంద్రయ్య హత్యకేసుపై సిఐడి దర్యాప్తునకు ఆదేశించాం .. బాపట్లలో అమర్నాథ్ గౌడ్‌ను కాల్చేసిన ఘటనపైనా దర్యాప్తు జరుగుతోందన్నారు.పౌరులు భద్రంగా ఉండాలంటే శాంతిభద్రతలు పటిష్టంగా ఉండాలి. గత పాలకుల హయాంలో జరిగిన అరాచకాలను ఇంకా జీర్ణించుకోలేకపో తున్నాం నేరస్థులను నియంత్రించి శాంతిభద్రతలను కాపాడుకోవాలి. ముఖ్యమంత్రిగా ఎప్పుడున్నా శాంతిభద్రతల విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు. రాష్ట్ర ప్రజలు, ఎన్డీఏ కార్యకర్తలు అంతా గత పాలకుల చేతుల్లో బాధితులే, శాంతిభద్రతల్ని పూర్తిస్థాయిలో నిర్వహించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.

# అశాంతిని సృష్టిస్తారా?

>> సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్‌లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీనామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకువెళ్లారు.... ఇప్పుడు సుప్రీం కోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లాడలేను.. అయినా మాట్లాడాలి అనిపించింది. పిల్లల భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ వ్యాఖ్యానించారు. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హతమార్చారని తెలిపారు. అందుకనే వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించారంటూ యరపతినేని వ్యాఖ్యలు చేశారు.

# వాయు గుండం

>> కేంద్రం పేర్కొంది. శనివారం వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరికలు జారీ చేసింది.మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు శ్రీకాకుళం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, విజయనగరం తదితర జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసాయి. అత్యధికంగా శ్రీకాకుళం జిల్లాలోని రణస్థలంలో 89.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## వారం - వర్జ్యం

26-09-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
చవితి ఉ.9.33
విశాఖ రా.10.09
వర్జ్యం : రా.2.38-4.26
దు.ఉ.8.23-9.11, మ.12.24-1.12
శుభసమయం : ఉ.6.30-7.15, సా.6.30-7.15
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** సుదూర ప్రాంతాలలోని మీ ఆత్మీయుల సహాయసహకారాలు అందుకుంటారు.

**వృషభం:** కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని పొదుపు పథకాలపై దృష్టి సారిస్తారు.

**మిథునం:** విమర్శలను లెక్క చేయక మీ ఆలోచనలకు రూపకల్పన చేస్తారు.

**కర్కాటకం:** జీవిత భాగస్వామితో సంయమనం పాటించడం వలన లాభ పడుతారు. ఫలితాలు కూడా లాభసాటిగానే ఉంటాయి.

**సింహం:** చేపట్టిన వ్యవహారాలలో నిదానం అవసరం. ఋణాలు కొంతవరకు తీరుస్తారు.

**కన్య :** పెద్దలతో మాట్లాడేటప్పుడు సంయమనం పాటించండి. వివాహ యత్నాలు ఫలిస్తాయి.

**తుల :** ఉద్యోగులు అదనపు బాధ్యతలు మోయాల్సి ఉంటుంది. వాహనసౌఖ్యం పొందుతారు.

**వృశ్చికం:** కుటుంబసభ్యులతో కలిసి శుభకార్యాలలో పాల్గొంటారు. వస్తు, వస్త్రాల లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** దూరపు బంధువుల రాక ఆనందం కలిగిస్తుంది. కళలు, రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**మకరం:** నూతన పెట్టుబడులకు అనుకూలంగా ఉంటుంది. అవకాశాలు వెతుక్కుంటూ వస్తాయి.

**కుంభం:** పాత మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి.

**మీనం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అసెంబ్లీకి ఎమ్మెల్యేల గైర్హాజరుపై సిఎం సీరియస్

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్న తీరుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలకు లేటుగా హాజరై.. కొద్దిసేపు సభలో ఉండి.. ఆ వెంటనే ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లిపోతున్నారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గమనించి.. వారిపై సీరియస్ అయ్యారు. గురువారం అసెంబ్లీ ప్రారంభమయ్యే సమయానికి.. సభలో కేవలం 30 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ విషయాన్ని సిఎం చంద్రబాబు గమనించి.. ఎమ్మెల్యేల హాజరుపై చీఫ్ విప్ జివి ఆంజనేయులును ఆరా తీశారు. ఆయన వెంటనే అసెంబ్లీలోని విప్‌లను అప్రమత్తం చేశారు. దీంతో అప్పటికప్పుడు అసెంబ్లీకి హాజరుకావాలంటూ సుమారు 15 మంది ఎమ్మెల్యేలను ఆదేశించారు. అలాగే ఈ అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని ఎమ్మెల్యేలకు సైతం విప్‌లు ఫోన్లు చేసి ఎందుకు హాజరు కాలేదంటూ ప్రశ్నిస్తున్నారు. ప్రజా సమస్యలు.. రాష్ట్రాభివృద్ధిపై చర్చించేందుకు అసెంబ్లీ చక్కటి వేదిక అని సిఎం చంద్రబాబు నాయుడు నమ్ముతారు. అందుకే ఆయన ఈ సమావేశాలకు క్రమం తప్పకుండా హాజరువుతారు. ఆ క్రమంలోనే అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావాలంటూ వైఎస్సార్సీ అధినేతతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటిది ఎమ్మెల్యేలు సైతం అసెంబ్లీ సమావేశాలకు ఇలా వచ్చి అలా వెళ్లిపోవడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తంచేశారు.

# సిబిఎన్ అంటే డిఎస్సీ, డిఎస్సీ అంటే సిబిఎన్
## మెగా డిఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** మెగా డిఎస్సీ నియామక పత్రాల అందజేత కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది. సుమారు 15,941 మంది విజేతలకు నియామక పత్రాలు అందజేసిన ఈ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేశ్ మాట్లాడుతూ మెగా డిఎస్సీని మెగా హిట్‌గా నిలిపిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. డిఎస్సీపై 106 కేసులు వేశారు. అయినా కేవలం 150 రోజుల్లోనే నియామక పత్రాలు అందించగలిగాం. ఇది కూటమి ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం" అని లోకేశ్ అన్నారు. ప్రతీ ఏటా డిఎస్సీ తప్పనిసరిగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. నవంబర్‌లో టెట్ పరీక్ష నిర్వహించనున్నట్టు ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో 15 డిఎస్సీలు జరిగితే అందులో 14 టిడిపి హయాంలోనే జరిగాయి. ఇప్పటివరకు 2 లక్షల మందికి పైగా టీచర్లను నియమించిన ఘనత మా పార్టీదే. అందుకే సిబిఎన్ అంటే డిఎస్సీ, డిఎస్సీ అంటే సిబిఎన్" అని లోకేష్ వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్ర సమయంలో నిరుద్యోగ యువతతో కలిసినప్పుడు డిఎస్సీ హామీ ఇచ్చామని, అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం చంద్రబాబు మొదటి సంతకం మెగా డిఎస్సీపై చేశారని గుర్తు చేశారు. మన దేశంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి, ఫిన్లాండ్, సింగపూర్ వంటి దేశాలకు పంపి వారి విద్యా విధానాలను అధ్యయనం చేయించేలా సిఎం గారిని కోరాను. ప్రపంచానికి ఆదర్శంగా నిలిచేలా ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్‌ను చూపిద్దాం" అని తెలిపారు. మెగా డిఎస్సీ విజయవంతం కావడానికి అధికారులు, ఉపాధ్యాయులు, మా టీమ్ అందరూ కష్టపడ్డారు. అందుకే ఇది మెగా హిట్ అయ్యింది. గత అయిదేళ్లలో ఒక్క టీచర్‌ని కూడా నియమించకుండా నిరుద్యోగుల మనోభావాలను వైఎస్సార్సీపీ దెబ్బతీసింది, కూటమి ఇచ్చిన హామీని నెరవేర్చింది" అని తెలిపారు. అంతకుమందు ఉపాధ్యాయులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో చంద్రబాబుతో కలిసి లోకేశ్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కొత్తగా నియామక పత్రాలు పొందిన టీచర్లతో ముఖాముఖి నిర్వహించారు. "రాష్ట్రంలో ఇప్పటివరకు ఎంతమంది ముఖ్యమంత్రులు ఉన్నా, ఇంతమంది టీచర్లను నియమించింది నేనే. విద్యా రంగాన్ని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయలేదు" అని సిఎం స్పష్టం చేశారు. మొదటి సూపర్ సిక్స్‌లో భాగంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పాన్ని గుర్తుచేశారు.

# యేటా డిఎస్సీ నోటిఫికేషన్

>> యాల కల్పన చేపడుతున్నామని తెలిపారు. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా బదిలీలు పూర్తి చేశామని గుర్తు చేశారు. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా ప్రతి ఒక్కరికి రూ.15 వేలు చొప్పున ఇచ్చామని వెల్లడించారు. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలని తెలిపారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలన్నారు. తాను నిత్య విద్యార్థినన్న చంద్రబాబు ఎప్పుడు కొత్త విషయాలు నేర్చుకుని ప్రజలకు ఉపయోగపడతా యనుకుంటే వాటిని అమలు చేస్తానన్నారు. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం అన్నారు. 10 లక్షల మంది పిల్లలు ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారని తెలిపారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దాంట్లో భాగంగా మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాను. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేశారు. ఉద్యోగం సంపాదించాలన్న మీకోరిక తీరింది... పేదరికం లేని సమాజం చూడాలనేది నా కోరిక. పేదరికంలేని సమాజాన్ని చూడాలంటే... విద్యతోనే సాధ్యం.. దాన్ని టీచర్లే నెరవేర్చాలి. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగలరు. ఇంటిని కూడా మహిళలే చక్కగా తీర్చిదిద్దుతారు. అందుకే సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో మహిళలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాం. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. వారందరికీ రూ. 15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు... ధరలు తగ్గించారు. దసరా, దీపావళి పండుగలను ఆనందంగా జరుపుకోవాలి. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చు." అని చంద్రబాబు అన్నారు.విద్యా రంగాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు. తొలిసారిగా సీఎం అయినప్పటి నుంచి విద్య పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాను. ఐటీ చదవమని ఆ రోజుల్లో చాలా మందికి చెప్పాను... కొందరు నా మాటపై నమ్మకంతో పట్టణాలకు వచ్చి చదువుకున్నారు. ఆరోజు చక్కగా చదువుకున్న వారు... ఇప్పుడు విదేశాలకు వెళ్లారు.. బాగా స్థిరపడ్డారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రులందరూ కలిసి ఎంత మంది టీచర్లను నియమించారో... నేను ఒక్కడినే అంత మంది టీచర్లను నియమించాను. ఇది నేను విద్యా రంగానికి ఇచ్చే ప్రాధాన్యత. విద్యా రంగాన్ని నేను ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు.. నిర్లక్ష్యం చూపలేదు. టీచర్లుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా బాగా పని చేయాలి...

మంచి పేరు తీసుకురావాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా టీచర్లంతా పని చేయాలి. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం... సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. పేరెంట్‌టీచర్ మీటింగులు నిర్వహిస్తున్నాం. మన బడిమన భవిష్యత్ పేరుతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతున్నాం. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీలు పూర్తి చేశాం. నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు... ఇది వినూత్నంగా ఉంది. స్కూళ్ల తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలి. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలి. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలి. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలి. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగపడే అంశాలు ఉంటే వాటిని అమలు చేస్తాను. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలి. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజ్ గా తీసుకున్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది." అని సిఎం వివరించారు.

ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది. ఆ చేతకాని పక్షం మంచి చేయదు. మంచి జరుగుతుంటే ఓర్వలేదు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు. కానీ ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించారు. పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది. కానీ టిడిపి ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చాం. 201924 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం. 10 లక్షల మంది పిల్లలు గత పాలకుల హయాంలో ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారు. ఇంగ్లిష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారు. తెలుగు మీడియంను రద్దు చేశారు. ఇంగ్లిష్ మీడియం అంటూ కొందరిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు." అని ముఖ్యమంత్రి విమర్శించారు.

గతంలో జరిగిన కార్యక్రమాలన్నింటికంటే భిన్నంగా జరిగిన ఈ సభలో కొత్తగా నియమితులైన టీచర్లతో సిఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను రాజకీయాల్లో ప్రోత్సహించిన ఎకనామిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పిల్లలను ప్రోత్సహిస్తే.. ఎంతటి కష్టమైన పనిని అయినా... సులభంగా సాధిస్తారని సిఎం చెప్పారు.

# డిజిటల్‌బుక్ చూపిస్తాం

>> ఉపయోగపడే వైద్య కళాశాలలకు రూ.5వేల కోట్లు పెట్టేందుకు చంద్రబాబు తన దగ్గర డబ్బు లేదంటున్నారు'అని జగన్ దుయ్యబట్టారు. ఏడాదిన్నరలోనే ప్రజా వ్యతిరేకతను ఈ స్థాయిలో కూడగట్టుకున్న చంద్రబాబుకు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదని,ఎన్నికలు సజావుగా జరిగితే డిపాజిట్లు కూడా రావని ఆయనకు తెలుసని వ్యాఖ్యానించారు. అందువల్లే ఎన్నికలను సజావుగా జరగనివ్వరని,కాబట్టి మీరంతా గట్టిగా నిలబడాలని పార్టీ నేతలకు సూచించారు. నియోజక వర్గ,గ్రామస్థాయి వరకు పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను నియమించి,వాటిలో సభ్యులందరికీ సంక్రాంతి నుంచి గుర్తింపుకార్డులు ఇస్తామన్నారు. అధికారంలోకి రాగానే తొలుత వారందరికీ మంచి చేస్తామని జగన్ వెల్లడించారు. అన్ని స్థాయిల్లోనూ పార్టీని బలోపేతం చేయాలని, కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్రాంతి నాటికి పార్టీ ఐడి కార్డు అందరికీ అందిస్తామని చెప్పారు. పార్టీలో తన హోదా గురించి ప్రతి కార్యకర్తా గర్వంగా చెప్పుకునేలా చేస్తామని అన్నారు. కార్యకర్తలందరి డేటా తన వద్ద ఉందని, పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత వాళ్లకు మంచి చేస్తామని, అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. కష్టసమయాల్లో కార్యకర్తలు పార్టీని భుజాన వేసుకున్నారని వివరించారు. అలాంటి వారి గుర్తింపు కోసమే ఐడి కార్డులు ఇస్తున్నామని చెప్పారు. ప్రతి అభ్యర్థి గెలవాలన్న ధ్యేయంతో అందరూ పనిచేయాలని సూచించారు. అన్యాయాలను రికార్డు చేసేందుకు వైఎస్సార్సీ డిజిటల్ బుక్ అందుబాటులోకి వచ్చిందని వివరించారు. పోర్టల్, ఐవిఆర్ఎస్ పద్ధతిలో ఫిర్యాదు చేయొచ్చని, లేదా 040-49171718 నెంబరు ద్వారా రికార్డు చేయొచ్చని పేర్కొన్నారు. వైఎస్సార్సీ అధికారంలోకి రాగానే ఫిర్యాదులపై విచారించి చట్ట ప్రకారం కారకులను శిక్షిస్తామని, బాధ్యులు ఎక్కడున్నా వదిలిపెట్టబోమని, రిటైర్ అయినా రప్పిస్తామని హెచ్చరించారు. రెడ్‌బుక్ అనేవారికి డిజిటల్ బుక్ ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగుతాయని, బుద్ధి జ్ఞానం ఉంటే గవర్నమెంటు కళాశాలలను ప్రైవేటీకరిస్తారా? అని ప్రశ్నించారు. అమరావతిలో మొదటిదశ మౌలిక సదుపాయాలకు రూ.లక్ష కోట్లు ఖర్చవుతుందని చంద్రబాబు చెప్పారని, రెండోదశ మౌలిక సదుపాయాలకు మరో రూ.లక్ష కోట్లు ఖర్చవుతుందని అన్నారు. డబ్బులు లేకపోయినా రూ.లక్షల కోట్లు ఖర్చు చేస్తామని ప్రచారం చేస్తూ వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. అదే సమయంలో మెడికల్ కళాశాలలకు రూ.5 వేల కోట్ల ఖర్చు చేయలేమని అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్ హయాంలో సినీ పరిశ్రమకు అవమానం
## ఎవరు మాట్లాడారు?: ఎమ్మెల్యే బాలకృష్ణ



**విజయవాడ,సెప్టెంబరు 25.ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగితే గట్టిగా ఎవ్వరూ అడగలేదని అసెంబ్లీలో ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు.గత ప్రభుత్వం నుంచి తనకు ఆహ్వానం వచ్చినా తాను పట్టించుకోలేదన్నారు. అప్పట్లో సంస్కారం లేని వ్యక్తుల గురించి ప్రత్యేకంగా వివరించాల్సిన పని లేదన్నారు. అసెంబ్లీలో గురువారం హిందూపురం శాసన సభ్యుడు బాలకృష్ణ జగన్ ప్రభుత్వంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందంటూ సభలో ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్‌చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి బాలకృష్ణ ఆవేశంగా ప్రసంగించారు. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలిసేందుకు ఇష్టపడకపోతే.. చిరంజీవి గట్టిగా ఆడిగాక జగన్ సినీ ప్రముఖులను కలిశారన్న కామినేని వ్యాఖ్యలతో బాలయ్య ఏకీభవించలేదు. కామినేని మాటలకు అభ్యంతరం వ్యక్తం చేసిన బాలకృష్ణ.. ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరని సభకు స్పష్టం చేశారు. ఆ సైకోని కలిసేందుకు తనకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదన్న విషయాన్ని బాలకృష్ణ గుర్తు చేశారు. చిరంజీవిని అవమానించారని అనడం వరకూ వాస్తవమేనన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో నా పేరు తొమ్మిదో స్థానంలో ముద్రించారు. అది చూసిన వెంటనే నేను అభ్యంతరం వ్యక్తం చేశాను. ఎవరు ఈ విధంగా రాశారో కూడా ప్రశ్నించాను. ఏ తప్పు జరుగుతున్నా, అసెంబ్లీకి స్పష్టత ఇవ్వాలనే నేను స్పందించాను" అని తెలిపారు. అసెంబ్లీలో తన వ్యాఖ్యలను అపార్థం చేసుకోకూడదనే ఉద్దేశంతో ఏదైనా తప్పుగా మాట్లాడి ఉంటే క్షమించండి. నా ఉద్దేశం స్పష్టత ఇవ్వడం మాత్రమే" అని బాలకృష్ణ సభను కోరారు. ఈ వ్యాఖ్యలతో అసెంబ్లీలో వాతావరణం కాసేపు వేడెక్కింది. సినీ రంగానికి చెందిన సమస్యలను ఎప్పుడూ ముందుకు తెస్తానని ఆయన చెప్పకనే చెప్పారు. మొత్తం మీద, జగన్ పాలనలో సినీ ప్రముఖులకు జరిగిన అవమానం అసెంబ్లీలో మళ్లీ చర్చనీయాంశమైంది.

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

PUB/1185

**బహిరంగ ఇ- టెండర్ ప్రకటన నం. DRM/Works/SC/92-103/2025/0T, తేది : 22.09.2025**

భారత రాష్ట్రపతి తరపున క్రింది సంతకందారులు క్రింది పనులకు తేదీ 22.10.2025న 14.00 గం. వరకు ఇ-టెండర్ కోరుతున్నారు.

క్ర.నం.: 1, ఇ-టెండర్ నం.: 92_CR_SC_25_OT, **పని యొక్క పేరు:** SC-KZJ సెక్షన్, DLS/కాజీపేట-కాజీపేట డీసెల్ లోకోషెడ్ వద్ద ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ యొక్క హోమింగ్‌కు డీసెల్ షెడ్స్‌లో సౌకర్యాల వృద్ధి. **సుమారు టెండర్ విలువ (రూ): 1,11,09,110/-, బయానా (రూ): 2,05,600/-, నెలలలో పూర్తి చేయు కాలం: 09. నెలలలో నిర్వహణ కాలం: 36, నాణ్యతా అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు:** C-2 ఏదైనా సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్ పనులు/జోనల్ పనులు కాకుండా).

క్ర.నం: 02, ఇ-టెండర్ నం.: 93_W_SC_25_OT, పని యొక్క పేరు: SC-WD & VKB-PRLI సెక్షన్లు: SW 1) TBR: అనుబంధం ప్రకారం వివిధ లొకేషన్ల వద్ద (SC-WD-68.52Tkm) 68.52 కి.మీ.ల యొక్క మొత్తం పొడవుకు BCM చే డీప్ స్క్రీనింగ్‌తోసహా ట్రాక్ యొక్క బల్లాస్టింగ్ ద్వారా SW 2) TBR (లూప్ లైన్స్) అనుబంధం ప్రకారం వివిధ లొకేషన్ల వద్ద (SC-WD-6.55Tkm) 6.55 కి.మీల యొక్క మొత్తం పొడవు కొరకు. SW 3) TBR (P&C) (1 in 12)-120 సెట్లు (SC-WD: 1 in 12 - 120 సెట్లు) అనుబంధం ప్రకారం వివిధ లొకేషన్ల వద్ద. SW 4) TW SEJ: అనుబంధం ప్రకారం వివిధ లొకేషన్ల వద్ద (60 Kg-100 sets) 100 సెట్లు మొత్తం కొరకు SEJ యొక్క నవీకరణ ద్వారా SW 5) గ్లూడ్ జాయింట్లు: అనుబంధం ప్రకారం వివిధ లొకేషన్ల వద్ద (60kg-25Nos) VKB-PRLI (60kg-100Nos) SC-WD మొత్తం 125 నం. కొరకు గ్లూడ్ జాయింట్ల యొక్క నవీకరణ ద్వారా. సుమారు టెండర్ విలువ (రూ): 5,06,42,690/-, బయానా (రూ): 4,03,300/-, నెలలలో పూర్తి చేయు కాలం: 12, నెలలలో నిర్వహణ కాలం: 45 (రోజులు), స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదేతరహా స్వభావం పరిగణించబడే పనులు: F-3: ట్రాక్ నిర్వహణ పని కలిపి రైల్వే ట్రాక్ పని ఏదైనా.

క్ర.నం: 03, ఇ-టెండర్ నం.: 94_W_SC_25_OT, పని యొక్క పేరు: WD-SC సెక్షన్: SW 1) అనుబంధం ప్రకారం ప్యాసింజర్ రన్నింగ్ లూప్ లైన్ పై 2.56 కిమీల మొత్తం పొడవు కొరకు బల్లాస్ట్ యొక్క డీప్ స్క్రీనింగ్ మరియు 35 Cmకు బల్లాస్ట్ కుషన్ యొక్క పెంపు మరియు రీకౌప్‌మెంట్ కలుపుకొని CTR (P) SW 2): TTRR (FS+TWS+WCMSC) మొత్తం 42 సెట్లు కొరకు ఫ్యాన్ ఆకారంలోని లేఅవుట్ పై లీడ్ ప్రైస్ కలిపి వెడబుల్ CMS క్రాసింగ్‌తో కొత్త ఫ్యాన్ ఆకారంలోని లేఅవుట్ 60kg దట్టమైన వెబ్ స్విచ్‌లతో రన్నింగ్ లైన్స్‌లో క్రాసింగ్స్ మరియు లీడ్ రైల్స్, స్విచ్‌లు, Exg. 52/60kg యొక్క నవీకరణ టరన్‌అవుట్ ద్వారా. SW 3): TFR (అన్ని ఫిట్టింగ్‌లు): అనుబంధం ప్రకారం వివిధ లొకేషన్ల వద్ద (SC-WD-65.91Tkm) 65.91 kms యొక్క పొడవుకు PSC స్లీపర్ ట్రాక్‌పై ఫిట్టింగ్ యొక్క నవీకరణ ద్వారా. సుమారు టెండర్ విలువ (రూ): 3,01,78,390/, బయానా (రూ): 3,00,900/-, నెలలలో పూర్తి చేయు కాలం: 12, నెలలలో నిర్వహణ కాలం: 45 (రోజులు). స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: F-3: ట్రాక్ నిర్వహణ పని కలిపి రైల్వే ట్రాక్ పని ఏదైనా.

క్ర.నం: 04, ఇ-టెండర్ నం.: 95_W_SC_25_OT, పని యొక్క పేరు: Sr.DEN/West/SC పరిధి క్రింద స్టేషన్లలో దివ్యాంగజనుల సౌకర్యాల యొక్క ఏర్పాటు. సుమారు టెండర్ విలువ (రూ): 2,06,82,981/-, బయానా (రూ): 2,53,500/-, నెలలలో పూర్తి చేయు కాలం: 09, నెలలలో నిర్వహణ కాలం: స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: 36, C-2: ఏ సివిల్ ఇంజనీరింగ్ పనులైనా (ట్రాక్ పనులు/జోనల్ పనులు కాకుండా).

క్ర.నం: 05, ఇ-టెండర్ నం.: 96_N_SC_25_OT, పని యొక్క పేరు: ADEN/BPA సబ్ డివిజన్ క్రింద SKZR, ASAF & MAGH కాలనీల వద్ద స్టేజింగ్‌తోసహా పాత నీటి ట్యాంక్ యొక్క రిప్లేస్‌మెంట్. సుమారు టెండర్ విలువ (రూ): 2,83,11,017/-, బయానా (రూ): 2,91,600/-, పూర్తి చేయు కాలం నెలలలో: 09, నిర్వహణ కాలం నెలలలో: 36, స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: C-2: ఏ సివిల్ ఇంజనీరింగ్ పనులైనా (ట్రాక్ పనులు/జోనల్ పనులు కాకుండా).

క్ర.నం: 06, ఇ-టెండర్ నం.: 97_N_SC_25_OT, పని యొక్క పేరు: SW 1) BPQ-KZJ సెక్షన్- TBR (మెయిన్ లైన్) వివిధ లొకేషన్ల వద్ద 68.30 కి.మీ మొత్తం పొడవుకు డీప్ స్క్రీనింగ్‌తోసహా ట్రాక్ యొక్క బల్లాస్టింగ్ ద్వారా. SW 2) BPQ-KZJ సెక్షన్- TBR (లూప్ లైన్లు) వివిధ లొకేషన్ల వద్ద 2.257 కిమీల యొక్క మొత్తం పొడవు కొరకు. SW 3) BPQ-KZJ సెక్షన్- TBR (P&C) మొత్తం 49 సెట్స్ కొరకు. SW 4) BPQ-KZJ సెక్షన్- TFR (అన్ని ఫిట్టింగ్‌లు). 27.682 కి.మీ పొడవు కొరకు PSC స్లీపర్ ట్రాక్‌పై ఫిట్టింగ్ యొక్క నవీకరణ ద్వారా. SW 5) BPQ-KZJ సెక్షన్- TFR (CGRSP): 60.693 కిమీ పొడవుకు PSC స్లీపర్ ట్రాక్‌పై CGRSP యొక్క నవీకరణ ద్వారా. SW 6) BPQ-KZJ సెక్షన్- 106 సెట్లు TTR నవీకరణ టరన్ అవుట్ ద్వారా. SW 7) మొత్తం 64 సెట్స్ కొరకు SEJ యొక్క నవీకరణ ద్వారా. SW 8) Sr. DEN/North/SC పరిధి క్రింద మొత్తం 256 నం.ల కొరకు గ్లూడ్ జాయింట్ల యొక్క నవీకరణ ద్వారా. సుమారు టెండర్ విలువ (రూ): 6,59,34,697/-, బయానా (రూ): 4,79,700/-, నెలలలో పూర్తి చేయు కాలం: 12, నెలలో నిర్వహణ కాలం: 45 (రోజులు). స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: F-3: ట్రాక్ నిర్వహణ పని కలిపి ఏ రైల్వే ట్రాక్ పని ఏదైనా.

క్ర.నం: 07, ఇ-టెండర్ నం.: 98_N_SC_25_OT, పని యొక్క పేరు: 1) BPQ-KZJ సెక్షన్: (DN, UP, UD) CTR(P), అనుబంధం ప్రకారం 14.595 కిమీల యొక్క మొత్తం పొడవు కొరకు ప్యాసింజర్ రన్నింగ్ లూప్‌లైన్స్‌పై బల్లాస్ట్ డీప్ స్క్రీనింగ్ మరియు 30 cm కు కుషన్ బల్లాస్ట్ యొక్క వృద్ధి మరియు రీకౌప్‌మెంట్ కలిపి. 2) BPQ-KZJ సెక్షన్ (DN, UP, & UD line): TRR (P) అనుబంధం ప్రకారం, 4.303 కిమీల మొత్తం పొడవు కొరకు TRR (P). సుమారు టెండర్ విలువ (రూ): 5,47,84,065/, బయానా (రూ): 4,24,000/-, నెలలలో పూర్తి చేయు కాలం: 12, నెలలలో నిర్వహణ కాలం: 45 (రోజులు). స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: F-1: ట్రాక్ నిర్వహణ పని కలిపి రైల్వే ట్రాక్ పని ఏదైనా.

క్ర.నం: 08, ఇ-టెండర్ నం.: 99_NW_SC_25_OT, పని యొక్క పేరు: SW 1) BIDR-GR సెక్షన్: (SL line): KHNP to TJSP స్టేషన్ల మధ్య 37.710 కిమీ పొడవు కొరకు బల్లాస్ట్ క్లీనింగ్ మెషీన్ (BCM) చే డీప్ స్క్రీనింగ్‌తో సహా ట్రాక్ నవీకరణ బల్లాస్ట్ ద్వారా. SW 2) VKB-PRLI సెక్షన్ (SL line): DEN /North-West/SC సెక్షన్ క్రింద వివిధ లొకేషన్ల వద్ద VKB-PRLI స్టేషన్ల మధ్య 14.99 కిమీల పొడవుకు బల్లాస్ట్ క్లీనింగ్ మెషీన్ (BCM) చే డీప్ స్క్రీనింగ్‌తోసహా ట్రాక్ నవీకరణ బల్లాస్ట్ ద్వారా. సుమారు టెండర్ విలువ (రూ): 2,14,28,748/-, బయానా (రూ): 2,57,200/-, పూర్తి చేయు కాలం నెలలలో: 9, నిర్వహణ కాలం నెలలలో: 45 (రోజులు). స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: F-3: ట్రాక్ నిర్వహణ పని కలిపి రైల్వే ట్రాక్ పని ఏదైనా.

క్ర.నం: 09, ఇ-టెండర్ నం.: 100_NW_SC_25_OT, పని యొక్క పేరు: VKB-PRLI సెక్షన్: యాంత్రికంగా (Qty: 80,000 CuM) చే రైల్వే హాప్పర్స్/ట్రాఫిక్ బల్లాస్ట్ వేగన్లు లోనికి వాటిని లోడింగ్ మరియు సికింద్రాబాద్ డివిజన్‌లో PANGAON స్టేషన్ వద్ద బల్లాస్ట్ డిపో వద్ద రైల్వేల స్పెసిఫికేషన్‌కు ద్యూరబుల్ మెషీన్ క్రష్డ్ స్టోన్ బల్లాస్ట్ మరియు 50mm గాజ్ హార్డ్ స్టాకింగ్, సరఫరా. సుమారు టెండర్ విలువ (రూ): 8,61,17,600/-, బయానా (రూ): 5,80,600/-, పూర్తి చేయు కాలం నెలలలో: 15, నిర్వహణ కాలం నెలలలో: నిల్. స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: E-1: జోనల్ నిర్వహణ పని తప్ప ఏ సివిల్ ఇంజనీరింగ్ పని అయినా, రైల్వే ట్రాక్ బల్లాస్ట్ లేదా మెషీన్ క్రష్డ్ స్టోన్ ఎగ్రిగేట్స్ మెషీన్ యొక్క సరఫరా. (ii) గ్రాన్యులర్ సబ్-బేస్ (GSB) వేయడం లేదా రిజిడ్ పేవ్‌మెంట్ లేదా ఫ్లెక్సిబుల్‌తో రోడ్ నిర్మాణం. (iii) కాంక్రీట్‌లో మేజర్ వంతెనల యొక్క సూపర్ స్ట్రక్చర్ లేదా సబ్ స్ట్రక్చర్ మరియు ఫౌండేషన్ నిర్మాణం.

క్ర.నం: 10, ఇ-టెండర్ నం.: 101_CO_SC_25_OT, పని యొక్క పేరు: హైదరాబాద్, 2023-24 గొడుగుల పనుల క్రింద TS/HYB వద్ద ఎలక్ట్రిక్ లోకోమోటివ్స్ కొరకు అదనపు ట్రిప్ సౌకర్యాల కల్పన. సుమారు టెండర్ విలువ (రూ): 1,93,85,322/-, బయానా (రూ): 2,47,000/-, నెలలలో పూర్తి చేయు కాలం: 09, నెలలలో నిర్వహణ కాలం: 36, స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: C-2: ఏ సివిల్ ఇంజనీరింగ్ పనులైనా (ట్రాక్ పనులు/ జోనల్ పనులు కాకుండా).

క్ర.నం: 11, ఇ-టెండర్ నం.: 102_BRS_SC_25_OT, పని యొక్క పేరు: SW 1) (అనుబంధం-A వద్ద కట్టడాల జాబితా జతపరచబడింది) 2024-25 సంవత్సరానికి ADEN / Bridges / SC పరిధి క్రింద SSE / Br / South / KZJ లో వంతెనలు మరియు కట్టడాల యొక్క కన్వెన్షనల్ పెయింటింగ్. SW 2) (అనుబంధం-B వద్ద కట్టడాల జాబితా జతపరచబడింది) 2024-25 సంవత్సరానికి ADEN / Bridges / SC పరిధి క్రింద SSE / Br / North / KZJ లో వంతెనలు మరియు కట్టడాల యొక్క కన్వెన్షనల్ పెయింటింగ్. SW 3) 2025-26 సంవత్సరంలో ADEN / Bridges / SC పరిధి క్రింద SSE/Br/ SC లో వంతెన మరియు కట్టడాల యొక్క కన్వెన్షనల్ పెయింటింగ్. SW 4) 2025-26 సంవత్సరంలో ADEN/Bridges/SC పరిధి క్రింద SSE/Br/North/ KZJ లో వంతెనలు, కట్టడాలను కన్వెన్షనల్ పెయింటింగ్. సుమారు టెండర్ విలువ (రూ): 1,99,44,829/-, బయానా (రూ): 2,49,800/-, నెలలలో పూర్తి చేయు కాలం: 09, నెలలలో నిర్వహణ కాలం: 36, స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: B-6 (a): వంతెనల పెయింటింగ్ లేదా స్టీల్ కట్టడాల మెటలైజేషన్ లేదా వర్క్‌షాప్‌లో స్టీల్ పని పెయింటింగ్, రూఫ్ ట్రస్సులు/స్టీల్ కాలమ్స్ వంటి వాటికి లేదా స్టీల్ ఛానల్ స్లీపర్స్ లేదా స్టీల్ ప్లాట్‌ఫారం షెల్టర్ వగైరా లేదా స్టీల్ గర్డర్ల ఫ్యాబ్రికేషన్ మరియు ఎరక్షన్ ఏ పనులైతే పెయింటింగ్ యొక్క మెంబర్లు ఇంటిగ్రల్ పార్ట్ అవుతాయో ఆ పనులు.

క్ర.నం: 12, ఇ-టెండర్ నం.: 103_S_SC_25_OT, పని యొక్క పేరు: KTPS సైడింగ్ లీడ్ లైన్‌పై 4 మానవ రహిత LCs యొక్క మ్యేనింగ్ కొరకు ప్రతిపాదిత ప్రాథమిక మౌలిక సదుపాయాలు. సుమారు టెండర్ విలువ (రూ): 92,46,375/-, బయానా (రూ): 1,85,000/-, నెలలలో పూర్తి చేయు కాలం: 06, నెలలలో నిర్వహణ కాలం: 36, స్టాండర్డ్ అర్హతా ప్రమాణానికి ఇదే తరహా స్వభావం పరిగణించబడే పనులు: C-2: ఏ సివిల్ ఇంజనీరింగ్ పనులైనా (ట్రాక్ పనులు/ జోనల్ పనులు కాకుండా).

1. టెండరుదారులు ఈ-టెండరింగ్ ద్వారా మాత్రమే పాల్గొనాలి మరియు మాన్యువల్ ఆఫర్‌లు పరిగణించబడవు.
2. టెండర్ షరతులు/ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్ ireps.gov.inలో టెండర్ డాక్యుమెంట్లు అందుబాటులో ఉంటాయి. వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు, పాల్గొనవచ్చు మరియు ఏవైనా మార్పులు ఉంటే చూడవచ్చు.
3. కాబోయే టెండరుదారులు అందరూ ఆన్‌లైన్ చెల్లింపులు / BG ద్వారా మాత్రమే EMD చెల్లించాలని అభ్యర్థించబడమైనది.
4. టెండర్ నోటీసు సీనియర్ DEN/కో-ఆర్డినేషన్, సికింద్రాబాద్ డివిజన్, సౌత్ సెంట్రల్ రైల్వే మరియు సికింద్రాబాద్ కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డులో కూడా ప్రదర్శించబడింది, దీనిని అన్ని పని దినాలలో చూడవచ్చు.
5. ఎటువంటి కారణం చూపకుండా టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ఉంది.
6. కాబోయే టెండరుదారులందరూ GSTIN గుర్తింపు నంబర్‌లను పొంది వారి ఆఫర్‌తో పాటు సమర్పించాలని సూచించడమైనది.

A1497 Sr. DEN/Co-ord/ సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు http:/www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.

# గత ప్రభుత్వం పోలీసులను అతిగా ఉపయోగించింది

**- రాష్ట్రంలో నేరాలు 16 శాతం మేరకు తగ్గాయి**
**- రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారు**
**హోం మంత్రి అనిత**



**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసులను గత ప్రభుత్వ హయంలో అతిగా ఉపయోగించడం జరిగిందని హోం మంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. వారి దుర్మార్గ విధానాల కారణంగా నిదర్శనంగానే జగన్ మోహన్ రెడ్డి 151 నుంచి 11 సీట్లకు పడిపోయారని అన్నారు. వైనాట్ 175 అన్న వారికి ప్రతిపక్ష హోదాకు ప్రజలు ఇవ్వలేదన్నారు. రాజకీయ ముసుగులో ఉన్న నేరగాళ్లు సోషల్ మీడియాలో రెచ్చిపోతున్నారని, వారి ఉన్మాదం పరిశ్రమల అభివృద్ధికే అడ్డంకిగా మారిందన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం పట్ల విద్వేష ప్రచారం జరుగుతోందని, కొందరు కులపేర్లు మార్చుకుని అసభ్య పోస్టులు పెడుతున్నారని తెలిపారు. పవన్ కళ్యాణ్ కుమార్తెపైనా అసభ్యంగా మాట్లాడటం దారుణమని చెప్పారు. ఈ తరహా సోషల్ మీడియా నేరాలను అరికట్టేందుకు చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని హోం మంత్రి హితవు పలికారు. ఆర్థిక నేరాలు, డిజిటల్ నేరాల నియంత్రణకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హోం మంత్రి స్పష్టం చేశారు. ఏపీ శాసనసభలో శాంతిభద్రతలపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్‌తో పాటు పలువురుపైనా పోలీసులను ప్రయోగించారని గుర్తుచేశారు. చాలా మందికి తాము ఎందుకు జైలుకు వెళుతున్నామో కూడా తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదన్నారు. శాంతిభద్రతలను కాపాడడానికి ఎంతో ప్రయత్నించామని... ఈ ఏడాది రాష్ట్రంలో 16 శాతం నేరాలు తగ్గాయని వెల్లడించారు. బలహీన వర్గాలు, మహిళలపై నేరాల సంఖ్య రాష్ట్రంలో తగ్గిందని సభకు తెలియజేశారు. విపరీతంగా గంజాయి పెరిగిపోయిందని.. గతంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు రాష్ట్రంలోనే ఉండేవని.. చివరకు స్కూళు బ్యాగుల్లోకి కూడా గంజాయి చేరిపోయిందన్నారు. గత అయిదేళ్ల ప్రభుత్వంలో నిఘా విఫలం అయ్యిందని చెప్పడానికి కారణం గంజాయి విపరీతంగా పెరిగిపోవడమని వెల్లడించారు. లిక్కర్ రేటు పెరిగిపోవడంతో గంజాయిని చాలా మంది మత్తు కోసం ఆశ్రయించారని హోంమంత్రి తెలిపారు. సెబ్‌ను రద్దు చేసి ఈగల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి ఐపీఎస్ అధికారితో పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈరోజు గాంజా కల్టివేషన్ రాష్ట్రంలో జీరోకి చేరిందని పేర్కొన్నారు. జనవరి 1 నుంచి ఈరోజు వరకు 32 వేల కేజీల గాంజాను సీజ్ చేశామని సభలో వెల్లడించారు. మెడికల్ షాపులలో డ్రగ్స్‌కు సబంధించినవి దొరుకుతున్నాయని సభ్యులు తమ దృష్టికి తెచ్చారని.. దీనికి వ్యతిరేకంగా ఆపరేషన్ గరుడా, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని నడిపామని తెలిపారు. 40 వేల బద్దీలపై రైడ్ చేశామని... ఆపరేషన్ చైతన్య, సంకల్పలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. గత అయిదేళ్ల మహిళల క్యారెక్టర్ను దిగజార్చి మాట్లాడారని మండిపడ్డారు. ఉమెన్, చైల్డ్ సేఫ్టీకి ఒక మహిళా ఐపీఎస్‌ను పెట్టి శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఒక అమ్మాయి.. ఇబ్బందుల వల్ల రైలు పట్టాలవైపు వెళుతుంటే అది చూసిన వారు శక్తి బృందానికి సమాచారం ఇచ్చారని.. ఆ బృందం వెళ్లి ఆ అమ్మాయిని రక్షిస్తే ఆమె ఇప్పుడు డీఎస్సీ రాసి ఉద్యోగం సాధించారని హోంమంత్రి అనిత తెలియజేశారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి తెలిపారు.

## వీణాపాణిగా హంసవాహనంపై మలయప్ప



**తిరుమల,సెప్టెంబర్ 25 ప్రభాత వార్తప్రతి నిధి:** శ్రీవారి సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం రాత్రి మలయప్పస్వామి వీణాపాణిగా భక్తులకు దర్శనమిచ్చాడు. సరస్వతీదేవి అలంకారంలో స్వామి వారిని విశేషాభరణాలతో తీర్చిదిద్దిన ఆలయ అర్చకులు సాయంత్రం వాహనమండపం వద్దకు వేంచేపు చేశారు. అక్కడ హంసవాహనంపై మలయప్పకు కర్పూరహారతులిచ్చారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలా టాలతో స్వామివారిని కీర్తించారు.

వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి, చిన్న జీయర్‌స్వామి, టిటిడి చైర్మన్ టిటిడి ఈఓ బోర్డుసభ్యులు, సివిఎస్ఓ మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# చిన్నశేషునిపై గురువాయూరు శ్రీకృష్ణుడు

**తిరుమల,సెప్టెంబర్ 25 ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో రెండవరోజు గురువారం ఉదయం మలయప్పస్వామి గురువాయూరు శ్రీకృష్ణుడుగా భక్తులకు అభయమిచ్చాడు. చేతిలో బంగారుపిల్లనగ్రోవి ,మరోచేతిలో బంగారు వెన్నగిన్నె, తలపై నెమలిఫించం ధరించి మలయప్ప స్వామి ఐదుతలల చిన్నశేషునిపై ఆలయ మాడవీదుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. ఎల్లప్పుడూ శేషునిమీద శయనించే స్వామి మళ్లీ ప్రీతితో రెండవసారి శేషవాహనంపై దర్శనమివ్వడం సంప్రదాయం. ఉదయం 8గంటలకు నిత్యకైంక ర్యాలు ముగించుకుని వాహనమండపంవద్ద ఐదుతలల చిన్నశేషవాహనంపై వేంచేపుచేసిన శ్రీమలయప్ప ప్రత్యేక పూజలందుకుని అక్కడ నుండి భక్తులకు అభయమిచ్చేందుకు ముందుకు సాగారు. చిన్నశేష వాహనం వాసుకిగా భావిస్తారు. వాహనం ముందు గజరాజులు, అశ్వాలు ఠీవిగా నడుస్తుండగా భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించారు. శేషవాహనాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వల్ల కలిగే దుష్ఫలితాలు తొలగి భక్తులకు కుండలినీయోగ సిద్ధించి సుఖశాంతులతో ఆనంద పరవశులవుతారని విశ్వాసం.



**- ఉపరాష్ట్రపతి,సిఎం చిన్నశేషవాహనంలో:** తిరుమల పర్యటనలోనే ఉన్న భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబునాయుడు గురువారం ఉదయం చిన్నశేషవాహనసేవలో పాల్గొన్నారు. ఆలయం ముందు స్వామివారి ఆశీస్సులందుకుని పరవశుల య్యారు. ఆలయం ముందు నిరీక్షిస్తున్న భక్తులకు చంద్రబాబు నాయుడు అభివాదం తెలియజేశారు. ఈ వాహన సేవలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఉపరాష్ట్రపతి రాదాకృష్ణన్ దంపతులు, సిఎం చంద్రబాబునాయుడు,

టిటిడి చైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఈఓ అనిల్‌కుమార్‌సింఘాల్, బోర్డు సభ్యులు, సివిఎస్ఓ మురళీకృష్ణ,ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# మోహిత్ ముందస్తు బెయిల్ రద్దు చేయండి

**'తుడా' చైర్మన్‌గా అధికార దుర్వినియోగం:**
**హైకోర్టుకు వివరించిన సిఐడి**
**ఆయన్ని కస్టడీలోకి తీసుకుని విచారిస్తామని వెల్లడి**

**విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం ముడుపుల సొమ్మును తరలించడానికి తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా) వాహనాన్ని వినియోగించి,ఆ సంస్థ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీఐడీ ఏపీ హైకోర్టుకు వివరించింది. సీఐడి తరపున హైకోర్టులో వాదనలు వినిపించారు. మార్చి 3,5 తేదీలలో వాహనం తిరుపతి పరిసరాల్లో తిరిగినట్లు లాగ్‌బుక్‌లో నమోదు చేశారని, వాస్తవానికి ఆ రోజుల్లో వాహనం హైదరాబాద్ వెళ్ళినటువంటి టోల్‌ప్లాజా సీసీ కెమేరాల్లో నమోదైందని చెప్పారు. వాస్తవానికి ఆ రోజుల్లో వాహనం హైదరాబాద్ వెళ్ళినట్లు టోల్‌ప్లాజా సీసీ కెమేరాల్లో నమోదైందని చెప్పారు. మద్యం ముడుపుల సొమ్మును తుడాకు సంబంధించి అధికార వాహనంలోఓ తరలించినట్లు గన్‌మెన్ మరికొందరు వాంగ్మూలం ఇచ్చారన్నారు. మోహిత్‌రెడ్డిపై పలు కేసులు పెండింగ్‌లో ఉన్నప్పటికీ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆయన కుటుంబ సభ్యులకు చెందిన కంపెనీలకు 2022 నుంచి భారీగా సొమ్ము చేరిందన్నారు. సొమ్ము లావాదేవీలపై మోహిత్‌రెడ్డిని కస్టడీలోకి తీసుకొని విచారించాల్సిన అవసరం ఉందని, ముందస్తు బెయిలు పిటీషన్‌ను కొట్టేయాలనికోరారు.

# సూపర్ 'సిక్స్' రగడ

**- వైఎస్సార్సీ ఎమ్మెల్సీ వ్యాఖ్యలపై మండలిలో దుమారం**
**- సిఎంను కుప్పం ఎమ్మెల్యే అనడంపై టిడిపి సభ్యుల ఆగ్రహం**
**- వైఎస్సార్సీ సభ్యులు క్షమాపణ చెప్పాలని మంత్రుల డిమాండ్**

**సచివాలయం,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త :** సూపర్ సిక్స హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ ఆరోపణ చేశారు. ఛాలెంజ్‌పై చర్చించేందుకు కుప్పం ఎమ్మెల్యే సిద్దమేనా అని సవాల్ విసిరారు. దీనితో కూటమి సభ్యులు వైసీపీ సభ్యుడు రమష్ యాదవ్ క్షమాపణలు చెప్పాలని టిడిపి ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. సీఎం గా ఉన్న చంద్రబాబును కుప్పం ఎమ్మెల్యేగా మాట్లాడటం సీఎంను అగౌరపరచడమేనని మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. విపక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ సభ్యుడు రమేష్ యాదవ్ మాట్లాడిన మాటలను సమర్థించారుజగన్‌ను పులివెందుల ఎమ్మెల్యే అని అంటున్నారని,ఆయన మాజీ ముఖ్యమంత్రి అని టిడిపి సభ్యులకు తెలియదా అంటూ బొత్స పేర్కొన్నారు. గౌరవం అనేది ఇచ్చి పుచ్చుకోవాలని సూచించారు. బొత్స వ్యాఖ్యలేను మంత్రుల అభ్యంతరం వ్యక్తంచేశారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ వైసీపీ సభ్యుడు సీఎం చంద్రబాబును కప్పం ఎమ్మెల్యే అని సంబోధించారని రికార్డులు పరిశీలించి వైసీపీ సభ్యుడితో క్షమాపణలు చెపి ్పంచాలన్నారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సభా నాయకుడని ఆ విషయాన్ని వైసీపీ సభ్యుల ఎలామరి ్చపోతారన్నారు. చైర్మన్ కొయ్యే మోషన్ రాజు రికార్డుల పరిశీల కోసం శాసనమండలి ని వాయిదా వేశారు. మండలి చైర్మన్ మాట్లాడుతూ సభ్యుడు రమేష్ యాదవ్ మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయన్నారు. సభ్యుడు వ్యాఖ్యలను రికార్డుల నుండి తొలగిస్తామన్నారు. కొత్తగా వచ్చిన ఎమ్మెల్సీలకు శిక్షణ ఇప్పించే ఏర్పాట్లు చేస్తామన్నారు. సభా నియమాలు,నిబంధనలపై అవగాహన కల్పిస్తామన్నారు. భీమవరంలో అవగాహన సదస్సు పెడదామని మంత్రులు, సభ్యులు రావాలన్నారు. సభ్యులకు ఏదైనా తెలియకపోతే నేర్చుకోవడంలో తప్పులేదన్నారు. సభ్యులు గౌరవంగా వ్యవహరిం చాలని కోరారు. సూపర్ సిక్స్‌లపై లఘుచర్చ రేపటికి వాయిదా వేసారు.

# తమిళనాడుకు తరలిస్తున్న వంద కిలోల గంజాయి పట్టివేత

**- మదురైకు అక్రమ రవాణా - శాంతిపురం వాసులు అరెస్ట్**



తమిళనాడు పోలీసులకు పట్టుబడిన నిందితులు

**కుప్పం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త** తమిళనాడు రాష్ట్రం మధురైకు అక్రమంగా వంద కిలోల గంజా యిని తరలి స్తున్న ముగ్గురు వ్యక్తులను తమిళ నాడు రా ష్ట్రం కృష్ణగిరి పోలీ సులు అరెస్ట్ చేశారు. తమిళనాడు పోలీసులకు పట్టుబడిన వారిలో ఇద్దరు శాంతిపురం మండల వాసులు మరో తమిళనాడు వ్యక్తి ఉన్నట్లు సమాచారం. తమిళ పోలీసులు నిందితులను అదుపులో తీసుకుని గంజాయి, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఈసంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా.. శాంతిపురం మండలం కడపల్లి పంచాయతీకి చెందిన వేణుగోపాల్ గంజాయి అక్రమ రవాణాకు పాల్పడేవాడన్నారు. ఇతనిపై ఇదివరకే ఒడిషా రాష్ట్రంలో కేసులు నమోదై జైలుకు సైతం వెళ్లి వచ్చాడన్నారు. మధురై నుంచి ఇతనికి వంద కిలోల గంజాయి ఆర్డర్ రావడంతో వేణుగోపాల్, కడపల్లికి చెందిన హరికృష్ణ, తమిళనాడుకు చెందిన వెల్లపాండి అనే ముగ్గురు ఓ టాటా సుమో వాహనంలో గంజాయి తరలిస్తూ మరో టువీలర్‌లో మధురైకు వెళ్తున్నట్లు తెలిపారు. మార్గమధ్యంలో తమిళనాడు రాష్ట్రంకృష్ణగిరి జిల్లాలోని మహరాజకడై ప్రాంతంలో కృష్ణగిరి పోలీసులు అరెస్ట్ చేశారు. వంద కిలోల గంజాయితో పాటు సుమోవాహనం, టువీలర్‌ను తమిళనాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాగా శాంతిపురం మండలం ఎద్దులపల్లికి చెందిన మరో వ్యక్తి సైతం గతకొన్ని నెలల క్రితం గంజాయి తరలిస్తూ ఒడిషా ప్రాంతంలో పోలీసులకు పట్టుబడినట్లు సమాచారం.

## చిలకలూరిపేట జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం తండ్రి కూతురు దుర్మరణం

**చిలకలూరిపేట,సెప్టెంబర్25,ప్రభాతవార్త:** మండలంలోని జాతీయ రహదారిపై తాతపూడి వద్ద బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుపతికి చెందిన జనరల్ సర్జన్ డాక్టర్ కేదర వెంకటకిషోర్ (42) వారి కుమార్తె అశ్విత (7) మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ కేదర వెంకటకిషోర్ తన భార్య డాక్టర్ అన్నాశ్వేత, కుమార్తె అశ్విత, మరో ముగ్గురు పిల్లలలో కలసి తిరుపతినుంచి గుంటూరుకు బుధవారం రాత్రి బయలుదేరారు. కాగా బుధవారం వేకువఝామున సమయంలో తాతపూడి గ్రామం వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటనలో డాక్టర్ వెంకట కిషోర్, ఆయన కుమార్తె అశ్విత సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. ఈ ప్రమాదంలో కారు ముందుబాగం పూర్తిగా దెబ్బతిన్నది. కాగా కారులో ప్రయాణిస్తున్న వెంకటకిషోర్ భార్య డాక్టర్ అన్నాశ్వేత మరో ముగ్గురు పిల్లలకు

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

**E-PROCUREMENT TENDER NOTICE**
**No.09/HOD/UG&F/ADCL/2025-26, Dt. 22.09.2025**

| S.No | Name of the work | ECV |
|---|---|---|
| 1. | Greenery on the Central median of NH-16 - Kanaka Durgamma Varadhi – Peddakakani (20 kms) and one year maintenance. | Rs. 648.35 Lakh |

The above bid from Sl.No.1 can be downloaded on "ap e-procurement" portal from **26.09.2025 to 10.10.2025, 3.00 PM** and due date for submission of Bid on **10.10.2025 up to 3.30 PM**, bid opening is on **10.10.2025 @ 4.00 PM**. Please refer to **www.apeprocurement.gov.in** for details. For any further clarifications **contact Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512.**

Sd/- Chairperson & Managing Director
ADCL, Vijayawada

**ZUARI FARMHUB LTD.**
Regd. Office: Jai Kisaan Bhawan, Zuarinagar, Goa - 403726, INDIA

**100% నీటిలో కరిగే ఎరువుల మిశ్రమాల నిలువ మరియు అమ్మకం గురించి సూచన**

FarmHUB

సాధారణ ప్రజానికానికి మేము సంతోషిస్తూ తెలుపుతున్నదేమనగా, వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ద్వారా 24 అక్టోబర్ 2015 నాడు జారీచేసిన ఆర్డర్ నం.2900 (E) ప్రకారం మరియు దాని సవరణను రెఫర్ చేస్తూ జువారి ఫామ్ హబ్ (ZFL) వారు 100 శాతం నీటిలో కరిగిపోయే ఎరువుల మిశ్రమాల నిలువ ఇంకా అమ్మకం ఆంధ్రప్రదేశ్ లో ప్రారంభిస్తున్నారు.

| | Grades | 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Specification / Composition | NPKSMg with Micronutrients 20:10:10:02:02 | NPK with Micronutrients 10:0:40 | NPKSMg with Micronutrients 16:08:16:02:02 | NPK 18:46:0 | NPK 05:55:17 | NPKS with Micronutrients 18:12:15:02 | NPKS with Micronutrients 12:06:28:05 | PK 00:40:40 | PK 00:48:47 | PK 00:42:47 with Micronutrients | NPK 0:09:46 | NPK with Micronutrients 10:09:16 | NPK 10:15:35 | NPK 7.5:32:32 |
| 1 | Moisture per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen per cent by weight, minimum | 20.0 | 10.0 | 16.0 | 18.0 | 5.0 | 18.0 | 12.0 | - | - | - | - | 10.0 | 10.0 | 7.5 |
| 3 | Water soluble Phosphorous (as P2O5) per cent by weight, minimum | 10.0 | 0.0 | 8.0 | 46.0 | 55.0 | 12.0 | 6.0 | 40.0 | 48.0 | 42.0 | 9.0 | 9.0 | 15.0 | 32.0 |
| 4 | Water soluble Potassium (as K2O) per cent by weight, minimum | 10.0 | 40.0 | 16.0 | - | 17.0 | 15.0 | 28.0 | 40.0 | 47.0 | 47.0 | 46.0 | 16.0 | 35.0 | 32.0 |
| 5 | Sodium (as Nacl) per cent by weight on dry basis, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 6 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 7 | Sulphur (as S) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | 2.0 | 5.0 | - | - | - | - | 2.0 | - | - |
| 8 | Magnesium (as MgO) per cent by weight, minimum | 2.0 | - | 2.0 | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 9 | Calcium (as CaO) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 2.0 | - | - |
| 10 | Zinc (as Zn) per cent by weight, minimum | 0.0 | - | - | - | - | 1.0 | - | - | - | - | - | - | - | - |
| 11 | Iron (as Fe) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | 2.8 | - | - | - | - |
| 12 | Boron (as B) per cent by weight, minimum | 0.1 | 0.5 | 0.5 | - | - | 0.2 | 0.1 | - | - | - | - | 0.003 | - | - |
| 13 | Molybdenum (as Mo) per cent by weight, minimum | - | - | - | - | - | - | - | - | - | - | - | 0.001 | - | - |
| 14 | Total chloride (as Cl) per cent by weight on dry basis, max | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 15 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 16 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 17 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

వార్త

ఎవరు మహాబలశాలి అయినప్పటికీ, కోమల హృదయం కలిగి ఉంటాడో అతడే నిజమయిన మానవుడు, ధీరుడు.

- స్వామి వివేకానంద


# మిస్టరీగానే మిస్సింగ్ కేసులు!

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధ చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు.అదృశ్యమైనవారిలో అధిక సంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. గత మూడేళ్లలో పది లక్షలకుపైగా మహిళలు అదృశ్యమయ్యారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి ఇటీవల రాజ్యసభలో వెల్లడించారు. జాతీయ నేరరికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా మూడేళ్ల కాలంలో రెండు లక్షల అరవైఒక్కవేల మంది బాలికలు, మహిళలు అదృశ్యం కాగా తెలంగాణలో ముప్పైనాలుగు వేల నాలుగు వందల మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమైనట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండువందల మందికి పైగా మహిళలు, ఏడువేలతొమ్మిది వందల మంది బాలికలు అదృశ్యమయ్యారు.యేడాది యేడాదికి ఈ అదృశ్యాల సంఖ్య పెరిగిపోతున్నది. అయితే అదృశ్యమవుతున్నవారిలో అధికశాతం మంది తిరిగి ఇళ్లకు చేరుకుంటున్నారని, ఈ విషయం సంబంధిత వ్యక్తులు పోలీసులకు తెలియ చేయకపోవడంతో రికార్డుల పరంగా అదృశ్యాలు అలాగే మిగిలిపోతున్నాయని పోలీసు ఉన్నత వర్గాలు భావిస్తున్నాయి. అదృశ్యమైనవారిలో కొందరు చిన్నారులు అక్రమ రవాణా ముఠాకు చిక్కుతుండగా మరికొందరు వ్యభిచార కూపంలో మగ్గిపోతున్నారు. మధ్యప్రదేశ్‌లో అన్నిరాష్ట్రాల కంటే ఎక్కువగా మహిళలు అదృశ్యమైనట్లు గణాంకాలు చెబుతున్నాయి. 2021నుంచి 2024వరకు ముప్పైఒక్క వేల మంది బాలికలు అదృశ్యమైనట్లు అధికారవర్గాలే వెల్లడించాయి. సగటున ఇరవైఎనిమిది మంది మహిళలు, ముగ్గురు బాలికలు రోజుకు అదృశ్యమవుతున్నట్లు ఆ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అదృశ్యమైన కేసులను చేధించడంలో పోలీసులు అంత శ్రద్ధచూపడం లేదనే వాదనలకు జరుగుతున్న సంఘటనలు బలం చేకూరుస్తున్నాయి. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకున్న దేశంలోని అనేక న్యాయస్థానాలు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి.కోర్టులు జోక్యంచేసుకున్నప్పుడు పోలీసులు ఆగమేఘాలపై ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేయించి తప్పిపోయిన వారిని న్యాయస్థానాల్లో హాజరుపరిచిన సంఘటనలు కూడా ఉన్నాయి. గత యేడాది కాకినాడ జిల్లాలో ఒక బాలిక అదృశ్యమైంది. ఆమె కుటుంబ సభ్యులు ఎందరి చుట్టూ తిరిగినా, ఎన్ని విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకుండాపోయింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి రావడంతో ఆయన సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో హుటాహుటిన ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి దర్యాప్తు చేయడంతో ఆ అమాయక బాలిక జమ్మూలోఉన్నట్లు పోలీసులు గుర్తించి తీసుకువచ్చారు. దీంతో న్యాయస్థానాలైనా, లేక అధికారంలో ఉన్న పెద్దలైనా పట్టించుకుంటే తప్ప ఫలితం ఉండదనే విశ్వాసం సామాన్యుల్లో రానురాను పెరిగిపోతున్నది. అయితే పోలీసులు ఇటీవల తీసుకుంటున్న చర్యలుసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అదృశ్యమైన కొన్ని గంటల్లోనే నిందితులను అదుపులోకి తీసుకొని బాలబాలికలను విడిపిస్తున్న సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. అపహరిస్తున్న నిందితులపై పటిష్టమైన చర్యలు తీసుకొని మళ్లీమళ్లీ అలాంటి కిడ్నాప్‌లకు పాల్పడకుండా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కోటి ఆశలతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న చిన్నారులు ఆకస్మికంగా అదృశ్యమైతే కన్నవారికి క్షోభ మాటలకు అందదు. అలాగే ఇంటి ఇల్లాలు మిస్సయితే ఆ కుటుంబంఅంతా ఎంతటి దుఃఖ సముద్రంలో మునిగిపోతుందో వేరే చెప్పక్కర్లేదు. తమ బిడ్డలు,కుటుంబ సభ్యులు ఎక్కడ ఎటువంటి అవస్థలు పడుతున్నారనే ఆందోళన వారిని నిరంతరం కలచివేస్తున్నది. దేశవ్యాప్తంగా ఎన్ని లక్షల కుటుంబాలు కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయో చెప్పలేం. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కాలం గడిచేకొద్దీ ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను కొంతవరకు మరిచిపోతారు. మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్నివర్గాలు అయితే చనిపోయిన తిథిని, తేదీని గుర్తుంచుకొని పిండప్రదానం లాంటి కార్యక్రమాలు చేస్తుంటారు. మరికొందరు ప్రముఖులు, రాజకీయ నాయకులకైతే వర్ధంతి పేరున సభలు, సమావేశాలుపెట్టి వారి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. కానీ ఆకస్మికంగా అదృశ్యమైతే నెలల తరబడి ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతను మాటల్లో వర్ణించలేం. చనిపోయారో బతికిఉన్నారో తెలియదు.బతికి ఉంటే ఎలా ఉన్నారో, తిరిగి వస్తారా? రారా? తదితర ఆలోచనలతో కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలంగాణలో ట్రాన్స్‌పోర్ట్ విభాగంలో అడిషనల్ కమిషనర్‌గా పదవీ విరమణ చేసిన ఉన్నతాధికారి ఇంటి నుండి వెళ్లి అదృశ్యమైపోయారు. రెండు దశాబ్దాలు దాటిపోయినా నేటికీ ఆయన ఆచూకీ కన్పించలేదు. కరీంనగర్ జిల్లాలో ఒక పోలీసు ఇన్‌స్పెక్టర్ ఆయనకుమారుడు అదృశ్యమైనారు. ఇప్పటికీ ఆచూకీ లేదు. ఇలా ఎందరో మిస్సయ్యారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధచూపాలి. అవసరమైతేచట్టంలో మార్పులు చేసి మరింత పదును పెట్టాలి. పోలీసు శాఖలో దీనికో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేయాలి.



ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే మళ్లీ తెలుపు కావడం కష్టం.

బెంజిమెన్ ఫ్రాంక్లిన్



పొగిడేవారు లేనప్పుడు, కష్టాలు చుట్టుముట్టినప్పుడు మనల్ని మనం బాగా తెలుసుకోగలం.

శామ్యూల్ జాన్సన్

# ప్రజావాక్కు



### టీ.ఇ.టి.పై పునఃసమీక్ష పిటిషన్

టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీ.ఇ.టి.) గురించి సుప్రీంకోర్టు తీర్పుతో రాష్ట్రంలో కొత్త చర్చ మొదలైంది. ఈ తీర్పు వల్లఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అనిశ్చితి ఏర్పడుతుందన్న భయంతో ప్రభుత్వంపునఃసమీక్ష పిటిషన్ దాఖలు చేయాలని నిర్ణయించుకోవడం సమంజసం. టీ.ఇ.టి. అనేది విద్యా నాణ్యతకు కీలకమైన పరీక్ష. అయితే అర్హత ప్రమాణాలు, రిజర్వేషన్ విధానం, మూల్యాంకనంపై ఎప్పటికప్పుడు వివాదాలు వస్తూనే ఉన్నాయి. ఇప్పుడు సుప్రీంకోర్టు తీర్పుతో వేలాది మంది అభ్యర్థుల భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. రాష్ట్రం పిటిషన్ దాఖలు చేయడం ద్వారా స్థానిక పరిస్థితులు, సామాజిక న్యాయం, విద్యా అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ప్రయత్నిస్తోంది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### ట్రంప్ నోబెల్ శాంతికెలా అర్హుడు?

రెండో ప్రపంచ యుద్ధాన్ని అడ్డుకోవడంలో నానాజాతి సమితి చేతులెత్తేసినసమయంలో ఐక్యరాజ్య సమితిని ఏర్పాటుచేసారు. ప్రపంచ దేశాలమధ్య ఘర్షణాత్మక వాతావరణంతలెత్తకుండా చూడటం,ప్రపంచశాంతి భద్రతలను పరిరక్షించడం, స్నేహ సౌహార్ద్రాలతో మానవాళి యావత్తూసమిష్టిగాపురోగమించేలా చేయడంవంటివి ఐక్యరాజ్య సమితి లక్ష్యాలు. వాటిని సాధించడంకోసం నిర్దేశించుకున్న అంతర్జాతీయ కట్టుబాట్లను అమెరికా కాలదన్నిన ఉదంతాలు అనేకం. అలాంటి అమానవీయ అగ్రరాజ్యాధిపతి అంతర్జాతీయ శాంతినోబెల్‌బహామతికి అర్హుడననడం ట్రంపు మానసిక అంధత్వానికి ప్రబల నిదర్శనం.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్ కల్పించాలి

అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో స్థానికసంస్థలలో ఎన్నికలు జరగనున్నాయి. భారత రాజ్యాంగం ప్రకారం ఎన్నికల కమిషన్ ఎస్సీఎస్టీబీసీ మహిళలకు జనరల్ స్థానాలలో ఆయా నియోజకవర్గాలను జనాభా నిష్పత్తి ప్రకారం ఓటర్ల సంఖ్యనుబట్టి రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లుగానే వికలాంగులకుకూడా 5శాతంరిజర్వేషన్ కల్పించాలి. వికలాంగులు ఓటువేసే యంత్రాలు గానే కాకుండా ఎన్నికలలో పోటీ చేసి ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యే అవకాశాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### అమెరికాకు భారత్ దూరమవుతుందా?

నరేంద్రమోడీ తనకు ప్రియ స్నేహితుడిని అంటాడు అమెరికా అధ్యక్షుడు ట్రంప్.అసలు స్నేహంలో గల లక్షణాలు ఆయనకు తెలిసినట్టు లేదు.తాను బాధపడుతున్నా స్నేహితుడికి కష్టాన్ని కలిగించకూడదనే ప్రాథమిక సూత్రం ఏ మాత్రం తెలియదు. తెలుసుకోవాలని లేదు. కొన్నిజీవితాలు అంతే.వారు బాగా బ్రతికేస్తారు.తెలియని మంచి విషయాలు తెలుసుకోవాలనే జిజ్ఞాస ఈ షన్మాత్రం కలుగదు. ట్రంప్ ఓ చిత్రమైన మనస్తత్వం గల వ్యక్తి. బహుశ ఇటువంటి చపలచిత్తుడైన అధ్యక్షుణ్ణి అమెరికా ఇంతవరకు చూసిఉండదేమో.సుంకాల మోత మోగుతూనే ఉంది.దీనికికారణం రష్యానుండి క్రూడ్‌ఆయిల్ భారత్ దిగుమతి చేసుకోవడం ట్రంప్‌కు ఇష్టంలేదు.భారత్ అమెరికా విదేశాంగమంత్రుల సమావేశంలో భారత్‌నువదులుకోబోమని మరొకసారి తెలియ జేయడం జరిగింది. ట్రంప్ వైఖరిలో మార్పు రాకపోతే భారత్‌ను దూరం చేసుకుంటున్నట్టే అనుకోవాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### వందేభారత్‌లో స్లీపర్ క్లాస్

భారతీయ రైల్వేశాఖ కొత్తగా రెండు స్లీపర్ క్లాస్‌తో వందేభారత్ రైళ్లను ప్రవేశపెట్టనున్నట్లు ఆ శాఖ మంత్రివర్యులు ప్రకటించారు. వందే భారత్‌లో ఉన్న రెండు తరగతుల ధరను సామాన్యులే కాకుండా, అత్యవసరం కానిచో జీతగాళ్లు కూడా భరించే అవకాశం లేదు. ఐతే విమాన ప్రయాణం కన్నా ఈ ధర చాలా తక్కువ. ఈనేపథ్యంలో స్లీపర్ తరగతితో ఉన్న వందేభారత్ రైలు టికెట్ ఛార్జీ , ప్రయాణం చాలా ఉపయోగపడుతుంది. అత్యంత సాంకేతికతతో, సత్వరం గమ్యం చేరే సదుపాయం హెచ్చు ప్రయాణీకులకు సాధ్యమవుతూ రాబడి పెంచే బహుళ ప్రయోజనం. తొలి దశలో అటువంటి రైలు నడిచిన తర్వాత అన్నివిధాల అనుకూలమైతే ఇతర రాష్ట్రాలకు సాధ్యమైన మార్గాలకు విస్తరించవచ్చు.

- బొల్లోజు మేఘానాధం, విశాఖపట్నం

### మెడిసిన్‌లను కనిపెట్టాలి

ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన వ్యాధులైన క్యాన్సర్, బ్లడ్ ప్లెజర్, దయాబెటిస్, న్యుమోనియా, టైఫాయిడ్, థైరాయిడ్, డెంగీ , మలేరియా,తదితర దీర్ఘ కాలిక వ్యాధులకు తాత్కాలిక మెడిసిన్‌లకు బదులు ఆ వ్యాధుల పూర్తి నివారణకు మెడిసిన్‌లను ఫార్మాకంపెనీలు, శాస్త్రవేత్తలు కనిపెట్టాలి. తక్కువ సమయంలో పూర్తిగా నివారించే విధంగా మెడిసిన్‌లను కనిపెట్టాలి.

-డి. చాంద్ బాషా, కర్నూలు

# ప్రపంచ దేశాల మధ్య అమెరికా వెనుకడుగు తప్పదా!

**రష్యా అమెరికాతో సఖ్యతచాలుఅన్నట్లు ఈమధ్యకాలంలో క్రమేపీదూరం జరుగుతుండడంతో ఇతర దేశాలు కూడా ఆలోచనల్లో పడ్డాయి. పాకిస్థాన్, భారత్‌తో ఘర్షణలకు దిగకుండా కొంత కాలం విదేశీ వ్యవహారాలల్లో స్థబ్దుగా ఉండే అవకాశాన్ని కూడా కాదనలేం. బలహీనపడుతున్న బంగ్లాదేశ్, నేపాల్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలూ, అరబ్ దేశాలతోసహా రష్యా, చైనా,భారత్ నాయకత్వంలో అమెరికాకు దూరంగా జరగటమే కాకుండా, తమ అవసరాలకోసం తలపడే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలివి తక్కువగా అనవసరంగా ప్రపంచ రాజకీయాలను చిన్నాభిన్నంచేసి అనుభవరాహిత్యాన్ని చాటుకోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. అన్నిదేశాలనూ, తమప్రయోజనాల కోసం ఆర్థికంగా దెబ్బకొట్టాలని అమెరికా భావిస్తే ఇతర దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? రాజకీయాల్లో స్వలాభమే వ్యక్తికైనా దేశానికైనా పరిగణనలో ఉంటుంది. అందుకనే భవిష్యత్తు యు.యస్ బలహీనపడిన ఈ తరుణంలో ఏ విధంగా మల్చుబడుతుందో కాకలు తీరిన నిపుణులు కూడా అంచనాలు వేయలేకుండా ఉన్నారు. అమెరికాకు మాత్రం తన మాట నెగ్గించుకొనే పరిస్థితి లేదని నిపుణులు ఖండితంగా చెప్తున్నారు.**



రావులపాటి సీతారాం రావు

నవ్వుకొనే విషయమే అయినా, ట్రంప్ దెబ్బకు అమెరికా వరుల గిరాకీ ఇండియాలో తగ్గిందన్న వార్త చేదునిజంగానే ఉంటుంది. షేర్ మార్కెట్ లాభాలూ నష్టాలతో మానవ సంబంధాలను ముడిపడేట్లు చేసిన డొనాల్డ్ ట్రంప్ చరిత్రలో చాలాకాలం మననంలో ఉంటారు. ఉరుము ఉరిమి మంగలం మీదపడ్డట్లు ట్రంప్ టారిఫ్‌ల దెబ్బ భారత్ ఆర్థిక స్థితిగతులను శాసించే చర్యగా ఉందని కొందరు ఆర్థిక నిపుణులు అంటున్నా, భారత ప్రధాని మాత్రం మన కాళ్లమీద మనం నిలబడే శక్తి కనీసం ఇప్పుడైనా తెచ్చుకోవాలని జ్ఞాపకం చేయటం అర్థవంతంగా ఆచరించే విధంగానే ఉంది. అంత మాత్రాన ప్రధాని మోడీతోసహా అంతకు మునుపు అధికారంలో ఉన్న నాయకులు భారత్ ఆర్థిక ప్రయోజనాలను పట్టించుకోలేదని విమర్శించటం హేతుబద్ధంగా ఉండదేమో! ఏ దేశ విధానాలైనా ఆదేశ అవసరాలకు అనుగుణంగా రూపుదిద్దుకుంటాయి. వలసవాదుల నుంచి విముక్తి పొందిన యు.యస్.ఏ (యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా) బహు తక్కువ జనాభాతో స్వతంత్ర దేశంగా అవతరించింది. అయినా ఎక్కువ విస్తీర్ణం గల భూభాగాన్ని ఆర్థికవనరులను ఉత్పత్తి చేసేవిధంగా కాలక్రమేణా మార్చుకుంది. అంతేగాదు మానవ వనరులు అభివృద్ధికి ముఖ్యమని భావించి, తమ దేశంలోకి అందరూ ఆహ్వానితులేఅన్న దార్శనికతతో ఇతర దేశస్థులను నిండు మనసుతోఆహ్వానించి, తద్వారా దేశాభివృద్ధిని అన్ని విధాలా సాధించుకోగలిగింది. ముఖ్యంగా డాలర్‌ను సంపదకు ట్రేడ్ మార్కెట్‌గా గుర్తింపు తెచ్చుకొని ఇతర దేశాలు సహాయ సహకారాలతో అభివృద్ధి చెంది,సరైన నాయకత్వంతో శ్రమించి అగ్రరాజ్యంగా ప్రత్యేక స్థానాన్ని కొన్ని సంవత్సరాలలోనే సాధించుకోగలిగింది. అందుకు ఆ దేశ ప్రజలూ, నాయకులూ అందరూ అభినందనీయులే. అంతవరకు బాగానే ఉంది. అటు తర్వాతతమతో సమంగా కమ్యూనిస్టు దేశాలు మొదలు యుయస్‌యస్‌ఆర్, తర్వాత చైనా అగ్రరాజ్యాలుగా దాదాపు సమస్థాయిలో అభివృద్ధి చెందిన తర్వాత ప్రపంచ రాజ్యాధినేతగా అన్ని దేశాలనూ చెప్పుచేతల్లో ఉంచుకోవాలనే కాంక్షతో ఈ దేశాల మధ్య పోటీ ద్విగుణీకృతమైంది. అప్పుడే అలీన విధానంతో భారత్, జవహర్‌లాల్ నాయకత్వంతో కొన్ని ఆసియా,అరబ్ దేశాలతో జమకట్టి కోల్డ్‌వార్‌కు అడ్డుకట్ట వేయగలిగింది. ఎప్పుడైతే సోవియెట్ యూనియన్ చిన్నాభిన్నమైందో, అమెరికా పైచేయి సాధించటానికి అర్రులు చాచింది. చైనా కూడా ఆర్థికంగా బలపడి అటు అమెరికాకు, ఇటు బలహీనపడిన రష్యాకూ సవాలు విసిరే స్థాయికి ఎదిగింది. డోనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎంపిక అయ్యేంతవరకు విభిన్న దేశాల మధ్య ఉన్న ఘర్షణలూ, పొరపొచ్చాలు (ఉదాహరణకు ఇజ్రాయిల్-పాలస్తీనా, ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య ఘర్షణలు) అగ్రదేశాల మధ్య రాజకీయ పోరుకు దారి తీయలేదు. రష్యాతో విడిపోయిన ఉక్రెయిన్ అమెరికా పంచన చేరగానే అమెరికాకు ఉక్రెయిన్ గనుల మీద కన్ను పడింది. రష్యాతో ఘర్షణలతో సతమతమవుతున్న ఉక్రెయిన్‌ను అమెరికా దగ్గరకుతీసి అగ్రరాజ్యాల మధ్య ప్రచ్ఛన్న యుద్ధానికి దారి తీసింది. ఇజ్రాయిల్ కూడా అమెరికా అండ చూసుకొని గాజా భూభాగాన్ని ఆక్రమించుకొని పాలస్తీన్‌లను దెబ్బ తీసే ప్రయత్నంలో పడింది. ట్రంప్ చట్టాలను లెక్క చేయకుండానే కాంగ్రెస్‌ను ప్రత్యేకంగా హౌస్ ఆఫ్ రిప్రజెంటేటీవ్స్‌ను తన విధానాలకు అనుకూలంగా మార్చుకొనే ప్రయత్నాలు చేసుకోవటంలో కొంత విజయం సాధించారు.స్పీకర్ ఆఫ్ ది హౌస్ కూడా అడుగులకు మడుగులొత్తే ధోరణి కనపరుస్తున్నట్లు అమెరికాలోని రాజకీయ వర్గాల భావన. అమెరికా దేశంలోని ప్రజలు ఇంకా ట్రంప్ నిష్ప్రయోజకత్వాన్ని పూర్తిగా అర్థం చేసుకున్నట్లు లేదు. ప్రపంచ అవనిక కొంచెం కొత్తగా, గజిబిజిగా కనపడుతున్న మాట నిజం. నిన్నమొన్నటి దాకా చైనా, పాకిస్థాన్‌కు అండగా ఉంటూ భారత్‌ను శత్రుదేశంగా దూరంచేసుకుంది. రష్యా, ఉక్రెయిన్‌తో తల మున్కలయి, పాత స్నేహితుల ఇబ్బందులు పట్టించుకోలేని పరిస్థితిలో పడింది. అమెరికా ట్రంప్ అడ్డగోలు వ్యవహారాలతో మొదటిసారి అమెరికా విదేశాంగ విధానాన్ని ఎవరికీ అర్థంకాని రీతిలో తలకిందులు చేసి చిన్న పిల్లవాడు గెంతులేసినట్లు నేనే ఎన్నో యుద్ధాలను ఆపాను! నావల్లే చాలా మంది మరణావస్థ నుంచి తప్పించుకున్నారు. అందుకని నోబెల్ బహుమతి నాకు లభించినా ఎవరూ ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదని బింకాలుపోతున్నాడు. రష్యా, చైనాలు ప్రపంచపరిస్థితుల్లో సమతుల్యత కోల్పోయిన విధానాన్ని ఇప్పుడు గమనించినట్లయింది. అందుకే ఆసియాలో గట్టిపట్టుతో అన్నివిధాలా అభివృద్ధి సాధిస్తున్న భారత్‌ను తమతో చేర్చుకొని అమెరికా అహంభావానికి అడ్డుకట్ట వేయాలని భావిస్తున్నది. అందుకు అనుగుణంగా రష్యా, చైనా,భారత్‌ల మీద ట్రంప్ విధిస్తున్న టారిఫ్‌లు అర్థం లేనివని, తగు మూల్యం చెల్లించకతప్పదని హెచ్చరికలు చేస్తున్నది. ట్రంప్ యధావిధిగా ఎంతో సహాయకారిగా ఉన్న తనను కాదని భారత్, రష్యా, చైనాల పంచన చేరి మోసానికి పాల్పడుతున్నదని యూరప్ దేశాల సహాయ సానుభూతులకోసం ప్రయత్నిస్తున్నారు.ఇజ్రాయెల్ గాజాతో యుద్ధాన్ని ఆపకుండా వెస్ట్‌బాంక్‌లో సెటిల్‌మెంట్స్ సంపాదించుకోనేందుకు ముందు ముందుకుపోతే,యూరప్ దేశాలు ఇజ్రాయెల్‌కు ఆయుధాలు ఆపేసే అవకాశం ఉంది. వెస్ట్‌బ్యాంక్‌ను ఆక్యుపై చేసుకోకుండా 'రెడ్‌లైన్'ను యూరప్ దేశాలు ప్రకటించొచ్చు కూడా. నెతన్యాహు, ఇజ్రాయెల్ అధినేత గోడ మీద రాతను చూడటం లేదు. అంతర్జాతీయంగా ఇజ్రాయెల్ ఒంటరి అయ్యే ప్రమాదం, అమెరికా బలహీనపడుతున్న ఈ తరుణంలో సంభవించే అవకాశం ఉంది. యుద్ధాలలో గెలుపు వాకిటనే ఓటమి కూడా ఉంటుంది. ఇజ్రాయెల్ ఎన్నో సాహసోపేతమైన ఘర్షణలను ఎదుర్కొని విజయాలను సాధించింది కానీ ఎల్లకాలమూ విజయం దక్కటం కష్టమే. గతంలో యూరప్, అమెరికాతో సహ ఇజ్రాయెల్‌కు అండగా నిల్చాయి. ఇప్పుడు ఆ పరిస్థితులు కనపడటంలేదు.ఫ్రాన్స్, ఇంగ్లండ్ దేశాలు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒంటెద్దుపోకడలను సహించే స్థితి కనుమరుగవుతున్నది. ఆసియా దేశాలలో భారత్, చైనా ఒకటిగా ముందడుగు వేసే పరిస్థితులు తాత్కాలికమే అయినా, కనపడుతున్నాయి. రష్యా అమెరికాతో సఖ్యత చాలుఅన్నట్లు ఈ మధ్యకాలంలో క్రమేపీదూరం జరుగుతుండడంతో ఇతర దేశాలు కూడా ఆలోచనల్లో పడ్డాయి. పాకిస్థాన్, భారత్‌తో ఘర్షణలకు దిగకుండా కొంతకాలం విదేశీ వ్యవహారాలల్లో స్థబ్దుగా ఉండే అవకాశాన్నికూడా కాదనలేం. బలహీనపడుతున్న బంగ్లాదేశ్, నేపాల్, అఫ్ఘానిస్థాన్ లాంటి దేశాలూ, అరబ్ దేశాలతోసహ రష్యా, చైనా, భారత్ నాయకత్వంలో అమెరికాకు దూరంగా జరగటమే కాకుండా, తమ అవసరాల కోసం తలపడే అవకాశం ఉంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలివి తక్కువగా అనవసరంగా ప్రపంచ రాజకీయాలను చిన్నాభిన్నం చేసి అనుభవరాహిత్యాన్ని చాటుకోవటంతో ఈ పరిస్థితులు దాపురించాయి. అన్ని దేశాలనూ, తమ ప్రయోజనాల కోసం ఆర్థికంగా దెబ్బకొట్టాలని అమెరికా భావిస్తే ఇతర దేశాలు చూస్తూ ఊరుకుంటాయా? రాజకీయాల్లో స్వలాభమే వ్యక్తికైనా దేశానికైనా పరిగణనలో ఉంటుంది. అందుకనే భవిష్యత్తు యు.యస్ బలహీనపడిన ఈ తరుణంలో ఏ విధంగా మల్చుబడుతుందో కాకలు తీరిన నిపుణులు కూడా అంచనాలు వేయలేకుండా ఉన్నారు. అమెరికాకు మాత్రం తన మాట నెగ్గించుకొనే పరిస్థితి లేదని నిపుణులు ఖండితంగా చెప్తున్నారు. ●



# గర్భ నిరోధకతపై అవగాహన అవసరం

ఆర్. కిష్టయ్య

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం మహిళా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, యువత శక్తి, సమాజ అభివృద్ధి గురించి అవగాహన పెంపొందించే ప్రధాన దినంగా గుర్తించబడింది. ఈ దినోత్సవం ప్రధానంగా గర్భనిరోధక పద్ధతుల సురక్షిత, సమర్థవంతమైన వినియోగం, వ్యక్తిగత జంట హక్కులపై దృష్టిసారించడం కోసం ఏర్పాటు చేయబడింది. గర్భనిరోధక పద్ధతుల అవగాహన కేవలం వ్యక్తిగత సమస్యలకు పరిమితం కాకుండా సమాజం, దేశ స్థిరత్వానికి కూడా కీలకంగా ఉంది. భారతదేశంలో కుటుంబ నియంత్రణకు సంబంధించిన అవగాహన ప్రాచీనకాలం నుంచే ఉంది.ఆయుర్వేద గ్రంథాలలో ఫర్టిలిటీ నియంత్రణ, మూలికల ఆధారిత గర్భనిరోధక పద్ధతులు వివరంగా వర్ణించబడ్డాయి. మహాభారత, రామాయణ వంటి ప్రాచీన కాలంలో కూడా కుటుంబ పరిమాణాన్ని నియంత్రించడంలో వ్యక్తిగత బాధ్యత, సమాజ పరిమితుల ప్రాధాన్యం ప్రస్తావించబడింది. 20వ శతాబ్దంలో, జనాభా విస్తరణ, మహిళాఆరోగ్యం, కుటుంబ సంక్షేమం ప్రధాన సమస్యలుగా మారడంతో, అంతర్జాతీయంగా గర్భనిరోధక అవగాహనపై ప్రత్యేక దృష్టి సారించడం ప్రారంభమైంది. 2007లో సెప్టెంబర్ 26ని ప్రపంచ గర్భనిరోధక దినోత్సవంగా ప్రకటించింది.గర్భ నిరోధక పద్ధతులు మూడు ప్రధాన వర్గాల్లో విభజించవచ్చు. హార్మోనల్ పద్ధతులలో గర్భనిరోధక పిల్‌లు, ఇంజెక్షన్‌లు, ఇంప్లాంట్‌లు ముఖ్యమైనవి, ఇవి హార్మోన్ల మార్పుల ద్వారా గర్భసాధ్యాన్ని నిరోధిస్తాయి. ప్రకృతి ఆధారిత పద్ధతులలో ఫర్టిలిటీ అవేర్‌నెస్, చక్రగణన, శరీర ఉష్ణోగ్రత పద్ధతులు ఉన్నాయి, వీటిని జాగ్రత్తగా ఉపయోగిస్తే గర్భనిరోధకత సాధ్యమవుతుంది. గణాంకాల ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా స్త్రీలలో సుమారు 60 శాతం మంది సురక్షి త గర్భనిరోధక పద్ధతులను ఉపయోగిస్తారు. అయితే అభివృద్ధి చెందని కొన్ని దేశాల్లో ఈసంఖ్య 30శాతం కన్నాతక్కువ. భారత్‌లో స్త్రీలలో సుమారు 58 శాతం మంది మాత్రమే సురక్షిత గర్భనిరోధక పద్ధతులను ఉపయోగిస్తున్నారు. 2015లో ఇది 50 శాతం మాత్రమే ఉండటం, క్రమంగా మార్పు జరుగుతున్నదని సూచిస్తుంది. గర్భనిరోధక పద్ధతులవినియోగం మహిళా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, యువత ప్రగతికి కీలకంగా మారింది. అసురక్షిత గర్భనిరోధకత, అనూహ్య గర్భస్రావాలు,గర్భపాతం వల్ల ఏర్పడే ఆరోగ్య సమస్యలు తగ్గుతాయి. పిల్లల సంఖ్యను నియంత్రించడం ద్వారా ప్రతి పిల్లకు సరైన పోషణ, విద్య, వైద్య సౌకర్యం లభిస్తుంది. అలాగే, కుటుంబ వ్యయం, వైద్య ఖర్చులు సమర్థవంతంగా విభజించవచ్చు. సురక్షిత గర్భనిరోధక పద్ధతులు యువతకు చదువు, కెరీర్ అవకాశాలను తగ్గకుండా పెంపొందిస్తాయి.భారతదేశంలో కుటుంబ సంక్షేమ, గర్భనిరోధక అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత ఇంప్లాంట్, శిక్షణా వర్క్‌షాప్‌లు అందించడం జరుగుతుంది. ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్, వైద్య పాఠశాలలు ద్వారా మహిళలు, యువతకు అవగాహన కల్పించబడుతుంది. అయినప్పటికీ, గ్రామీణ ప్రాంతాల లోపలి విద్య, సాంప్రదాయ పరిమితుల కారణంగా అవగాహన ఇంకా తక్కువగా ఉంది. ఈ కారణంగా, తల్లితనం రేటు, బాలికల ఆరోగ్యం, మహిళల ఆర్థిక స్వావలంబనపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం సందర్భంగా వర్క్‌షాప్‌లు, సదస్సులు, సామాజిక మీడియా ప్రచారాలు, పబ్లిక్ క్యాంపెయిన్‌లు జరుగుతాయి. యువత, మహిళలు, కుటుంబాలు, వృద్ధులు, సర్వసాధారణ ప్రజలకు సులభంగా, స్పష్టంగా సమాచారం అందించడానికి కృషి జరుగుతుంది. ఈ దినోత్సవం ద్వారా ప్రతి వ్యక్తికి అందించే ముఖ్య సందేశం, ప్రతి వ్యక్తి, ప్రతి జంట గర్భనిరోధక పద్ధతుల గురించి అవగాహన కలిగి, వాటిని సురక్షితంగా ఉపయోగించడం అనేది వారి హక్కు. ఇది మహిళా శక్తి, కుటుంబ సంక్షేమం, సమాజ అభివృద్ధికి మూలాధారం. ప్రపంచ గర్భనిరోధక దినోత్సవం కేవలం గుర్తింపు మాత్రమే కాదు. సురక్షి త, సమర్థవంతమైన, సులభంగా అందుబాటులో ఉండే గర్భనిరోధక పద్ధతులు సమాజానికి ప్రగతి, ఆరోగ్యం, మహిళా శక్తి, ఆర్థిక స్వావలంబన తీసుకొస్తాయి. ●

# పారిశ్రామికాభివృద్ధికి పెట్టుబడులను ఆకర్షించాలి

వి. వరదరాజు

ఆర్థిక సంస్కరణలు 1990లో ప్రవేశపెట్టాక విదేశీ పెట్టుబడులు వచ్చాయి. పారిశ్రామిక రంగం కొత్త చిగురు తొడిగింది. పరిశ్రమల ఆధునీకరణకు, సాంకేతిక సృజనలకు ద్వారాలు తెరుచుకొన్నాయి. దేశాన్ని ప్రపంచ విఫణితో కలిపాయి. ఈ కామర్స్, కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ రంగాలకు విదేశీ పెట్టుబడులు భారీగా తరలివచ్చాక, ఈ రంగాలు బాగా విస్తరించాయి. అధిక స్థాయిలో నాణ్యమైన ఉద్యోగాల కల్పన జరిగింది. 2023 నాటికి నేరుగా 54 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. పరోక్షంగా మరెన్నో అందించాయి. కానీ ఇటీవల విదేశీ పెట్టుబడుల ధోరణి మారింది. వాటి రాకకూడా తగ్గింది. ఇప్పటికీ ఇండియా పెట్టుబడులను ఆకర్షించగలుగుతోంది. కానీ వాటిలో అధిక భాగం తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జించే రంగాల వైపు మరలుతున్నాయి. పారిశ్రామిక, సాంకేతిక రంగాలకు దూరంగా జరిగాయి. దేశీయ పారిశ్రామిక వేత్తలు కూడా విదేశాల్లో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపిస్తూన్నారు. ఈ ధోరణి దేశ పెట్టుబడి వాతావరణ ఆరోగ్యం క్షీ నింప చేస్తోంది. ఇటీవల పెట్టుబడుల రాక ప్రోత్సహాకరంగానే వుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 81 బిలియన్ డాలర్లు వచ్చాయి. 2011 సంవత్సరంలో 46 బిలియన్లు వస్తే, అవి 2021 నాటికి 84.8 బిలియనల్లకు పెరిగాయి. ఇదే అత్యధిక పెట్టుబడిగా చెప్పవచ్చు. అప్పటి నుండి వీటి రాక మెల్లగా మందగించింది. 2023-24లో 71 బిలియన్లకు తగ్గింది. కోవిడ్ తరువాతి నాలుగేళ్ల కాలంలో స్థూల పెట్టుబడి సగటున 0.3 శాతం పెరుగుతూ వచ్చాయి. కానీ అదే కాలంలో డిజిన్వెస్ట్మెంట్, పెట్టుబడి తరలింపు బాగా పెరిగింది. సగటు తరలింపు 18 శాతం. పెట్టుబడులు రాక పోకల మధ్య అంతరం చాలా ఎక్కువగా వుంది. కరోనా తరువాతి కాలంలో ఇండియాకు 308 పైచిలుకు బిలయన్ డాలర్స్ వచ్చాయి.వచ్చిన దాంట్లో సగానికిపైగా మూలధనం వెనక్కి మరలిపోయింది. చాలా వేగంగా పెట్టుబడులు వెనుదిరుగుతుండడం వలన దీర్ఘకాల అభివృద్ధికి అవరోధమైంది. టాక్స్ ఆర్బిట్రేజ్, ట్రేడ్ బేస్డ్ మార్గాల్లో పెట్టుబడులు ఎక్కువగా మరలుతున్నాయి. ఆర్థిక సంస్కరణల తొలినాళ్లలో వచ్చిన మూలధనం ఎక్కువ కాలం నిలిచి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాడ్డాయి. ప్రస్తుతం వచ్చిన పెట్టుబడుల్లో ఆ కోవకు చెందినవి కేవలం 12 శాతంగా వున్నాయి. విదేశీ పెట్టుబడులు వేగంగా తరలిపోతున్నందున అర్థవంతమైన దేశభివృద్ధికి బాటలు పడటం లేదు. పారిశ్రామీకరణ,మౌలిక సదుపాయాలు, సృజనలకు నిరంతర పెట్టుబడులు అందుబాటులో లేనందున దేశ అభివృద్ధికి అవరోధంకలుగుతోంది. అలాగే దేశీయ పెట్టుబడులు బయటకు తరలిపోవడంకూడా మరో పెద్ద అడ్డంకి. 2011-12లో 13 బిలియన్ డాలర్లు వెనక్కు మరలితే, 2024-25లో 30 బిలియన్లు వెనుదిరిగాయి. ఇక్కడి రెగ్యులేటరీ అసమర్థతలు, మౌలిక వసతుల కొరత, అనూహ్యమైన విధానం వలనే మేం సరిహద్దులు దాటిపోవలసి వస్తుందని పారిశ్రామిక వేత్తల ముక్త కంఠ ఫిర్యాదు. మూలధనం బయటకు తరలిపోవడం వలన దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడుతోంది. ఉద్యోగ కల్పన బలహీనంగా ఉందని 2024 ఐయల్‌ఒ నివేదిక పేర్కొంది.2020 జులై నుండి 2024 జులై మధ్యకాలంలో 49 వేలకు పైగా ఎంఎస్‌ఎంఇలు మూటపడ్డాయి. 3లక్షల 18వేల మంది ఉపాధిపోయింది. ఆవిష్కరణలు మొగ్గ తొడగడం లేదు. అభివృద్ధికి ఇంజనైన పారిశ్రామీకాభివృద్ధి కుంటుపడుతోన్నది. ప్రభుత్వం సంస్కరణలు చేపట్టాక స్వేచ్ఛావ్యాపార రేటింగ్ మెరుగైంది.ఐనప్పటికి అస్పష్ట నియంత్రణ, న్యాయపరమైన చిక్కులు, పాలనా లోపాలు వంటి నిర్మాణాత్మక అడ్డంకుల వలన పెట్టుబడుల అస్థిరత పెరుగుదలకు కారణాలఔతున్నాయి. దేశ, విదేశీ పారిశ్రామికవేత్తల మధ్య పెరుగుతున్న ప్రవర్తన గమనిస్తే,ప్రభుత్వ విధానంలోలోతైన క్రమానుగుణ శూన్యత పొడసూపుతోంది. ఈ ధోరణిని ప్రభుత్వం త్రిప్పి కోట్టాలని భావిస్తే విధాన లోపాలను వేగంగా సరిదిద్దాలి. కేంద్రం దీర్ఘకాల పెట్టుబడులను ఆకర్షించేలా సంస్కరణలు చేయాలి. నియంత్రణలు సులభతరంకావింపు, సుస్థిర విధాన అవలంభన, మౌలికవనరులపై దృష్టి సారించాలి. ఇవే కాకుండా ఆధునిక పారిశ్రామిక అవరాలను తీర్చేలా యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలి. దేశ పారిశ్రామిక అభివృద్ధికి మేలిమి మానవ వనరుల అభివృద్ధి అత్యంత ముఖ్యమని నిపుణులు గత కొంత కాలంగా చెబుతున్నారు. డిజిన్వెస్ట్మెంట్ పెరుగుదల, పారిశ్రామికవేత్తల ప్రాధాన్యతల మార్పు, మూలధనం దేశ ఎల్లలు దాటిపోవడం అంటే దేశ ఆర్థిక దృక్పథంపై పెట్టుబడిదారులకు నమ్మకం సడలడమే కాదా ! సింగపూర్, మరిషస్‌లు అధిక పెట్టుబడులు ఎలా రాబట్టగలుగుతున్నాయి? ఆ దేశాలు పన్ను వ్యూహంద్వారానే అవి ఆర్థిక ఆధిపత్య కేంద్రాలుగా ఏదిగాయి. దేశ పారిశ్రామిక రంగానికి స్థిరంగా మూలధనం అందించే అమెరికా, జర్మనీ, యుకెలు నేడు ముఖం చాటేస్తున్నాయి. ఆర్థిక సేవలు, ఎనర్జీ పంపిణీ, హాస్పిటాలిటి రంగాలకు మాత్రమే పెట్టుబడులు వస్తున్నాయి. ఈ రంగాలు కూడా జీడీపీ పెరుగుదలకు తోడ్పాడతాయి.కానీ పరిశ్రమలు,మౌలిక వసతులు, ఆధునిక సాంకేతికతలు అత్యంత ముఖ్య రంగాలు. ఇవి బహుళ ప్రయోజనకారులు.ఇవి సుస్థిరాభివృద్ధి కావిస్తాయి. నేడు దేశ స్థూల ఆర్థిక వ్యవస్థ సుస్థిరత ఫ్.డి.ఐతో పెనవేసుకుంది. విదేశీ పెట్టుబడులు పలు ప్రయోజనాలు చేకూర్చుతాయి. ఇవి మూలధన వనరుగా నిలుస్తాయి, చెల్లింపుల సమతుల్యతా మద్దతు, ద్రవ్య పరిపుష్టి కలిగిస్తాయి. నికర విదేశీ పెట్టుబడులు క్షీణిస్తే ఆ ఖాతా నిర్వహణకు సంబంధించిన చిక్కులు, ద్రవ్య యాజమాన్య ఇబ్బందులు తలెత్తుతాయని రిజర్వ్‌బ్యాంకు హెచ్చరించింది. దేశానికి రావాల్సిన పెట్టుబడులు అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలు ఎగరేసుకుపోతున్నాయి. కారణాలు ఉన్నత స్థాయి పాలక, ఉద్యోగ వర్గాలకు తెలిసినవే. ఆయాదేశాల పన్నుల విధానం, మార్కెట్ సుస్థిరత, నైపుణ్య మానవ వనరులను కలిగి ఉండటమే. దశాభివృద్ధికి దోహదపడే పెట్టుబడులను ఆకార్షించే సుస్థిర విధానం అవసరం. ●



మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)







గుంటూరు వార్త





# మెగా డీఎస్సీ ఉత్సవ్

## ఫలించిన యువత కల











## కలసికట్టుగా ఎపి మోడల్ ఎడ్యుకేషన్‌ను ప్రపంచానికి చాటుదాం..

### నవంబర్ లో మళ్లీ టెట్ నిర్వహిస్తాం... టీచర్ పోస్టులన్నీ భర్తీచేస్తాం

-గురువుల మార్గదర్శనం వల్లే నేను ఈ స్థాయికి చేరుకున్నా

మెగా డిఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లోకేష్







**కొత్త టీచర్ల కోలాహలంతో పండుగ వాతావరణం**

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపిన టీచర్లు

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి

సంబంధిత వార్త, పూర్తి వివరాలు 8లో



## ఆర్‌విఆర్ జేసిలో ఘనంగా ఇంటర్నల్ స్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్ -2025 పోటీలు

గుంటూరు విద్య, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం, ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సంయుక్తాధ్వర్యంలో జరగనున్న జాతీయ స్థాయి సా మ్మార్ట్ ఇండియా హ్యాక్‌థాన్ 2025 పోటీలకు ప్రాధమికంగా కళాశాల నుండి 45టీమ్‌లను సిద్ధంచేసినట్లు కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని



తెలుపుతూ, విద్యార్థులను స్టార్ట్‌అప్ ఇన్నోవేషన్ ఇండియా లక్ష్య సాధనలో భాగస్వాములు చేయడానికి నిపుణుల పర్యవేక్షణలో ప్రత్యేక శిక్షణ అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఆర్‌విఆర్‌జెసిసిఈ-స్టేప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సా మ్మార్ట్ ఇండియా కాంటెస్ ట్లో విద్యార్థ్ధులు వ్యవసాయ/ఫుడ్ టెక్నాలజీ, గ్రామీణాభివృద్ధి రోబోటిక్స్ డ్రోన్లు, స్మార్ట్ ఆటోమేషన్, తదితర విభాగాల్లో తమ సృజనాత్మక ఆలోచనలను ప్రదర్శించారు. మొత్తం 174ఐడియాలు అందగా వాటిలో ప్రతిభ కనబరిచిన జట్లకు ప్రోత్సా హక నగదు బహుమతులు, సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, జ్యూరీ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కలుషిత నీటిని విక్రయిస్తున్న 21మినరల్ వాటర్ ప్లాంట్లు సీజ్ చేసిన అధికారులు



గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : నగరంలో కలుషిత తాగునీటిని సరఫరా చేస్తున్న 21మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రజారోగ్యం దృష్ట్యా వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు సీజ్ చేయడం జరిగిందని జిఎంసి కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. జిల్లా కలెక్టర్, జిఎంసీ కమీషనర్ ఆదేశాల మేరకు నగరంలో ఉన్న 120 మినలర్ వాటర్ ప్లాంట్‌లుసరఫరా చేస్తు న్న తాగునీటి శాంపిల్స్‌ను మంగళగిరిలోని ఐపిఎంపిహెచ్ ల్యాబ్, గుంటూరు మెడికల్ కాలేజీ ఆవరణలోని రిజనల్ పిహెచ్ లాబొరేటరి లో పరీక్షించా అందులో 21ప్లాంట్ల నుండి విక్రయించిన నీటిలో హానీకారక బ్యాక్టీరియాను గుర్తించడం జరిగిందన్నారు. సదరు ల్యాబ్‌ల రిపోర్టును నివేదిక రూపంలో ప్రభుత్వానికి పంపారని, తక్షణమే ప్రజారోగ్యానికి భంగం కలిగించే హానీకారిక బ్యాక్టిరియాలను కలిగిన నీటిని విక్రయిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లను వెంటనే సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు ఉత్తర్వుల మేరకు ఐపిడి కాలనీలోని పెరల్స్ ఎంటర్‌ప్రైజెస్, నల్లచెరువులోని నీల్‌డ్రాప్, శ్రీనివాసరావుతోట మై ఫ్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్, చరణ్ వాటర్ ప్లా ంట్ రెడ్డబజార్‌లోని కెపిరావు ప్లాంట్, అంబేడ్కర్ నగర్‌లోని జేఎస్ వాటర్ ప్లాంట్, పాత గుంటూరు బాలాజీనగర్‌లోని ఏకావారి వీధి వాటర్ ప్లాంట్, మల్లికార్జునపేటలోని గురుశ్రీ మినరల్ వాటర్‌ప్లాంట్, ఏటి అగ్రహారం లోని భాషా కూల్‌డ్రింక్, శివనాగరాజు కాలనీలోని వాసవి వాటర్ ప్లాంట్, నె హ్రునగర్‌లోని ఆర్‌కె వాటర్‌ప్లా ంట్, నగరల్లోని స్వాతి అండ్‌ఫుడ్ వాటర్‌ప్లాంట్ స్థంబాలగరువులోని ఎలైన్ ఫ్రెష్‌వాటర్, మద్దిరాల కాలనీలోని పరమేష్‌హోల్ సెల్, సంపత్‌నగర్‌లోని నరేష్‌షాప్, కొబాల్డ్‌పేట లోని ఉమర్ భాషా ఫ్లేవర్డ్ వాటర్, పలకలూరులోని ఎన్టీఆర్ సుజల ప్లాంట్, హిమని నగర్‌లోని సరస్వతి కృష్ణస్టోర్, బుడంపాడులోని స్టైన్ లెస్ స్టీల్ స్టోరేజీ ట్యాంక్, ఏటుకూరులోని మేఘన షాప్, లాల్‌పురంరోడ్డులోని 76వ సచివాలయం దగ్గరలోని ప్లాంట్లను నగర పాలక సంస్థ ప్రజారోగ్య అధికారులు సీజ్ చేశారన్నారు.

## స్వచ్ఛతకు రోజులో గంట కేటాయించండి



గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : మనందరం కలసి రోజుకు ఒక గంట సమయాన్ని సమాజం కోసం, స్వచ్ఛత కోసం కేటాయించాలని ఇదే దేశానికి మనమిచ్చే కానుక అని తూర్పు ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛహి సేవలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ పిలుపుమేరకు గుంటూరులో ఏక్ దిన్ ఏక్ గంట ఏక్‌సాత్ థీమ్‌తో స్వచ్ఛత కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సా రియా, జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు, ఇతర అధికారులు వందల సంఖ్యలో ప్రజలతో కలసి ఎమ్మెల్సీ పాల్గొన్నారు. తొలుత వీధులను శుభ్రం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని చెప్పారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాలను సెప్టెంబర్17నుంచి అక్టో బర్ 2వరకు చేపట్టినట్లు వెల్లడించారు. మనం రోడ్డుపై ఎలాంటి చెత్తాచెదారం వేయకూడదని, దీన్ని ఒక నినాదంగా తీసుకోవాలన్నారు. దేశం కోసం ప్రత్యేకంగా ఒక రోజును కేటాయించాలని సమాజ సేవకు రోజులో ఒక గంట వెచ్చించాలని కోరారు.

## మార్గదర్శకుడు కొత్తా సచ్చిదానంద మూర్తి



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు25, ప్రభాతవార్త: ప్రసిద్ధ తత్త్వవేత్త ఆచార్య కొత్తా సచ్చిదానందమూర్తి మార్గదర్శకులుగా నిలుస్తారని ఏఎన్‌యు ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు పేర్కొన్నారు. వర్సిటీలోని కొత్తా సచ్చిదానంద మూర్తి సెంటర్ ఫర్ ఆఫ్రో -ఏషియన్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో సచ్చిదానంద మూర్తి 101 జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సెంటర్ డైరెక్టర్ ఆచార్య యం.త్రిమూర్తిరావు అధ్యక్షత వహించి సచ్చిదానంద మూర్తి సేవలను కొనియాడారు. నేటి యువతకు ఆయన రోల్ మోడల్ అన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి మాట్లాడుతూ భారతీయ తాత్విక ఆలోచనలు ఆధునిక సమాజానికి మార్గదర్శకమని ఆయన పరిశోధనలు ఆఫ్రో- ఏషియన్ స్టడీస్ రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తెచ్చాయన్నారు. యువత ఆయన రచనల ద్వారా సమగ్ర మానవతా దృక్పదాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. యూజిసి వైస్ ఛైర్మన్‌గా పనిచేసిన రోజుల్లో విశ్వవిద్యాలయాల్లో విప్లవాత్మక సంస్కరణల ద్వారా విద్య, పరిశోధనల అభివృద్ధికి తోడ్పడ్డారని, ఆయన మన జిల్లా వాస్తవ్యులు కావడం మనకు గర్వకారణమన్నారు. ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ కొత్తా సచ్చిదానంద మూర్తి తాత్విక దృష్టిలో సాంస్కృతిక వైవిద్యం, సామరస్యానికి ఉన్న ప్రాధాన్యాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్, ఆచార్య సి.హెచ్.స్వరూపారాణి, ఆచార్య ఎల్.ఉదయకుమార్, ఓఎస్‌డి ఆచార్య రవికుమార్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య లింగరాజు, పిజి పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య యం.సుబ్బారావు, సిడిసి డీన్ ఆచార్య రవికుమార్, యూజిసి కోఆర్డినేటర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, సిఇ, ఏసిఇ, డిఇఇ, ఉద్యోగ సంఘం నాయకులు వై.రాధాకృష్ణ,, సిఎస్ఆర్ ప్రోగ్రాం ఆఫీసర్ యం.వి.రమణ, పూలే చైర్ ప్రోగ్రామర్ డాక్టర్ బి.కోటి యాదవ్, ఉద్యోగులు సాయిరాం, ప్రభాకర్, సుబ్బారావు, నాగేశ్వరావు, గుప్తా, రమాకాంత్, క్రాంతి, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ చైర్- యూనివర్సిటీ ఆఫ్ డెమోక్రసి మధ్య ఎంఓయు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, సెప్టెంబరు25, ప్రభాతవార్త: వర్సిటీలోని డాక్టర్ అంబేద్కర్ చైర్, కాకినాడలోని యూనివర్సిటీ ఆఫ్ డెమోక్రసి ఫౌండేషన్ (యూడిఎఫ్)ల మధ్య గురువారం అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదిరింది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జ్ రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్, యూడిఎఫ్ నుంచి చైర్మన్ డాక్టర్ జి.అబ్బయ్య, సెక్రటరి డా. ఎ.శ్రీనివాస్, మెంటార్ డా.కె.కృష్ణమోహన్‌లు ఎంఓయు పత్రాలు మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ ఈ ఎంఓయు ద్వారా సామాజిక బాధ్యతను సమాజంలోకి తీసుకెళ్ళే విధంగా రెండు సంస్థలు కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నాయన్నారు. సామాజిక అంశాలు ద్వారా విద్యార్థులను ప్రొఫెషనల్స్‌గా మార్చడమే కాకుండా వారిలో బాధ్యతను కూడా నింపి మంచి పౌరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఎంఓయు పనిచేయాలని ఆకాంక్షించారు. విలువలు, నైతికత వంటి అంశాలను ముందుకు తీసుకెళ్ళేక్రమంలో ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. యూడిఎఫ్ చైర్మన్ డాక్టర్ జి.అబ్బయ్య మాట్లాడుతూ మా సంస్థసివిల్ సొసైటీ అభ్యున్నతికి కృషి చేస్తుందన్నారు. జాతీయ, అంతర్జాతీయంగా పేరొందిన పలువురు ప్రొఫెసర్‌లు మా సంస్థకు మెంటార్‌లుగా, అబ్జర్వర్‌లుగా ఉన్నారని వివరించారు. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఏఎన్‌యు, యూడిఎఫ్‌లు సంయుక్తంగా సమాజాభివృద్ధికి బాటలు వేసేలా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య యం.సురేష్‌కుమార్, ఫూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ఆచార్య యం.త్రిమూర్తిరావు, అంబేద్కర్ చైర్ సిబ్బంది డాక్టర్ వి.శ్రీనివాస్, పరిశోధకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ లక్ష్యసాధనకు భాగస్వాములు కావాలి :ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 25, ప్రభాత వార్త : స్వచ్ఛభారత్ లక్ష్యసాధనకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. గురువారం స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా చుట్టుగుంట వాకింగ్ ట్రాక్ వద్ద ప్రజలతో మన్సిపల్ కార్మికులతో కలసి ఎమ్మెల్యే మాధవి మాస్ క్లినింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవి మీడియాతో మాట్లాడుతూ ...మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 17న మొదలై అక్టోబర్ 2వరకు ప్రతిరోజు ప్రణాళికాబద్ధంగా స్వచ్ఛ భారత్ స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంతో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ అనే ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతిఒక్కరూ కనీసం గంటసేపైనా పరిశుభ్రత కోసం కృషి చేయాలని సూచించారు. దేశ వ్యాప్తంగా పరిశుభ్రతా కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు ఎమ్మెల్యే మాధవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అడకా పద్మావతి, తుమ్మల నాగేశ్వరరావు, కామినేని చంద్ర, గాడిదపాటి కోటేశ్వరరావు, విజయలక్ష్మి, గుర్రం ప్రసాద్, పునుగుపాటి ఆంజనేయులు, ఖాశీంసైదా తదితరులు పాల్గొన్నారు.

## తాతపూడి వద్ద రోడ్డు ప్రమాదం: తిరుపతి డాక్టర్‌తో పాటు 7 సంవత్సరాల పాప మృతి

చిలకలూరిపేట, సెప్టెంబర్25, ప్రభాతవార్త: మండలంలోని జాతీయ రహదారిపై తాతపూడి వద్ద బుధవారం ఆర్ధరాత్రి దాటిన తరువాత జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరుపతికి చెందిన జనరల్ సర్జన్ డాక్టర్ కేదర వెంకటకిషోర్ (42) వారి కుమార్తె అశ్విత (7) మృతిచెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. డాక్టర్ కేదర వెంకటకిషోర్ తన భార్య డాక్టర్ అన్నాశ్వేత, కుమార్తె అశ్విత, మరో ముగ్గురు పిల్లలలో కలసి తిరుపతినుంచి గుంటూరుకు బుధవారం రాత్రి బయలుదేరారు. కాగా బుధవారం వేకువఝూమున సమయంలో తాతపూడి గ్రామం వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టిన సంఘటనలో డాక్టర్ వెంకట కిషోర్, ఆయన కుమార్తె అశ్విత సంఘటనా స్థలంలోనే మృతిచెందారు. ఈ ప్రమాదంలో కారు ముందుభాగం పూర్తిగా దెబ్బతిన్నది. కాగా కారులో ప్రయాణిస్తున్న వెంకటకిషోర్ భార్య డాక్టర్ అన్నాశ్వేత మరో







ముగ్గురు పిల్లలకు గాయాలు అయ్యాయి. ఎా ం ం ద ం ా పట్టణంలోని కందిమళ్ల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా వీరందరూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు బంధువులు. ఈ సంఘటన జరిగిన వెంటనే స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సంఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి ప్రమాద కారణాలు తెలియచేయాలని స్థానిక పోలీస్ సిబ్బందిని ప్రత్తిపాటి ఆదేశించారు.

# పల్నాడు జిల్లా వార్త



## రూ.వందలకోట్ల అక్రమాలకు పాల్పడిన జ్ఞానేశ్వరి ఫౌండేషన్‌పై ఏం చర్యలు తీసుకుంటున్నారో ప్రజలకు తెలియాలి : అసెంబ్లీలో ఎమ్మెల్యే 'ప్రత్తిపాటి'



చిలకలూరిపేట,సెప్టెంబర్25,ప్రభాతవార్త: టిడిపి ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులు నిరుపయోగంగా ఉంచారని, ఇళ్లలో చేరనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే తప్ప ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా లేదని, టిడ్కో నివాస సముదాయాల సమీపంలో స్మశానవాటిక నిర్మించాలని, ఇళ్లచుట్టూ ప్రహరీలు నిర్మించాలని మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అసెంబ్లీలో తెలియచేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో ఇళ్ల నిరుపయోగంగా ఉండటాన్ని సభద్వారా ప్రభుత్వం దృష్టికి ప్రత్తిపాటి తీసుకువెళ్లారు. ప్రజలను మోసగించిన జ్ఞానేశ్వరి ఫౌండేషన్ అక్రమాలపై తీసుకున్న చర్యలు ఏమిటో చెప్పాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు. పనులు చేయకుండానే వందలకోట్లకు బిల్లులు తీసుకొని మోసగించిన సంస్థను, సంస్థ నిర్వాహకులను ఉపేక్షిస్తే ప్రజలకు చెడు సంకేతాలు వెళతాయని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పరిధిలో సదరు సంస్థ చేపట్టిన పనులకు సంబందించిన పూర్తివాస్తవాలు ప్రజలకు తెలియచేయాల్సిన భాద్యత ప్రభుత్వంపై ఉందని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

## 'చేనేతకు చేయూతనిచ్చి మేకిన్ ఇండియాను ప్రోత్సహించండి'



చిలకలూరిపేట,సెప్టెంబర్25,ప్రభాతవార్త: రాష్ట్ర చేనేత రంగానికి ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావడంతోపాటు నేతన్న జీవితాలలో వెలుగులు నింపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, మంగళగిరి నేతన్నలకు ధీటుగా చిలకలూరిపేట నేత కార్మికులు వస్త్ర తయారీలో ముందంజలో ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. పట్టణంలోని సింగ్ మినీ ఫంక్షన్ హాల్‌లో సేవాపక్వాడ్ పక్షోత్సవాలు, చేనేత వస్త్ర విక్రయాల పేరిట బిజెపి ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను ప్రత్తిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ వస్త్ర రంగానికి ప్రపంచంలోనే గొప్ప గుర్తింపు ఉందని, ప్రతి ఒక్కరూ దేశీయ ఉత్పత్తులని ఆదరించాలని, ప్రధాని మోడీ సాకారం చేయాలనుకుంటున్న మేకిన్ ఇండియాను విజయవంతం చేయడం మనందరి భాద్యత అని ప్రత్తిపాటి తెలిపారు. దానిలో బాగంగా చేనేతకు చేయూతనిద్దామని పిలుపునిచ్చారు. యువనాయకులు లోకేష్ నియోజకవర్గం అయిన మంగళగిరి చేనేత వస్త్రాలకు పెట్టింది పేరు అని, అక్కడ పనివారికి ఏమాత్రం తీసిపోని విధంగా చిలకలూరిపేట చేనేత కార్మికులు అద్భుతమైన డిజైన్లతో నాణ్యమైన వస్త్రాలు తయారుచేశారని ప్రత్తిపాటి తెలిపారు. ఇటీవలే నియోజకవర్గంలోని నేతన్నలకు రూ 95లక్షల విలువైన మగ్గాలు, ఇతర పరికరాలు అందించడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం చేతి మగ్గాలకు 200, పవర్ హ్యాండ్‌లూమ్‌పై 500 యూనిట్లవరకు ఉచిత విద్యుత్ అందించడమే కాకుండా, రూ 5కోట్లతో త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపి చేనేత ఉత్పత్తులకు ఇటీవల 10జాతీయస్థాయి అవార్డులు లభించడం మన నేతన్నల పనితీరుకు నిదర్శనమని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పల్నాడు జిల్లా అధ్యక్షుడు ఏలూరి శశికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి వల్లూరి జయప్రకాష్, మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, బిజెపి నాయకులు కొక్కెర శ్రీనివాసరావు, గట్టా హేమకుమార్, మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి ఈశ్వర రంజిత్, టిడిపి నాయకులు పఠాన్ సమద్‌ఖాన్, మద్దుమాల రవి, పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడుతో కలసి శ్రీ శోభేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రత్తిపాటి



చిలకలూరిపేట,సెప్టెంబర్25,ప్రభాతవార్త: పశ్చిమ గోదావరి జిల్లా కోడూరి మండలం లోని, కవిటం గ్రామంలో వేంచేసియున్న శ్రీ శోభనేశ్వరస్వామివారిని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్‌తో కలసి మాజీమంత్రి, చిలకలూరిపేట శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. టిడిపి శాసనసభ్యులు పితాని సత్యనారాయణ, తెనాలి శ్రావణకుమార్, కురుగుండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ దుర్మార్గపాలనకు బలైన వారికి డిజిటల్ బుక్‌లో ఎందుకు స్థానం లేదో ఆయనే చెప్పాలి : ప్రత్తిపాటి



చిలకలూరిపేట,సెప్టెంబర్25,ప్రభాతవార్త: ముఖ్యమంత్రిగా ప్రజలిచ్చిన ఐదేళ్ల కాలాన్ని దుర్వినియోగం చేసిన జగన్‌రెడ్డి, రాష్ట్రాన్ని, ప్రజలను గాలికి వదిలేసి స్వప్రయోజనాలే లక్ష్యంగా విధ్వంసకర పాలన సాగించాడని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన అవినీతి అక్రమాలను ప్రశ్నించిన పాపానికి వేలమంది దళితులు, బీసీలు, మైనారిటీలను పొట్టన పెట్టుకున్నాడని ప్రత్తిపాటి విమర్శించారు. ఇప్పుడు తనను గెలిపించిన పులివెందుల ప్రజల బాగోగులు పట్టించుకోకుండా డిజిటల్ బుక్కులు, యాప్‌లు, పిటీషన్ల పేరుతో ప్యాలెస్‌లో కాలక్షేపం చేస్తున్నాడని ప్రత్తిపాటి అన్నారు. తాను ఆవిష్కరించిన డిజిటల్ బుక్‌ద్వారా జగన్ ఏం సందేశం ఇస్తున్నాడో ఎవరికి సినిమా చూపిస్తాడో సమాధానం చెప్పాలన్నారు. రాజ్యాంగానికి లోబడి, సమర్థవంతంగా విధినిర్వహణ చేస్తున్న అధికారులను, తప్పుచేసినవారికి సమగ్ర విచారణతో న్యాయబద్ధంగా శిక్షిస్తున్న ప్రభుత్వాన్నినా, పరోక్షంగా ప్రభుత్వ వ్యవస్థలపై బెదిరింపులకు పాల్పడుతున్నందుకు న్యాయస్థానాలు జగన్‌పై సుమోటోగా చర్యలు తీసుకోవాలన్నారు. అసెంబ్లీకి వెళ్లి ప్రజాసమస్యలపై మాట్లాడే ధైర్యం లేని జగన్ పారదర్శకంగా పనిచేస్తున్న వ్యవస్థలను బ్లాక్ మెయిల్ చేయడం చట్టరీత్యా న్యాయమేనని ప్రత్తిపాటి తెలిపారు డిజిటల్ బుక్‌లో తన దుర్మార్గపాలనకు బలైన దళితులు, మైనారిటీలు, బీసీలకు ఎందుకు స్థానం లేదో జగన్ చెప్పాలన్నారు. డాక్టర్ సుధాకర్ మొదలు కోడికత్తి శీను, డ్రైవర్ సుబ్రహ్మణ్యం, అనితారాణి, డి విక్రం, వరప్రసాద్, అబ్దుల్‌సలాం, హజీరా, చిన్నారి నిజ్జలను బలితీసుకున్న వివరాలను ఏ బుక్‌లో భద్రపరిచారో జగన్ ప్రజలకు చెప్పాలన్నారు. ఆక్వారైతే ఇబ్బందిగా తను అమ్మించిన విషపూరిత మద్యం, కల్తీసారాకు బలైనవారు, కరోనా సమయంలో ఆక్సిజన్ దొరకక మరణించిన వేలమంది వివరాలు ఏ బుక్‌లో ఉన్నాయో జగన్ చెప్పాలన్నారు. అంకెలలో లెక్కించలేని స్థాయిలో ఐదేళ్లపాటు సాగించిన తన దోపిడీ లెక్కలను జగన్ డిజిటల్ బుక్‌లో చేరిస్తే ప్రజలు సంతోషిస్తారని అన్నారు. ఐదేళ్లపాటు తాను సాగించిన అరాచక పాలనతో విసిగిపోయిన ప్రజలు గత ఎన్నికలలో జగన్‌కు ఆయన పార్టీకి త్రీడీలో సూపర్‌హిట్ సినిమా చూపించి 11స్థానాలతో సముచిత గౌరవించిన విషయం జగన్ మర్చిపోతే ఏలా అని ప్రత్తిపాటి ప్రశ్నించారు.

## చలమయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి



చిలకలూరిపేట,సెప్టెంబర్25,ప్రభాతవార్త: తిరుమల తిరుపతి దేవస్థానం అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి తండ్రి చిరుమామిళ్ల చలమయ్య భౌతికకాయానికి మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు నివాళులు అర్పించారు. గురువారం చిరుమామిళ్ల చలమయ్య స్వగ్రామమైన బెల్లంకొండ వారిపాలెం గ్రామానికి వెళ్లి ఆయన పార్థీవ దేహానికి అంజలి ఘటించి నివాళులు అర్పించారు అనంతరం వారి కుమారులైన వెంకయ్య చౌదరిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటితో పాటు టిడిపి ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, రామక్రిష్ణ, జూలకంటి బ్రహ్మానందరెడ్డి, భాష్యం ప్రవీణ్, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం, టిడిపి నాయకులు కందుల రమణ, గంగా శ్రీనివాసరావు, గట్టినేని రమేష్, తూబాటి శ్రీహరి, అడుసుమల్లి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో శరన్నవరాత్రి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట,సెప్టెంబర్25,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ గంగా పార్వతి సమేత ఉమామహేశ్వర స్వామివారి దేవస్థానం నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ప్రతిరోజు సాయంత్రం అమ్మవారికి ప్రత్యేక పూజలు, విశేష అలంకారణలు, దేవస్థానానికి నాలుగు దిశలలో ఉన్న మాడవీధులలో ప్రతిరోజు అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి శరత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కాగా ఈ మహోత్సవాలలో భాగంగా శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ దంపతులు గురువారం ప్రత్యేక పూజలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు గైకొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్‌ను దసరా ఉత్సవ కమిటీ సభ్యులు వారణాసి శరత్‌కుమార్, మిరియాల లక్ష్మీనారాయణ,లక్కారెడ్డి, నాగేశ్వరరావు, ఏకా మారుతీలు సత్కరించారు.

## కాత్యాయని దేవిగా అమ్మవారు దర్శనం



యడ్లపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం నాలుగో రోజు అమ్మవారు కాత్యాయని దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారు నాలుగు భుజాలతో ఖడ్గం, పద్మం ధరించి, వరద అభయ హస్తాలతో సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిరు. కాత్యాయని దేవి దివ్య తేజస్సుతో బంగారు వర్ణంలో మెరిసిపోతూ భక్తులకు ఆశీర్వదిస్తారు. మండల పరిధిలోని అన్ని దేవాలయాలలో భక్తులు భారీగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యంగా రవ్వకేసరి, పరమాణ్ణం సమర్పించారు. విద్యుత్ దీపాలతో దేవాలయాలు సుందర మనోహరంగా తీర్చి దిద్దారు.

## శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : పురపాలక సంఘ పరిధిలో గురువారం నిర్వహించిన శ్రమదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పాల్గొన్నారు. కార్యక్రమానికి కమిషనర్ జశ్వంత్‌రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా ఈ నెల 17వతేదీ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత హి కార్యక్రమం జరుగుతుందన్నారు. దీన్ దయాళ్ జయంతి సందర్భంగా స్థానిక మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నుండి మల్లమ్మసెంటర్ వరకు శ్రమదాన కార్యక్రమం జరిగిందన్నారు. పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. తోపుడుబండ్లు, టీ షాపులు, టిఫెన్ సెంటర్ల నిర్వాహకులు రెండు బుట్టల విధానాన్ని పాటించాలన్నారు. ప్రజలకు అవగాహన మరింత పెంచాలని అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు పెట్టుబడి సహాయంగా రుణాలు ఇవ్వండి : డిపవో జగ్గారావు



నరసరావుపేట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో రైతులకు పెట్టుబడి సహాయంగా రుణాలను బ్యాంకర్లు పెద్ద మనస్సుతో అందించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఎం.జగ్గారావు కోరారు. మండలంలోని రావిపాడు గ్రామంలో యూనియన్ బ్యాంక్‌కు గురువారం ఆయన వెళ్ళి అధికారులతో మాట్లాడారు. రైతులకు జెజిఎల్ గ్రూప్ సభ్యులకు రుణాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏడిఏ కె.వి.శ్రీనివాసరావు, ఏవో శాంతి, అధికారులు బ్రహ్మయ్య, సహాయకులు సుభాని ఉన్నారు.

**రైతు సేవా కేంద్రాన్ని సందర్శించిన అధికారులు...**

మండలంలోని యల్లమంద రైతు సేవా కేంద్రాన్ని గురువారం జిల్లా వ్యవసాయ అధికారి ఎం.జగ్గారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రోన్‌లను తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. రైతులు ఎప్పటికప్పుడు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పట్టణ శివారుల్లో ఇష్టానుసారంగా వ్యర్థాలను పడవేస్తే చర్యలు : కమిషనర్



నరసరావుపేట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : పట్టణ శివారుల్లో ఇష్టానుసారంగా వ్యర్థాలను పడవేయవద్దని మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు హెచ్చరించారు. గురువారం శివారు ప్రాంతాలైన వినుకొండ రోడ్డు, గుంటూరు రోడ్డు, రావిపాడు రోడ్డులలో ప్రణాళికా విభాగం అధికారులు, శానిటేషన్ సిబ్బందితో కలిసి కమిషనర్ పర్యటించారు. రోడ్డుకు రెండు వైపులా చెత్తాచెదారం భారీగా పేరుకుపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యదర్శి, శానిటేషన్ అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. తక్షణమే ఆ వ్యర్థాలను డంపింగ్‌యార్డుకు తరలించాలన్నారు. తిరిగి ఆ ప్రాంతంలో వ్యర్థాలు వేయకుండా పర్యావరణ కార్యదర్శులు, శానిటేషన్ మేస్త్రీలు చర్యలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు.

## ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే



నరసరావుపేట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ఎం.ఎస్.సుధీర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులుగా కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కొత్త ఆశలు, కలలతో విద్యార్థులు డిగ్రీ జీవితాన్ని మొదలుపెట్టారని తెలిపారు. చదువుతో పాటు విలువలను నేర్చుకోవాలన్నారు. కృషి, పట్టుదలతోనే విజయం వస్తుందన్నారు. విద్యార్థుల ప్రగతికి అవసరమైన మౌలిక వసతులను కళాశాలలో ఏర్పాటు చేశామని తెలిపారు. క్రీడా పోటీలలో విజేతలకు ఈ సందర్భంగా కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తాలు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బత్తుల మురళీ, అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాససాయి తదితరులు పాల్గొన్నారు.


## హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే బాల బాలికలకు ప్రోత్సాహం

నకరికల్లు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : జవహర్‌లాల్ నెహ్రూ హాకీ టోర్నమెంట్ సొసైటీ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని శివాజీ స్టేడియంలో హాకీ పోటీలు జరుగుతున్నట్లు జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి గురువారం తెలియజేశారు. జాతీయ ఆట హాకీని దేశంలోనే అట్టడుగు స్థాయి నుండి ప్రోత్సహించేందుకు అండర్-15 బాలురకు, అండర్-17 బాల బాలికలకు, అక్టోబర్ 8 నుండి 18 వరకు 42వ నెహ్రూ సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామన్నారు. హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే క్రీడాకారులు, క్రీడా సంఘాలు వెబ్‌సైట్‌ను సందర్శించి వివరాలు తెలుసుకోవాలని సూచించారు.

## స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025 పోటీలలో పాల్గొనేందుకు అర్హత సాధించిన ఎన్ఈసి విద్యార్థులు

రొంపిచర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : నరసరావుపేటలో స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025కు సంబంధించి జరిగే పోటీలలో పాల్గొనేందుకు ఎన్ఈసి విద్యార్థులు అర్హత సాధించారు. ఈ నెల 18 నుండి 20 వరకు కళాశాలలో పోటీలు జరిగాయి. ఛైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ జాతీయస్థాయిలో వివిధ కళాశాలలతో తమ విద్యార్థులు పోటీపడి విజేతలుగా నిలవాలన్నారు. వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్, సివిల్ మొదలైన శాఖల నుండి 105 జట్లు 630 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనడం జరిగిందన్నారు. కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ మాట్లాడుతూ మూడు రోజుల పోటీలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి రహదారులు, ఆరోగ్యం, వ్యవసాయం, మహిళా రక్షణ, ఇస్రో తదితర అంశాలపై పోటీలు జరిగినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, అధ్యాపకులు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యార్థులకు బహుమతులు



రొంపిచర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : యూనివర్శిటీ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో కృష్ణవేణి డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ చూపి బహుమతులు గెలుచుకున్నారు. అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ పోటీల వివరాలను ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు. చదువుతో పాటు క్రీడల్లో తమ విద్యార్థులు రాణించే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. యూనివర్శిటీ క్రీడా ప్రాంగణంలో ఈ నెల 23,24 తేదీలలో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఆ పోటీలలో తమ కళాశాల జట్టుకు బ్రాంజ్ మెడల్ లభించడం సంతోషంగా ఉందన్నారు. జట్టులోని కె.నాగసుభాష్‌రెడ్డి, విజయ్‌కుమార్‌లు మంచి ప్రతిభతో యూనివర్శిటీ పురుషుల కబడ్డీ జట్టుకు ఎంపికయ్యారన్నారు. అక్టోబర్ 4 నుండి 8 వరకు కర్ణాటకలో నిర్వహించే సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ కబడ్డీ పోటీలలో తమ విద్యార్థులు పాల్గొంటారని ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు.

## నిరుద్యోగుల కలలను నిజం చేసిన 'కూటమి' ప్రభుత్వం : కొమ్మాలపాటి



నకరికల్లు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : నిరుద్యోగుల కలలను కూటమి ప్రభుత్వం నిజం చేసిందని టిడిపి జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మెగా డిఎస్సీతో ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపారన్నారు. గురువారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం యువతను వంచించిందని విమర్శించారు. పిఆర్‌సి అమలుపై ప్రశ్నిస్తున్నారనే కోపంతో ఎన్నికల విధుల నుండి వారిని తప్పించే కుట్ర చేశారన్నారు. విద్యాశాఖామంత్రి నారా లోకేష్ పట్టుదలతో పక్కా ప్రణాళికతో డిఎస్సీ ప్రక్రియను పూర్తి చేశారన్నారు. విద్యారంగంలో నూతన సంస్కరణలు తీసుకువచ్చి జాతీయస్థాయిలో అగ్రభాగాన రాష్ట్రాన్ని నారా లోకేష్ నిలిపారని కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు.

## ఏపీ అసెంబ్లీ అనుబంధ భవనాన్ని ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు



వినుకొండ, సెప్టెంబర్25 ,ప్రభాత వార్త: అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో విప్‌ల కోసం రూ.3.57 కోట్లతో నూతనంగా నిర్మించిన శాసనసభ అనుబంధ భవనాన్ని శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురు వారం ప్రారంభించారు. కాగా స్పీకర్ అయ్యన్నపాత్రడు,మంత్రులు నారాయణ,పయ్యావుల కేశవ్,ఎమ్మెల్యేల సమక్షంలో ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తనకు కేటాయించిన ఛాంబర్‌లోకి ప్రవేశించారు.

## కూటమి ప్రభుత్వంలో పీఏసీఎస్‌లు బలోపేతం: డీసీసీబీ ఛైర్మన్ 'మక్కెన'



వినుకొండ,సెప్టెంబర్25,ప్రభాతవార్త: పొన్నూరు నియోజకవర్గం పెదకాకాని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా మాకిరెడ్డి జయరామిరెడ్డి ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. మక్కెన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో పీఏసీఎస్‌లు సక్రమంగా పని చేయలేదని రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని పీఏసీఎస్‌లు సమర్థవంతంగా పని చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు.

## గ్రామాల్లో శ్రమదాన కార్యక్రమాలు



నూజెండ్ల,సెప్టెంబర్25,ప్రభాతవార్త:మండలంలోని ఉప్పలపాడు, నూజెండ్ల, జడ్డావారిపాలెం, చెరుకుపాలెం గ్రామాల్లో స్వచ్ఛతాహి సేవా లో భాగంగా శ్రమదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడివో ఉమాదేవి గురువారం తెలిపారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లోని చెత్త,చెదారాన్ని తొలగించి మొక్కలు నాటారు. పలువురు పారిశుధ్య కార్మికులను పూలమాలలు,శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడివో సత్యనారాయణ,నూజెండ్ల సొసైటీ ఛైర్మన్ బచ్చు అంజిరెడ్డి,కార్యదర్శులు రవీంద్ర,రామకృష్ణ,నాగూర్,స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య, సూరిబాబు,బ్రహ్మయ్య, రామయ్య,రొడ్డా వీరాంజనేయరెడ్డి,భాస్కర్‌రెడ్డి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న దేవీశరన్నవరాత్రుల ప్రత్యేకాలంకరణలు



వినుకొండ,సెప్టెంబర్25, ప్రభాత వార్త: పట్టణంలోని బోసుబొమ్మ సెంటర్ వద్ద గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం నాల్గవ రోజు అమ్మ వారు కన్యకాపరమేశ్వరిగా భక్తులకు దర్శనమించారు. అమ్మవారికి సహజసిద్ధ మైన బత్తాయి పండ్లతో ప్రత్యేక అలంకరణ చేశారు. బాలికలచే ప్రత్యేక భరతనాట్యం, కళ్యాణ మండపం ఆవరణలో మహిళలతో కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పది రోజుల పాటు జరిగే అమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక అలంకరణలు,కుంకుమార్చనలు,పూజా కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు బొన్నలగడ్డ బాబ్జి,గౌరవ అధ్యక్షులు తాతా వెంకట సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ల అమర్నాధ్, రెడ్డినగేష్‌బాబు,కోశాధికారి పెండ్యాల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**నూజెండ్లలో..** మండలంలోని రవ్వారం గ్రామ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర జగన్మాత పీఠంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమించారు. భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రధానాచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు,పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## క్రిమిసంహారం లేని అహారం అరోగ్యానికి మంచిది : ఎంపీడివో



యడ్లపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : మంచి అరోగ్య కొరకు ప్రతి ఒక్కరూ విధిగా పెరటి మొక్కల పెంపకం పెంచుకోవాలని, క్రిమి సంహారం లేని అహారం అరోగ్యానికి మంచిదని ఎంపీడివో వి హేమలతాదేవి పేర్కొన్నారు. మండల కేంద్రం యడ్లపాడు గ్రామంలో పోషణ మాసోత్సవాలలో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు నాదెండ్ల పరిధిలో యడ్లపాడులో నిర్వహించిన కార్యక్రమంలో అమె పాల్గొని ప్రసంగించారు. అనంతరం సిడిపిఒ జి శాంతకుమారి మాట్లాడుతూ పిల్లల అరోగ్యమునకు తీసుకోవాల్సిన పోషకాహారాల గురించి వాటి విలువల గురించి వివరించారు. కార్యక్రమంలో పిల్లలకు అన్నప్రాసన గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో ప్రతిజ్ఞ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్ట్ కో అర్డినేటర్ వెంకయ్య, పిఎస్ శశికళ, సూపర్ వైజర్ కె వెంకటరమణ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అదుపుతప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు



యడ్లపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని జాతీయ రహదారి వంకాయలపాడు గ్రామం వద్ద కారు అదుపు తప్పి ద్విచక్రవాహనాన్ని ఢీకున్న సంఘటన గురువారం చోటు చేసు కుంది. సంఘటనకు సంబంధించి స్థానికులు తెలుపుతున్న వివరాల ప్రకారం గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెం గ్రామానికి చెందిన కొర్రపాటి కోటేశ్వరరావు చిలకలూరిపేట నుండి ఇంటికి వెళుతున్న సమయంలో వెనుక నుండి వస్తున్న కారు టైర్ పంచర్ అయ్యి ముందు వెళుతున్న వాహనాన్ని ఢీకొనటం జరిగిందని, కోటేశ్వరరావుకు గాయాలు అవ్వగా వెంటనే హైవే అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించటం జరిగిందన్నారు.

## సొలసలో వైద్య శిబిరం: 69మందికి వైద్య పరీక్షలు



యడ్లపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : మండల పరిధిలోని సొలస గ్రామంలో గురువారం నిర్వహించిన స్వస్థ నారీ శక్తింతమైన కుటుంబ అభియాన్ కార్యక్రమంలో నిర్వహించిన వైద్య శిబిరంలో మొత్తం 69మంది స్త్రీలకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించటం జరిగిందని వైద్యాధికారి భరద్వాజ్ తెలిపారు. పరీక్షలు నిర్వహించి మందులు అందజేయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక వైద్యశాల సిబ్బంది, స్థానిక వైద్య సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## లూథరన్ పాఠశాల మూసివేతకు ఉత్తర్వులు జారీ

యడ్లపాడు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : యడ్లపాడు గ్రామంలోని చరిత్ర కలిగిన లూథరన్ ఎయిడెడ్ ఉన్నత పాఠశాల మూసివేతకు ఉత్తర్వులు జారీ అయ్యాయని డిప్యూటి డిఇవో ఎస్ఎం సుభాని తెలిపారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను పాఠశాలలో మరియు పాఠశాలకు సంబంధించి కమిటికి అందజేయటం జరిగిందని, ఇందులో భాగంగా పాఠశాల రికార్డులు అందజేయాలని, పాఠశాలలో విధులు నిర్వహించుతున్న ఎయిడెడ్ సిబ్బందిని ప్రత్యామ్నాయం చూపాలని విద్యాశాఖ అర్జెడీ అందించిన ఉత్తర్వులలో పేర్కొన బడ్డాయని తెలిపారు. అడ్మిషన్ స్థిరమైన క్షీణత, తగినంత మౌళిక సదుపాయాలు మరియు బోధనా సిబ్బంది లేకపోవడం చెల్లుబాటు అయ్యే గుర్తింపు లేకపోవడం, షోకాజ్ నోటీసు మరియు తనిఖీలు నిర్వహించడం, 2025/26 విద్యా సంవత్సరానికి గుర్తింపు కోసం పునరుద్దర ప్రతిపాదనలు సమర్పిండంలో పాఠశాల విఫలమైందని, గత మూడు సంవత్సరాలుగా అడ్మిషన్లలో స్థిరమైన క్షీణతను చూపించదని, ఇటువంటి అనేక సమస్యల కారణంగా మూసివేత ఉత్తర్వులు వెలుబడ్డాయని తెలిపారు.

## దేవాలయంలో తహశీల్దారు దంపతులకు సత్కారం

కారంపూడి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: కారంపూడి పట్టణంలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో గురువారం తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ దంపతులు ప్రత్యేక దర్శనం



చేసుకున్నారు. లలితా త్రిపుర సుందరీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారిని తహశీల్దారు దంపతులు పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికి వేదపండితుల ఆశీర్వచనాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## దేవుడి సొమ్మును దోచుకున్న వైకాపా నేతలు: ఎమ్మెల్సీ 'ఆలపాటి'




తెనాలి టౌన్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త): తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి భక్తులు సమర్పించిన హుండీలోని కానుకలను కూడా వదలకుండా కొందరు వైసిపి పార్టీకి చెందిన నాయకులు దోచుకున్నారని, శాసన మండల సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ వ్యాఖ్యానించారు. తిరుమలలో మహాపాపం అనే పేరుతో ముద్రించిన కరపత్రాలను,గురువారం పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేవుడు సొమ్ము కాజేసినందుకే ప్రజలు వైసీపీ ని 11 సీట్లకే పరిమితం చేశారని, తప్పు చేసి కూడా బెదిరింపు ధోరణిలో మాట్లాడటం వారికే చెల్లిందన్నారు. పరకామణిలో కానుకల సొమ్మును కాజేయటం, అంతటి పాపం ఇంకొకటి లేదన్నారు. ఆపాపం వారిని వెంటాడుతుందని భవిష్యత్తులో వారికి ఆదేవుడే తగిన గుణపాఠం చెపుతాడని, ప్రజలు అంతా గమనిస్తున్నారని, ఇప్పటికైనా వారు చేసిన తప్పు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి ఖుద్దూస్, కౌన్సిలర్లు పసుపులేటి త్రిమూర్తి, దేసు యుగంధర్, పలువురు పార్టీ సీనియర్ నాయకులు తెలుగు మహిళలు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అసంపూర్తి మునిసిపల్ భవనంపై దృష్టిపెట్టండి: ఆలపాటి

తెనాలి టౌన్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త): పట్టణంలో పురపాలకసంఘ భవనం వెనుక అసంపూర్తిగా, నిరూపయోగంగా ఉన్న మున్సిపల్ భవనాన్ని, పూర్తి చేసి వాడుకలోకి తేవాలని మున్సిపల్ ఇంచార్జి కమీషనర్ పి.శ్రీకాంత్ కి వినతిపత్రం అందించిన శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్.



గత తెలుగుదేశం ప్రభుత్వంలో నిర్మించిన ఈభవనం నేటికీ పూర్తి చేయలేదని, అసంపూర్తి గా ఉన్న భవనంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉండటం, భవనంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారన్న ఘటనపై ఇంచార్జి కమీషనర్ శ్రీకాంత్ ను ప్రశ్నించారు. జిల్లాలో డయేరియా, కలరా కేసులు నమోదవుతుంటే, మున్సిపల్ కార్యాలయానికి. కూతవేటు దూరంలో ఉన్న భవనం వద్ద ఇలాంటి పరిస్థితి ఏంటన్నారు. వెంటనే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎండి. ఖుద్దుస్, జొన్నాదుల మహేష్, పసుపులేటి త్రిమూర్తి, దేసు యుగంధర్, వసంతం అశోక్, మల్లవరపు విజయ్, తెలుగుమహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాత్యాయనీదేవిగా దుర్గామాత దర్శనం



తెనాలి టౌన్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త): దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, మూడోరోజు అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని పలు ఆలయాల్లోని అమ్మవారికి గురువారం విశేషంగా అలంకరణ చేశారు. శ్రీ కాత్యాయనీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వగా, ఉదయం నుండి విశేష పూజలు నిర్వహించారు. పట్టణంలోని పలు ప్రాంతాల నుండి భక్తులు ఆలయాలకు విచ్చేసి, అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకుని, కానుకలు సమర్పించారు. పట్టణంలోని అష్టలక్ష్మి అమ్మవారి దేవాలయం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం, శివాజీ చౌక్ ప్రాంతంలోని శ్రీ కాళికామాత దేవస్థానం, అలాగే దేవిచౌక్ ప్రాంతంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి అమ్మవారి దేవస్థానం, ఇంకా పలు దేవాలయాల్లోని అమ్మవారి ఆలయాల్లో, అమ్మవారి దివ్యశోభ, భక్తుల కోలాహలం, ఆలయ ఏర్పాట్లు దసరా ఉత్సవాల వైభవాన్ని చాటి చెబుతున్నాయి. ఈ ఆధ్యాత్మిక వాతావరణం భక్తుల రద్దీని, ఏర్పాట్ల తీరును, ప్రతిబింబిస్తూ తయారుచేసిన ప్రత్యేక అలంకరణలు భక్తులను అలరించాయి.

## టిడ్కో గృహసముదాయాల వద్ద శ్రమదానం

తెనాలి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త):పట్టణ శివారు జగ్గడిగుంటపాలెం వద్ద గల టిడ్కో గృహ సముదాయంలో, గురువారం స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట శ్రమదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్




తాడిబోయిన రాధిక, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మొవ్వ యేసుబాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి శ్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడ్కో గృహ సముదాయంలో జరిగిన ఈ శ్రమదాన కార్యక్రమంలో చైర్ పర్సన్, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది టిడ్కో గృహ సముదాయ లబ్ధిదారులు పాల్గొని రోడ్లను ఊడ్చి, రోడ్ల వెంబడి ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక మాట్లాడుతూ, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమం భాగంగా ప్రభుత్వ ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా గురువారం టిడ్కో గృహ సముదాయంలో ప్రత్యేక పారిశుద్ధ పనులు నిర్వహించుటతో పాటు శ్రమదాన కార్యక్రమాలు చేసినట్లు తెలిపారు. అందరూ పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు గుమ్మడి ప్రసాద్, టీవీఎస్ ప్రసాద్ ఎ.అనుపమ సచివాలయ సిబ్బంది పారిశుద్ధ సిబ్బంది నగర దీపికలు, పాల్గొన్నారు. స్వచ్ఛత ఈ సేవ ర్యాలీ నిర్వహించారు.

## నిరుద్యోగుల కోసం జాబ్ మేళా



తెనాలి టౌన్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త): జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27, శనివారం పట్టణంలోని వీఎస్ఆర్!!ఎన్వీఆర్ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి సంజీవరావు తెలిపారు. ఈ జాబ్ మేళాకు వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని, అభ్యర్థులు 1835సంవత్సరాల మధ్య ఉండి, 10వ తరగతి, ఐటిఐ, డిగ్రీ, డిప్లొమా, అర్హత కల్గి వుండాలన్నారు. కావున నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు


## భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు

పొన్నూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: పట్టణంలోని సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో జరుగుతున్న శ్రీ షిరిడి సాయిబాబా 107వ పుణ్యతిథి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. కుంకుమార్చనల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని



మొక్కులు తీర్చుకొంటున్నారు. శ్రీ స్వామివారికి ఉదయాన్నే వివిధ రకాల అభిషేకాలు నిర్వహించిన అనంతరం ప్రత్యేకంగా అలంకరించి అష్టోత్తర సహస్రనామార్చనలు, విశేషార్చనలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ పూజలు చేశారు. ముందుగా పేర్లు నమోదు చేసుకున్న భక్తుల పేరున గోత్రనామార్చనలు జరిగాయి. చపాతీలు, గుగ్గిళ్ళు, కథలీఫలాలు, నారికేళాలు భక్తులు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శ్రీ షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ సత్రాజు మదుసూధనరావు పర్యవేక్షణలో సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## శుద్ధమైన జలాన్ని అందించాలి: కమిషనర్




పొన్నూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: పట్టణంలోని ప్రజలకు శుద్ధమైన జలాన్ని అందించాలని పురపాలనశాఖ ప్రాంతీయ కమిషనర్ సూర్యదేవర హరికృష్ణ ఆదేశించారు. నిడుబ్రోలులోని వందెకరాల చెరువును, అక్కడ నుండి నీటిని సరఫరా చేస్తున్న విధానాన్ని ఆయన గురువారం పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్లాంట్లను పరిశీలించారు. క్లోరినేషన్ సక్రమంగా కలుపుతున్నారా..?లేదా..?అనే విషయాలను పరిశీలించారు. మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు, మునిసిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ వెంకయ్య చౌదరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు తదితరులున్నారు.

## తిరుమల దేవదేవునికి 'సంగం' నెయ్యి సరఫరాకు శ్రీకారం

### –ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

పొన్నూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ప్రసాదాల తయారీకి సంగం డెయిరీ నెంచి నెయ్యి సరఫరా చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే, సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



చేబ్రోలు మండలం, వడ్లమూడి సంగం డెయిరీ నుంచి గురువారం నెయ్యి ట్యాంకర్‌కు జెండా ఊపి సరఫరాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ రైతుల కోసం ఏర్పడి సంగం డెయిరీ సుమారు ఐదు దశాబ్దాల ప్రస్థానంలో కలియుగదైవం శ్రీ వేంకటేశ్వరుని ప్రసాదాల తయారీకి శాస్త్రీయ పద్ధతిలో శుద్ధి చేసిన సంగం డెయిరీ నెయ్యిని పంపించే మహత్తరమైన అవకాశం సంగం డెయిరీకి లభించడం శుభపరిణామమన్నారు. జిల్లా రైతులు, ప్రజల ఆత్మగౌరవంగా ఉన్న సంగం డెయిరీ, దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద డెయిరీగా అభివృద్ధి చెందడమే కాక దక్షిణ భారతదేశ మోస్ట్ ట్రస్టెడ్ డెయిరీగా అవార్డులు సాధించి నేడు యావత్తు ప్రపంచ వ్యాప్తంగా భక్తులున్న శ్రీవారి ప్రసాదంలో సంగం నెయ్యి ఉపయోగించే అరుదైన అవకాశాన్ని పొందడం ఆనందమైన అంశమని ఛైర్మన్ ధూళిపాళ్ళ అన్నారు. తొలివిడతగా నెయ్యిని శ్రీవారి పాదాల చెంతకు పంపేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించి నెయ్యి వాహనాన్ని ఛైర్మన్ ధూళిపాళ్ళ జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ ఉద్యోగులు, కార్మికులు, కమిటి సభ్యులున్నారు.

## ఘనంగా దీనదయాళ్ జయంతి

పొన్నూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కార్యాలయంలో జనసంఘ్ వ్యవస్థాపకులు, ఏక ఆత్మతా మానవతా సిద్ధాంత రూపకర్త, పేదల కోసం అంత్యోదయ పథకాలకు స్ఫూర్తి ప్రదాత పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 109వ జయంతి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరిగాయి. వడ్రాణం ఉదయ్‌చంద్రరావు, కలపాల శ్రీనివాసరావు, తోటజనార్ధనరావు, ఆకాష్, పాపన మధు, గోపిశెట్టి శ్రీనివాస్, క్రాంతి, పి.కృష్ణ,=పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## 'జలవనరులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిదీ'

బాపట్ల, సెప్టెంబర్25, ప్రభాతవార్త: జల వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని గ్రామీణ అభివృద్ధి కేంద్ర మంత్రిత్వ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలుపై కేంద్ర మంత్రి ఢిల్లీ నుంచి అన్ని రాష్ట్రాల కలెక్టర్లతో వీక్షణ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణ అభివృద్ధి కేంద్ర మంత్రిత్వ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ జల వనరులను అన్ని ప్రాంతాలలో పరిరక్షించుకోవడానికి



జల సంచి జాన్ భాగే దారి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతుందన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంగా జల శక్తి అభియాన్ అమలు జరుగుతోందన్నారు. అమృత్ సరోవర్ లక్ష్యాలను చేరుకోవాలన్నారు. జల సురక్ష, జల శక్తి మంత్రాలయ పేరుతో చేపడుతున్న కార్యక్రమాలన్ని ప్రజా ప్రయోజనం కొరకేనన్నారు. ప్రజల కొరకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## 'సూపర్-6'ను సమర్థవంతంగా అమలు చేయాలి: కలెక్టర్

బాపట్ల, సెప్టెంబర్25, ప్రభాతవార్త: జిల్లాలో సూపర్ సిక్స్ పథకాలు సమర్థ వంతంగా అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లో సూపర్ సిక్స్ ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ అధికారులతో గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల ను పారదర్శకంగా ప్రజలకు చెరువు చేయడానికి



అధికారులు కృషి చేయాలని అన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ, ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకాలను అర్హులందరికీ అందించాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకం క్రింద రైతులకు ప్రయోజనం కల్పించే విధంగా రెవెన్యూ అధికారులు వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం క్రింద అర్హులకు లబ్ధి చేకూర్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులుచర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో స్త్రీ శక్తి పథకం క్రింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని, ఆర్టీసీ డిపోలలో ప్రయాణికు లకు ఇబ్బంది కలుగకుండా మరుగుదొడ్ల నిర్మించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. తల్లికి వందనం కార్యక్రమం క్రింద అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించ దానికి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులనుఅదేశించారు డిఆర్డిఏ ప్రాజెక్ట డైరెక్టర్ లవన్న, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతు ల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## మీ జీవితాల్ని మార్చేసేది శ్రీశక్తి వర్క్‌షాప్



తెనాలి టౌన్, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త) : ప్రతి మనిషికి ఒక కళ ఉంటుంది దాన్ని నెరవేర్చుకోవాలని తపన ఉంటుందని అలాంటి అవకాశం మీ ముందుకు వచ్చిందని అది శ్రీ శక్తి వర్క్‌షాప్ ప్రాజెక్ట ద్వారా మీ కలలను నెరవేర్చుకోవాలని నిర్వాహకురాలు డి.శైలజ తెలిపారు. ఈనెల 27వ తారీఖున కొలకలూరు అనుమర్లపూడి డొంకరోడ్డు గల హిమగిరి ఫంక్షన్ హాల్ నందు శనివారం ఉదయం 10గంటల నుండి ఒంటి గంట వరకు మీ జీవితాన్ని కొత్త పునాదులకై ఏర్పాటు చేయటం జరుగుతుందని ఫౌండర్ అండ్ సీ.ఈ.ఓ.ఏ.జి.ఎఫ్.ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎడ్యుకేషనల్ అండ్ అన్ స్టాపబుల్ ఉమెన్ డి.శైలజ గురువారం తెలిపారు.

## కాలువల నిర్మాణం చేపట్టాలి



కొల్లిపర, సెప్టెంబర్ 24 (ప్రభాతవార్త) : మండలంలోని గుదిబండి వారిపాలెం హౌసింగ్ కాలనీలో అంతర్గత రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణం చేపట్టాలని కోరుతూ కాలనీ వాసులు గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో వి.విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇళ్ళ స్థలం ఇంటి నిర్మాణానికి సహాయం చేసిందని సంతోషపడాలో వసతులు లేక అవస్థలు పడుతూ విచార పడాలో అయోమయంలో ఉన్నామని పేర్కొన్నారు. అంతర్గత రోడ్లు లేకపోవడం వల్ల వర్షాకాలంలో బురదతో నడక నరకప్రాయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీ కార్యదర్శి గడ్డి నిర్మూలించే పని పోయిన చోట లైట్లు వేయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యను పై అధికారులు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తానని విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, దర్గారెహనా, పద్మ, యశోద, షేక్ బాషా, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతి



కొల్లిపర, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త) : పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ జయంతిని పురస్కరించుకుని కొల్లిపర భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం మండలాధ్యక్షులు మంద్రు మురళీధర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా కార్యవర్గ సభ్యులు మునగల కృష్ణమూర్తి, మునగల అంబయ్య, మండల ఉపాధ్యక్షులు ఆరిమండ రామిరెడ్డి, సీనియర్ నాయకులు శివారెడ్డి, లింగారెడ్డి, భీమవరపు లోకేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశేష పూజలు




కొల్లిపర, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త) : దసరా ఉత్సవాలు కన్నుల పండుగగా జరుగుతున్నాయి. విద్యుత్ దీపాలతో ఆలయాలు దగదగమెరుస్తున్నాయి. ఆలయాల్లో అత్యంత వైభవంగా అమ్మవార్లకు పూజలు జరుగుతున్నాయి. వివిధ రూపాల్లో దర్శనమిచ్చిన అమ్మవారికి భక్తులు కుంకుమ పూజలు జరిపారు. మండల కేంద్రం కొల్లిపర శ్రీషిర్డిసాయి బాబా మందిరంలో శ్రీ అన్నపూర్ణాదేవిగా, శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధనస్వామి ఆలయంలో శ్రీ వారాహిదేవిగా, ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శ్రీకాత్యాయనిదేవిగా ప్రత్యేక అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. పలు గ్రామాల్లో కూడా వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

## 'బ్యాంకు రుణాలు చెల్లించండి...తిరిగి రుణాలు పొందండి'



కొల్లిపర, సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త) : బ్యాంకుల్లో తీసుకున్న రుణాలను సంక్రమంగా చెల్లించినట్లయితే తిరిగి అధిక రుణాలు పొందే అవకాశం ఉందని జిడిసిసి బ్యాంక్ కొల్లిపర బ్రాంచ్ మేనేజర్ షేక్ బాజీబాబా అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపర ప్రాథమిక వ్యవసాయ కార్యాలయంలో రైతులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఖరీఫ్‌లో రైతులకు రూ.7కోట్ల61లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. అదే విధంగా కొల్లిపర బ్రాంచ్ పరిధిలో ఇప్పటి వరకు రైతులకు రూ.102కోట్లు రుణాలను వివిధ రూపాల్లో ఇవ్వడం జరిగిందన్నారు. సమావేశంలో పీల్డ్ ఆఫీసర్ టి.ప్రవీణ్, సొసైటీ కార్యదర్శి గుదిబండి శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద బాలుడికి రోటరీక్లబ్ సాయం

తెనాలి టౌన్ సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త): పట్టణంలోని సుందరయ్య నగర్ కు చెందిన 9 సంవత్సరాల బ్లెస్సింగ్ పాల్ ఇంటి వద్ద ఆడుకుంటున్న సమయంలో 12 కెవి విద్యుత్ వైర్ తెగిపడిన సందర్భంలో ఒళ్లంతా కాలిపోవడం వల్ల బాలునికి వైద్యఖర్చుల నిమిత్తం విరాళాలు ఇవ్వవలసిందిగా రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ఇచ్చిన పిలుపు మేరకు సుమారుగా ఇరవై వేలరూపాయలు సభ్యులు పంపించడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాం, అలాగే ప్రజలు కూడా స్పందించి 9949662973 నెంబర్ కు ఫోన్ పే చేసి పిల్లవానికి, మెరుగైన వైద్యం చేయించటానికి సహకరించవలసిందిగా, రోటరీక్లబ్ అధ్యక్షుడు నెల్లూరు వెంకటేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణ చంద్ విజ్ఞప్తి చేశారు

## కాత్యాయినీ దేవిగా అమ్మవారు దర్శనం



బాపట్ల, సెప్టెంబర్25, ప్రభాతవార్త: శ్రీ లలితా త్రిపుర సుందరీ పీఠం ఆధ్వర్యంలో కోన ప్రభాకర రావు కళాక్షేత్రం లో అత్యంత వైభవంగా జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవాల లో భాగంగా గురువారం అమ్మవారు శ్రీ కాత్యాయనీ దేవి గా దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పీఠం నిర్వాహకులు నెమలి కంటి హనుమంతరావు మాట్లాడుతూ అమ్మవారికి కుంకుమార్చన, తీర్థ ప్రసాద వినియోగం అత్యంత వైభవంగా నిర్వహించడంజరిగిందన్నారు. సామూహిక శ్రీ లలితా సహస్రనామ పారాయణం ,సాయింత్రం కుంకుమార్చన, షిరిడి సాయి భజన సమాజం వారిచే భజన అనంతరం రా తీర్థ ప్రసాద వినియోగాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం లో రొంపిచర్ల మణికంఠ, ప్రశాంత్, కృష్ణ గౌడ్, వక్కలగడ్డ బాలాజీ, కృష్ణసాయి మరియు భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీ కొట్టిన ఆటో



బాపట్ల, సెప్టెంబర్25, ప్రభాతవార్త: డివైడర్‌ను ఢీ కొట్టి ఆటో బోల్తా పడిన సంఘటన పట్టణంలోని చీల్‌రోడ్డు ప్రాంతంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం చీలు రోడ్డు వైపు నుండి బస్టాండ్ వైపుకు వస్తున్న ఆటో డివైడర్ ని ఢీకొని బోల్తా పడింది. అప్రమత్తమైన స్థానికులు ఆటోని పైకి లేపారు. ఆటోలో డ్రైవర్‌తో పాటు అతని బార్య, కూరగాయలు ఉన్నాయి ఈ సంఘటనలో కూరగాయలు మొత్తం నేలపాలయ్యాయి, అయితే డ్రైవర్‌కు గాని అతని బార్యకు గాని ఎటువంటి గాయాలు కాకపోవడం విశేషం, డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని డ్రైవర్ భార్య తెలిపింది.


## స్వచ్ఛతాహి సేవల్లో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

బాపట్ల, సెప్టెంబర్25, ప్రభాతవార్త: స్వచ్ఛతాహి సేవల్లో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం ఆయన కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ స్వచ్ఛతాహి కార్యక్రమాలు జిల్లాలో విరివిగా జరపాలన్నారు. 461 పంచాయతీలలో మురికి కూపాలుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయాలని అధికారులను అదేశించారు. అక్టోబర్ రెండో తేదీ వరకు పారిశుధ్య కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని అధికారులకు ఆయన మార్గ నిర్దేశం చేశారు. ఆ ప్రాంతాలను శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అదే క్రమంలోనే మొక్కలు నాటాలన్నారు. పబ్లిక్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పరిశుభ్రంగా ఉంచడమే అధికారులకు లక్ష్యం కావాలన్నారు. అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ర్యాలీలు , విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ, తదితరమైన పోటీలు నిర్వహించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ స్వచ్ఛత కార్యక్రమాలు విధిగా జరపాలన్నారు. ఈ కార్యక్రమాలపై ఎంపీడీవోలకు నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలకు మంజూరైన సామాజిక మరుగుదొడ్లు వేగంగా నిర్మించాలని 342 సామాజిక మరుగుదొడ్లు జిల్లాకు మంజూరు కాగా, నేటి వరకు 223 మరుగుదొడ్ల నిర్మాణం మొదలు పెట్టకపోవడం ఏమిటని ఆరా తీశారు. ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆయా శాఖల జిల్లా అధికారులు, డీపీఓ ప్రభాకర్ రావు, మున్సిపల్ కమిషనర్లు, ఎండిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, మాదకద్రవ్యాలను విక్రయిస్తే కఠిన చర్యలు: ఎస్పీ




బాపట్ల, సెప్టెంబర్25, ప్రభాతవార్త: నేరాలను అరికట్టడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకమని, ప్రతి ఒక్కరు దీనిని అందిపుచ్చుకోవాలని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్ల మండల పరిదిలోని వెదుళ్ళపల్లి సిసిఎస్ పోలీస్ స్టేషన్ లను, పోలీస్ డాగ్ స్క్వాడ్ భవనాన్ని, స్థానికంగా ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్ ను గురువారం ఎస్పీ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ దాని పరిసరాలను, అనంతరం సీసీఎస్ స్టేషన్‌ను పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారు నిర్వహిస్తున్న విధులు, శాఖాపరంగా వారికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లోని మహిళా సహాయ డెస్క్ వద్ద విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ అధికారి పనితీరు, బాధ్యతల గురించి వివరంగా తెలుసుకున్నారు. వారు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించి, సంబంధిత అధికారులకు సమాచారం అందజేసి, చట్టపరంగా సమస్యను పరిష్కరించే బాధ్యత మహిళా హెల్ప్ డెస్క్‌లో విధులు నిర్వహించాలన్నారు. బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ బి.హరికృష్ణ, వెదుళ్లపల్లి ఎస్సై పి.భాగ్యరాజ్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నృసింహ వారాహి దర్శనంలో చందోలు బగలాముఖి అమ్మవారు

పిట్టలవానిపాలెం, సెప్టెంబర్25, ప్రభాతవార్త: పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో గల శ్రీ బగలాముఖి అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్ర మహోత్సవ కార్యక్రమంలో 5వ రోజు న అమ్మవారికి శ్రీ నృసింహ వారాహి మహాదేవిగాఅలంకరణ జరిపించామని ఆలయ కార్యనిర్వాణాధికారి జి నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విష్ణు పరంగా నరసింహ అవతారము, దేవీ పరంగా వారాహి అవతారము కలిపి నరసింహ వారాహిమహాదేవిగా ఆరాధించినట్లయితే సకల గ్రహ పీడలు, భయ దోషములు తొలగి సుఖ సౌఖ్యములు



కలుగుతాయన్నారు. అనేకమంది భక్తులు శ్రీ అమ్మవారి దర్శనానికి విశేషంగా తలివచ్చి దర్శనం చేసుకున్నారన్నారు. వచ్చిన భక్తులకు దేవస్థానం తరపున తీర్థ ప్రసాదములు వినియోగం చేశామని ఆయన తెలిపారు. నరసింహ వారాహి చండీ, హోమ కార్యక్రమాలు, ప్రదోషకాలంలో ధూప సేవ నిర్వహించామని ఆయన తెలిపారు.

## అబ్దుల్ కలాం ఫౌండేషన్ అధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



కర్లపాలెం, సెప్టెంబర్25, ప్రభాతవార్త: కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో డాక్టర్ బాలకృష్ణమూర్తి కాంప్లెక్స్ లో అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో హెల్ప్ హాస్పిటల్ విజయవాడ వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ నాగకిరణ్ పాల్గొని బిపి ,షుగర్, ఈ సి జి ,గుండె కు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు ,అబ్దుల్ కలాం ఫౌండేషన్ ప్రెసిడెంట్ పఠాన్ అహ్మద్ బాష ,చింతాయపాలెం సొసైటీ ప్రెసిడెంట్ మద్దిబోయిన బుల్లియ్య ,బహదూర్ బాష ,హెల్ప్ హాస్పిటల్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మద్యానికి డబ్బులు ఇవ్వలేదని తల్లిని కడతేర్చిన తనయుడు

బాపట్ల, సెప్టెంబర్25, ప్రభాతవార్త: మద్యానికి డబ్బులు ఇవ్వలేదని తనయుడు తల్లిని చంపిన సంఘటన మండల పరిదిలోని పూండ్ల గ్రామంలో గురువారం సాయింత్రం చోటు చేసుకుంది, రూరల్ పోలీసుల కథనం ప్రకారం పూండ్ల గ్రామ శివారులో చెత్తను శుద్ధి చేసే షెడ్డు దగ్గర పంచాయతీలో పెనిమిటి రమణమ్మ పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తుంది. ఈ మేరకు అమె కుమారుడు మద్యాని బానిసం తరచు తల్లితో మద్యానికి డబ్బులు కావాలని



గొడవపడుతుంటాడన్నారు. ఈ క్రమంలో గురువారం సాయింత్రం ఆమె కొడుకు జాలయ్య మద్యం తాగడానికి డబ్బులు అడిగిన విషయంలో ఇద్దరి మద్య ఘర్షణ జరిగింది, డబ్బులు ఇవ్వలేదని కోపంలో పక్కనే ఉన్న ఇనుము కడ్డీ తీసుకొని రమణమ్మ తల పైన కొట్టగా ఆమె అక్కడిక్కడే మరణించింది. ఈ మేరకురూరల్ పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## భారీ వర్షాల సూచన నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు: ఎస్పీ



బాపట్ల, సెప్టెంబర్25, ప్రభాతవార్త: భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో బాపట్ల జిల్లా లోని కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రదేశాలలో ముంపుకు గురయ్యే అవకాశం ఉన్నందున జిల్లాలోని పోలీస్ యంత్రాంగం అంతా సహాయ చర్యలకు సంసిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ వాతావరణ శాఖ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో బాపట్ల జిల్లాలో రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల్లోని లోతట్టు ప్రాంతాలు, చప్టాలు, బలహీనంగా ఉన్న బ్రిడ్జిలు, రోడ్ల పరిస్థితుల మీద ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నామన్నారు.. దీనికోసం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఏదైనా సహాయం అవసరమైతే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 112 (లేదా) 8333813228 నెంబర్ కి గాని ఫోన్ చేసి సహాయం పొందవచ్చునన్నారు.

## హనుమాపురంలో ఉచిత వైద్యశిబిరం
### - మహిళా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి : డాక్టర్ రమ్య



కారంపూడి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: కారంపూడి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని హనుమాపురం గ్రామ క్లినిక్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన స్వస్థనారి - శక్తిమంతమైన కుటుంబం కార్యక్రమంలో భాగంగా గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామంలోని రోగులకు బీపీ, షుగర్ వంటి సాధారణ పరీక్షలు నిర్వహించారు. శిబిరానికి హాజరైన మహిళలకు సర్వికల్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్, ఓరల్ కేన్సర్, టీబీ వంటి వ్యాధులపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. కారంపూడి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ్య మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం బాగుంటేనే కుటుంబం సశక్తం అవుతఉంది. ప్రతి మహిళా తన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా, కాలానుగుణంగా పరీక్షలు చేయించుకోవాలి. ముఖ్యంగా కేన్సర్ వంటి వ్యాధులను ప్రారంభ దశల గుర్తిస్తే పూర్తి స్థాయిలో నయం చేసుకోవచ్చు. గ్రామీణ మహిళలు ఈ విషయంపై తప్పనిసరిగా అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ మల్లయ్య, గ్రామ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివ, ఏఎన్ఎం చంద్రకళ, ఆశ వర్కర్లు విజయబాయి, సక్రిబాయి పాల్గొని తమ సేవలు అందించారు.

## కాత్యాయనీదేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు



కారంపూడి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: దేవీ శరన్నవరాత్రుల మహోత్సవంలో నాలుగోరోజు అమ్మవారు శ్రీకాత్యాయనీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కారంపూడిలోని వీర్ల అంకమ్మ దేవాలయంలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో లలితా త్రిపుర సుందరీదేవిగా, దేవాలయాల వీధిలో ఉన్న చెన్నకేశవ ఆలయం, శిరిడిసాయి మందిరి, ఆర్యవైశ్యుల వీధిలో ఉన్న సత్యసాయి మందిరం, శుద్ధగుంతల కాలనీలో ఉన్న కనకదుర్గమ్మ ఆలయంలో ఉన్న అమ్మవారిని కాత్యాయనీదేవిగా అర్చకులు అలంకరణ చేశారు. దేవాలయాల్లో కుంకుమ పూజలు అర్చనలు, అభిషేకాలు చేశారు. భక్తులు దేవాలయాలకు పోటెత్తారు. అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు అర్చకులు బీటీ దిలీప్ కుమారాచార్యులు, కొమండూరి సత్యనారాయణ చార్యులు, వలివేటి వాసు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా దేవాలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వైసీపీ మద్దతుదారుడు రమేష్ రెడ్డి అక్రమాలు: గ్రీవెన్స్ లో ఫిర్యాదు
### వైసీపీ సర్పంచ్ భూ దందా.. రాజకీయ కక్షతో 30 ఏళ్ల సాగు భూమి ఆక్రమణ
### అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఏపీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 25: వైఎస్ఆర్ జిల్లా కొండాపురం మండలం పి.అనంతపురం గ్రామానికి చెందిన ప్రశాంత్ రెడ్డి నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ..తమ గ్రామంలోని సర్వే నెం. 187లో 11 ఎకరాల భూమి ఉంది. అయితే అదే గ్రామానికి చెందిన కొయ్యగూర రమేష్ రెడ్డి అక్రమ పద్ధతిలో కొంత భూమిని తన పేరుమీద వ్రాయించుకుని తమ భూమిలో కూడా తనకూ వాటా వస్తుంది అంటూ



పదే పదే గొడవలు పడుతుండేవాడు. 2019 జనవరి 31న రమేష్ రెడ్డి తన అనుచరులతో కలిసి తన తండ్రిపై దాడి చేయించగా, ఆ దాడిలో తీవ్ర గాయాలు అయ్యాయి. ఆ సమయంలో కూడా ఇంకోసారి అడ్డం వస్తే ప్రాణాలు తీస్తాం అని బెదిరించారు. తర్వాత వైసీపీ ప్రభుత్వ కాలంలో రమేష్ రెడ్డి తన అనుచరులతో కలిసి అక్రమ ఇసుక రవాణా చేయడమే కాకుండా, గండికోట ప్రాజెక్ట్ పునరావాసంలో 270 మంది బోగస్ పేర్లు చేర్చారని తన తండ్రి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై కక్ష పెంచుకుని రమేష్ రెడ్డి, అతని అనుచరులు 2020 నవంబర్ 13న తన తండ్రిని నిర్దాక్షిణ్యంగా హత్య చేశారు. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని ఏపీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబుకి అర్జీ ఇచ్చి అభ్యర్థించారు.విజయనగరం జిల్లా గుర్ల మండలం దేవునిపాకం గ్రామానికి చెందిన నడుకు లక్ష్మణ్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలోని సర్వే నెం.3 లో 10 ఎకరాల డిపట్టా భూమిని గత సుమారు 30 సంవత్సరాలుగా సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నాం. సదరు భూమిలో తహసీల్దార్ సర్వే చేయించి ఆ 10 ఎకరాల భూమిలో తనకు 4 ఎకరాలు హక్కు వచ్చేలా పట్టా మంజూరు చేస్తామన్నారు. కాని సదరు భూమిని తమ ఊరి వైసీపీ సర్పంచ్ పూనపెంట వండిరాజు, వైసీపీ కార్యకర్తలు ముంగారు రమన్న, మంచాల రాము అనువార్లు కలిసి ఆక్రమించి పట్టా రానివ్వకుండా వేరే వ్యక్తులకు రూ.30లక్షలకు అమ్ముకొని తమని సాగు చేయనివ్వకుండా అడ్డుపడుతున్నారు. దీనిపై ప్రశ్నిస్తే తమ కుటుంబంలో 50 ఓట్లు ఉన్నాయి. మీరు వైసీపీకి ఓటు వేయలేదు భూమిపై మీకు ఎలాంటి హక్కులేదని బెదిరిస్తున్నారు. కావున వారిపై చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. కర్నూల్ జిల్లా కొదుమూరు మండలం కల్లపారి గ్రామానికి చెందిన కురువూర్ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.654లో 68 సెంట్లు భూమి కలదు. గత ప్రభుత్వంలో చేపట్టిన రీ సర్వేలో తమ భూమిని ప్రభుత్వ భూమిగా నమోదు చేయడం జరిగింది. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కావున అధికారులతో మరల సర్వే చేయించి తమ భూమిని ప్రభుత్వ జాబితా నుంచి తొలగించి తమ పేరుపై వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కర్నూల్ జిల్లా కొదుమూరు మండలం వర్కూరు గ్రామానికి చెందిన కంకరమ్మ గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గోనెగండ్ల మండలం తిప్పనూరు గ్రామ పరిధిలో సర్వే నెం.55/1లో 3 ఎకరాల భూమి కలదు. ఈ భూమి తమపేరుపై 1.50 సెంట్లు, ఉరుకుండమ్మ పేరుపై 1.50 సెంట్లు కొనుగోలు చేశాం. గత ప్రభుత్వంలో రీసర్వే పొరపాట్ల కారణంగా తమ పేరుపై 0.67 సెంట్లు, ఉరుకుండమ్మ పేరుపై 1.20 సెంట్లు ఆన్ లైన్ లో నమోదు చేశారు. కావున తమయందు దయవుంచి తమ భూమి మొత్తాన్ని తమపేరుపై ఆన్ లైన్ నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

## చౌడేశ్వరునికి చందనాలంకరణ



పొన్నూరు, సెప్టెంబరు 25,ప్రభాతవార్త: నిడుబ్రోలులో వేంచేసియున్న శ్రీ చౌడేశ్వరస్వామి-శ్రీ చెన్నకేశవస్వామివారి దేవాలయంలో గురువారం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ చౌడేశ్వరస్వామివారికి చందనాలంకరణ నిర్వహించారు. ఈ అలంకరణలోని స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. దేవాలయం కార్యనిర్వహణాధికారి అడపాల శ్రీనివాసరావు భక్తులకు ఏర్పాట్లు చేశారు.

## ఘనంగా నవరాత్రి మహోత్సవాలు





పొన్నూరు, సెప్టెంబరు 25,ప్రభాతవార్త: శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుగుతున్నాయి. ప్రతి నిత్య అమ్మవార్లు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తున్నారు. శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామివారి దేవాలయం, తెలగపాలెం రామమందిరం, శ్రీ వాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయం, శ్రీ సాక్షి భావనారాయణస్వామివారి దేవాలయంలో తదితర ఆలయాల్లో అమ్మవార్లు గురువారం నాడు లలితా త్రిపుర సుందరీదేవిగానూ, కాత్యాయి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అలంకరణలను తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. రంగు రంగుల విద్యుద్దీపాలతో దేదీప్యమానంగా దేవాలయాలను ముస్తాబు చేశారు.

## 'అనుమతిలేని ఎరువులను విక్రయించొద్దు'



పొన్నూరు, సెప్టెంబరు 25,ప్రభాతవార్త: అనుమతిలేని ఎరువులు, పురుగు మందులను విక్రయించరాదని మండల వ్యవసాయాధికారి పి.ప్రియదర్శిని ఆదేశించారు. చేబ్రోలు మండల పరిధిలోని నారాకోడూరు గ్రామంలోని ఎరువుల దుకాణాలను గురువారం రాత్రి ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఎరువులను, పురుగుమందులను ఎమ్మార్పీ ధరకంటే ఎక్కువకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. దుకాణంలోని ఎరువులను ఈపాస్ మిషన్‌లో నమోదైన ఎరువుల వివరాలను పరిశీలించారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. ఎరువులను కృత్రిమ కొరత సృష్టించినా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా చర్యలు తప్పవన్నారు.

## కన్యకాపరమేశ్వరీ అమ్మవారికి పుష్పాలంకరణ సేవ



పొన్నూరు, సెప్టెంబరు 25,ప్రభాతవార్త: గుంటూరులోని ఆర్ అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారికి ప్రతి నిత్యం కన్నులు మిరుమిట్లు గొలిపేవిధంగా, భక్తులు తన్మయత్వం చెందే విధంగా అలంకరణలు నిర్వహిస్తున్నారు. ఈ అలంకరణలను తిలకించేందుకు పట్టణ పరిధిలో నుంచే కాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకొంటున్నారు. గురువారం అమ్మవారికి పుష్పాలంకరణ సేవ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వివిధ రకాల పుష్పాలను తెచ్చి పుష్పాలంకరణ చేశారు. ఈ అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకొంటుంది. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు నేతృత్వంలో కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

# కొత్త టీచర్ల కోలాహలంతో పండుగ వాతావరణం

గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, సెప్టెంబర్ 25: అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చెప్పిన విధంగా ఇకపై ప్రతిఏటా డిఎస్సీ నిర్వహిస్తాం, నవంబర్ లో టెట్ చేపడతాం, వచ్చేఏడాది మళ్లీ పారదర్శకంగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సచివాలయం సమీప ప్రాంగణంలో మెగా డిఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 150రోజుల్లో డిఎస్సీ నిర్వహించడం ఒక చరిత్ర, ఇది నెవర్ బిఫోర్, ఎవర్ ఆఫ్టర్. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో మాకు మూడుతరాలు డిఎస్సీ ప్రకటించే అవకాశం వచ్చింది. ఎన్టీఆర్, చంద్రబాబు తర్వాత నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు చేతులెత్తి నమస్కరిస్తున్నా. సమిష్టి కృషితో ప్రభుత్వ విద్యావ్యవస్థను దేశానికే దిక్సూచిగా మారుద్దాం...ఎపి



మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం అంతా కలసికట్టుగా కృషిచేద్దాం. విద్యారంగాన్ని రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకు వ్యవస్థలో పలు కీలకమైన సంస్కరణలు తెచ్చాం. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యార్థిమిత్ర, డొక్కా సీతమ్మ గారి పేరిట మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాం. ప్రాథమిక విద్యలో నాణ్యత పెంచేందుకు 9600 స్కూళ్లలో వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తెచ్చాం. విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావుగారిని క్యాబినెట్ ర్యాంకుతో సలహాదారుగా నియమించాం. కారు, ఫోన్ తోపాటు కనీసం బాటిల్ నీరు కూడా ఆయన తీసుకోలేదు. ఆయన నిబద్ధతను అభినందిస్తున్నా. నైతిక విలువలపై తాను రాసిన నాలుగు పుస్తకాలను విద్యార్థులకు అందించాలని ఆయన కోరారు. మహిళలను గౌరవించడం నర్సరీ నుంచే నేర్పించాలి. మార్పు మన ఇంటినుంచే రావాలి. మా ఇంట్లో మా తల్లి నుంచే గౌరవిస్తున్నాం. 1,2 తరగతుల పుస్తకాల్లో ఇంటిపనుల ఫోటోలను చెరో సగంగా ఉండేలా మార్పులు చేశాం. పాఠశాల విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించాం.. శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. నైతిక విలువలు, లింగ సమానత్వం, రాజ్యాంగం గురించి పాఠాలు రూపొందించామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.డిఎస్సీ అంటే సిబిఎన్...తెలుగుదేశం పార్టీ విద్యకు ఎప్పుడూ ఫస్ట్ ప్రయారిటీ ఇస్తోంది. సిబిఎన్ అంటే డిఎస్సీ... దీనిది అంటేనే గిదిశ గా పేరుపడింది. ఇప్పటివరకూ 14 సార్లు డీఎస్సీలు నిర్వహించ 2 లక్షల టీచరు పోస్టులు భర్తీ చేశాం. సెప్టెంబర్ 5న టీచర్స్ డేకి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారు హాజరయ్యారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు నిర్వహించిన డీఎస్సీలో ఎంపికైన వారు చేతులు ఎత్తండని కోరితే...హాలులో 99 శాతం మంది చేతులు ఎత్తారు. ఇదీ తెలుగుదేశం పార్టీ ఘనత....ఇదీ చంద్రబాబు గారి డీఎస్సీల చరిత్ర. ముఖ్యమంత్రిగా చంద్రబాబు గారు ప్రమాణ స్వీకారం చేసిన రోజున తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టారు. చాలా మంది నవ్వారు.. కొందరు విమర్శించారు. కానీ డీఎస్సీల నిర్వహణలో టీడీపీ, చంద్రబాబు గారి ట్రాక్ రికార్డు వీరెవ్వరికీ తెలియదు. బాబు గారు ఒక్కసారి కమిటైతే.. ఆ టాస్క్ కంప్లీట్ అయ్యే వరకూ ఆగరని ఈ డీఎస్సీ రిక్రూట్మెంట్ స్పష్టం చేసింది.అడ్డుకోవాలనే కుట్రతో కేసులు వేయించారుడీఎస్సీ ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదనే కుట్రతో కొందరు 150కిపైగా కేసులు వేయించారు. అధికారులు, న్యాయ సలహాలు తీసుకుంటూ ఎటువంటి లీగల్ సమస్యలు రాకుండా చూసుకున్నారు. 150 కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటూనే 150 రోజుల్లో డీఎస్సీ విజయవంతంగా నిర్వహించారు. మెగా డీఎస్సీ



మెగా హిట్ కావడానికి కృషి చేసిన అధికారులు కోన శశిధర్, విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, ఆకుల వెంకటరమణలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మెగా డీఎస్సీని ప్రభుత్వం 150 రోజుల్లోనే పూర్తిచేసి రికార్డు సృష్టించాం. సుమారుగా 16 వేల పోస్టులు ఒకేసారి భర్తీ చేయడం మరో రికార్డు. ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత నిర్వహించిన మొదటి డీఎస్సీ లోనే ఇంప్లిమెంట్ చేశాం. స్పోర్ట్స్ కోటా 3 శాతం ఈ డీఎస్సీలో అమలైంది. మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, స్పోర్ట్స్ కోటా సహా అన్ని కేటగిరీల్లో వెర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లు పకడ్బందీగా పాటించాం. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో పురుషులకు సమానంగా మహిళలకు అవకాశాలు దక్కాలని తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి పనిచేస్తోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి అత్యధికంగా డీఎస్సీలో 49.9 పోస్టులను మహిళలకు దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది. యువగళం యాత్రలోనే మెగా డిఎస్సీ ఆలోచఇంట్లో మొదటి గురువు అమ్మ. హెడ్ మాస్టర్ నాన్న. బడిలో గురువులే అమ్మానాన్నలు. అమ్మానాన్నల తరువాత పిల్లలు ఎక్కువ ఉండేది టీచర్ల తోనే. ప్రపంచంలో ఒక గొప్ప ఆస్తి ఉంది. అది దొంగలు దోపిడీ చెయ్యలేరు. అన్నదమ్ములు వాటాలు అడగరు. ఇతరులు మోసం చేసి తీసుకోలేరు. అదే విద్య. ఎంతో విలువైన విద్యా ఆస్తిని మీరంతా పిల్లలకు ఇవ్వబోతున్నారు. యువగళం పాదయాత్ర నుండి పుట్టింది మెగా డీఎస్సి ఆలోచన. పాదయాత్ర లో నడిచేప్పుడు యువతీయువకులతో మాట్లాడేవాడిని. వాళ్ళు ఒక్కటే చెప్పేవారు. మేమంతా ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నాం. వైసిపి ప్రభుత్వం ఒక్క డీఎస్సి కూడా నిర్వహించలేదు. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ వేయాలి అని కోరేవారు. అప్పుడే మెగా డీఎస్సీ ఆలోచన మొదలైంది. చంద్రబాబు గారు తొలి సంతకం డిఎస్సీపైన పెడతారని అప్పుడే చెప్పాను. నూతన ఉపాధ్యాయులంతా పట్టుదల, కమిట్ మెంట్ తో పనిచేయాలి. విద్యావ్యవస్థలో మార్పుతేవాలి. విద్య అంటే ఫిన్ ల్యాండ్, డిల్లీ మాత్రమే కాదు. ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి చూపాల్సిన బాధ్యత మీ అందరిపై ఉంది. వ్యవస్థలో మార్పు తెస్తానని విద్యాశాఖను కోరి మరీ తీసుకున్నా. అందరం కలసికట్టుగా పనిచేద్దాం, ప్రపంచానికి ఆంధ్రామోడల్ చూపిద్దాం. అయిదేళ్లలో ప్రతి విద్యార్థికి గ్యారంటీడ్ ఎఫ్ఎల్ ఎన్ అందిద్దాం. ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్ ల్యాండ్, సింగపూర్ అధ్యయనానికి పంపించాలని ముఖ్యమంత్రి గారికి నా విన్నపం. గురువుకు దక్కిన గొప్పగౌరవంఒక గురువు దక్కిన గొప్ప గౌరవం గురించి ఈ రోజు మీకు చెబుతాను. అది అక్టోబర్ 3 , 1996 సంవత్సరం. అప్పటి రాష్ట్రపతి గౌరవనీయులైన శంకర్ దయాళ్ శర్మ గారు ఒమన్ దేశం అధికారిక పర్యటనకు వెళ్లారు. మస్కట్ ఎయిర్ పోర్టుకు ఏకంగా ఒమన్ రాజు ఖబూస్ బిన్ సైద్ వచ్చేశారు. ఆ దేశ అధికారులంతా కంగారు పడిపోయారు. ప్రోటోకాల్ నిబంధనలు పక్కనపెట్టి రాజు గారు ఎయిర్ పోర్టుకి రావడం ఏంటని షాక్ అయ్యారు. తాము ఏమైనా తప్పు చేశామా అని అందరూ భయపడుతున్నారు. డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను సాదరంగా స్వాగతించారు ఒమన్ రాజు. రాజు తన కారులో శంకర్ దయాళ్ శర్మను ఎక్కించుకుని, తానే డ్రైవ్ చేసుకుంటూ తీసుకెళ్లారు. ఏమీ అర్థంకాని ఒమన్ ఉన్నతాధికారులు.. ప్రోటోకాల్ ఇలా బ్రేక్ అవడంపై సీరియస్ అయ్యారు. ఒమన్ రాజభవనంలోకి చేరాక తెలిసింది ఏంటంటే ఒమన్ రాజు గతంలో పూణేలో చదువుకున్నారు. అప్పుడు ఆయనకు పాఠాలు చెప్పింది మన శంకర్ దయాళ్ శర్మ గారేనట. ఒమన్ రాజు తన గురువుకి ఇచ్చిన గౌరవం చూశారు కదా. దేవుడు, గురువు ఒకేసారి ఎదురుపడితే మొదట గురువుకే నమస్కారం చేస్తానన్నారు గురు కబీర్ దాస్. అది గురువుల గొప్పతనం.

## మంగళగిరిలో ఘనంగా పవన్ కళ్యాణ్ 'ఓజి' చిత్రం ప్రారంభ వేడుకలు



మంగళగిరి సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన ఓజీ చిత్ర ప్రీమియర్ షో బుధవారం రాత్రి 10.15 గంటలకు మంగళగిరి లోని అన్నపూర్ణ థియేటర్ నందు ప్రదర్శించారు. తొలుత థియేటర్ ఆవరణలో జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు గంజి చిరంజీవి, కంకణాల శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేకును. పార్టీ ఇంచార్జ్ ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు కట్ చేశారు. అభిమానుల కోలాహలం మధ్య బాణాసంచా పేలుళ్లతో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ చిత్రం భారీ ఘన విజయం నమోదు చేసుకుందని తెలిపారు. గంజి చిరంజీవి మాట్లాడుతూ ఓజీ చిత్రం అభిమానుల అంచనాలకు మించేలా విజయాన్ని నమోదు చేసుకుందన్నారు. పార్టీ నాయకులు కంకణాల శంకర్ మాట్లాడుతూ, ప్రపంచం మొత్తం ప్రస్తుతం ఓజి మానియా నడుస్తోందని తెలిపారు. చిత్రం బ్లాక్ బ్లస్టర్ హిట్ సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ పార్టీ నాయకులు కంకణాల శంకర్, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, యువజన విభాగం నాయకులు చిట్టెం అవినాష్, నాయకులు ఖైరుల్లా, జన సైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కుట్టు శిక్షణ పూర్తయిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం




మంగళగిరి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: మూడు నెలల కిందట కురగల్లు గ్రామంలో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రారంభించిన ఉచిత కుట్టు శిక్షణ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు గురువారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఎస్ఆర్ఎం ఫౌండేషన్ సర్టిఫికెట్లను అందజేసింది. కురగల్లు గ్రామానికి చెందిన సుమారు 30 మంది యువతులు కుట్టు శిక్షణ, కంప్యూటర్ ఆపరేటింగ్ ట్రైనింగ్ను పూర్తి చేసుకున్నారు. డిజైనింగ్ బ్లౌజులు, వంజాబీ డ్రెస్సులు, గాగ్రా, చుడిదార్ వంటి డ్రెస్సులను స్వయంగా కుట్టడం నేర్చుకున్నారు. ఎస్ఆర్ఎం ఫౌండేషన్ మూడు నెలల కిందట ఈ సెంటర్ను ప్రారంభించి ఉచితంగా వీరికి శిక్షణ అందిస్తోంది. గురువారం ఉదయం ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా, మీడియా పీఆరోవో వేణుగోపాల్ తో పాటు చెన్నై నుంచి వచ్చిన రమేష్ కన్నన్, మరియరసులతో పాటు ట్రైనింగ్ టీచర్లు ప్రమీల, ధనకుమారిలు సర్టిఫికెట్లు అందజేసి మహిళలకు అభినందనలు తెలిపారు. అక్టోబరు 1వ తేదీ నుంచి రెండవ బ్యాచ్ ప్రారంభమవుతుందని నిర్వాహకులు తెలిపారు.

## నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటేనే సమర్థవంతమైన విద్యార్థులు తీర్చిదిద్దబడతారు



తాడేపల్లి, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : స్థానిక కుంచనపల్లిలోని అరవింద పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులను గురువారం నిర్వహించారు. ఈ శిక్షణా తరగతులకు ఎంబిఏ విభాగాధిపతి డాక్టర్ ఎస్. రమేష్‌బాబు ముఖ్యఅతిధిగా హాజరై ప్రసంగిస్తూ ..ఉపాధ్యాయులుఅంటే కేవలం పాఠాలను చెప్పేవాడు మాత్రమే కాదని, విద్యార్థి జీవితానికి మార్గదర్శిగా ప్రేరణాశక్తిగా ఉండి విద్యార్థుల భవిష్యత్తుకు దారిని చూపే శిల్పి అని అన్నారు. డాక్టర్ కె.ఎస్.వేంకటేశ్వర కుమార్ సమయ నిర్వహణపై దృష్టి గురించి మాట్లాడుతూ ఉపాధ్యాయుని పని గణనీయమైందన్నారు.కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ,ప్రొ వైస్ చాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకటరామ్,డాక్టర్ కె.రాజశేఖరరావు,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,ఎంహెచ్ఎస్ డిన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహ భరితంగా సాగుతున్న జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్ పోటీలు




పొన్నూరు, సెప్టెంబరు 25,ప్రభాతవార్త: చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జరుగుతున్న 62వ జాతీయ చెస్ ఛాంపియన్‌షిప్-2025 పోటీలు ఉత్సాహ భరితంగా సాగుతున్నాయి. వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొని తమ తమ ప్రతిభను చాటుకొంటున్నారు. నాలుగో రౌండ్‌కు సంబంధించిన వివరాలను ఆంధ్ర చెస్ అసోసియేషన్ కార్యదర్శి కె.జగదీష్ తెలియజేశారు. నాలుగో రౌండ్ ముగిసేసరికి ముగ్గురు గ్రాండ్ మాస్టర్లు, నలుగురు ఇంటర్నేషనల్ మాస్టర్లు చెరో నాలుగు పాయింట్లతో అగ్రస్థానాన్ని పంచుకున్నారు. టాప్ బోర్డులపై జీఎంలు, ఐఎంల మధ్య ఉత్కంఠభరితమైన పోటీలు జరిగాయి. మాజీ ఆసియా ఛాంపియన్, రెండో సీడ్ జీఎం సూర్యశేఖర్ గంగూలి, అలాగే భారత 2700 రేటింగ్ దాటిన రెండో ఆటగాడిగా జీఎం కృష్ణన్ శశికిరణ్ తమ ప్రతిభను చూపించారు. ఇంగ్లీషు ఓపెనింగ్‌లో తమిళనాడు ఆటగాడు ఐఎం మనీష్ ఆంటో క్రిస్టియానో, బిషప్ త్యాగం చేసి ధైర్యంగా పోరాడినా గంగూలి ఎక్స్ఛేంజ్ సాక్రిఫైస్ తర్వాత రూక్ త్యాగంతో ఆధిపత్యం సాధించాడు. అదనపు బిషప్ ఆధిక్యం వల్ల గంగూలి 46మూవ్‌లలో గెలుపొందాడు. ఆంధ్ర ఆటగాడు జీఎంఆర్ లలిత్‌బాబు ఫ్రెంచ్ డిఫెన్స్‌లో స్థిరమైన ఆటాడి అలేఖ్య ముఖర్జీపై విజయం సాధించాడు. 22వ మూవ్‌కి అన్ని పీసులు మారిపోవడంతో చివర్లో పాన్ ఎండ్గేమ్‌లో లలిత్ తన అనుభవంతో గెలిచాడు. తమిళనాడు మాజీ ఛాంపియన్ ఎన్.సురేంద్రన్, రైల్వేల జీఎం ఎన్ఆర్ విజయేష్ను డ్రాలో నిలిపాడు, అలాగే జీఎం దీప్ సెంగెప్తాను ఎషాన్ వాధావన్ డ్రాలో ఆపాడు. ఇప్పటి వరకు టోర్నమెంట్‌లోని పొడవైన గేమ్ ఆంధ్ర ఆటగాడు ఐఎంఎస్ రవితేజ(రైల్వేలు), గుజరాత్ ఆటగాడు జీహాన్ తేజస్ షా మధ్య సాగింది. రవితేజ 140 మూవ్‌ల తర్వాత బిషప్, నైట్ కాంబినేషన్‌తో చెక్‌మేట్ చేశాడు.

## ప్రతి ఒక్కరూ కాచిచల్లార్చిన నీటిని త్రాగాలి



పొన్నూరు, సెప్టెంబరు 25,ప్రభాతవార్త: ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడం....నీటి కాలుష్యం కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందడం వంటివి జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని పురపాలనశాఖ ప్రాంతీయ కమిషనర్ సూర్యదేవర హరికృష్ణ పట్టణ ప్రజలకు సూచించారు. పట్టణంలోని 27వ వార్డులో జరిగిన స్వచ్ఛతా హీ సేవ క్లీనినెస్ డ్రైవ్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంటువ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలంతా వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. 27వ వార్డులోని ఈద్గా వద్ద వున్న గడ్డిని, పిచ్చిమొక్కలను తొలగించారు. అనంతరం డంపింగ్‌యార్డును సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ డిఈ వెంకయ్య చౌదరి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇత్తడి శ్రీనివాసులు, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, షేక్ యాసిన్‌బాబా, సచివాలయాల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

## 'లోక కళ్యాణార్ధం హోమాలు నిర్వహించాలి'



పొన్నూరు, సెప్టెంబరు 25,ప్రభాతవార్త: లోక కళ్యాణార్ధం హోమాలు,యజ్ఞాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు కారుమూరి ప్రకాష్ అన్నారు. స్థానిక వాసవీకన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవాలయంలో దేశీ శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా జరిగిన యజ్ఞంలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. పూర్వ కాలం నుంచి కూడా లోక క్షేమం కోసం యజ్ఞాలు, యాగాలు, వివిధరకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించేవారన్నారు. కార్యక్రమంలో ముందుగా పేర్లు నమోదు చేసుకొన్న భక్తులు పాల్గొని యాగాన్ని నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం జరిగింది.ప్రకాష్ నేతృత్వంలో సభ్యులు ఏర్పాట్లు చేశారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయండి
### -పొన్నూరు నేతలకు స్పష్టంచేసిన వైకాపా అధినేత జగన్



పొన్నూరు, సెప్టెంబరు 25,ప్రభాతవార్త: పొన్నూరు నియోజకవర్గంలో పార్టీకి పూర్వవైభవం తెచ్చేవిధంగా నాయకులు పనిచేయాలని మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత జగన్మోహనరెడ్డి నాయకులకు సూచించారు. గురువారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని తాడేపల్లిలో పొన్నూరు సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, నాయకుడు అంబటి వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పొన్నూరుకు సంబంధించిన పలు విషయాలను జగన్మోహనరెడ్డి అడిగి తెలుసుకొన్నారు. కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు. రానున్న కాలంలో మళ్ళీ మనం అధికారంలోకి వస్తామని, ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగేలా చూస్తానని జగన్మోహనరెడ్డి హామీ ఇచ్చారన్నారు.

# జీఎస్టీ సవరణలపై ప్రతిపక్షాల తప్పుదారి

## పన్నుల దోపిడీ అంతా కాంగ్రెస్ హయాంలోనే

## లక్నో అంతర్జాతీయ ట్రేడ్ ఎక్స్‌పోలో ప్రధానిమోడీ



**లక్నో, సెప్టెంబరు 25:** జీఎస్టీ రేట్ల తగ్గింపు అంశంపై కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించాయని ప్రధాని నరేంద్ర మోడీ విమర్శించారు. టూత్‌పేస్ట్ నుంచి ట్రాక్టర్ల వరకు ప్రతి వస్తువు ధరలపై పన్నుభారం తగ్గిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల హయాంలో పన్ను దోపిడీ జరిగిందన్న ఆయన భారీ పన్నులతో ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ప్రారంభిం చిన మోడీ మాట్లాడుతూ మూడురోజుల కిందట జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయని, ఇది నిర్మాణాత్మక మార్పుగా పేర్కొన్నారు. ఇవి భారతదేశ వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ సంస్కరణలు జీఎస్టీ నమోదును సులభతరం చేస్తాయని.. పన్ను వివాదాలను తగ్గిస్తాయన్నారు. ఎంఎస్ఎంఇలకు రిటర్న్లను వేగవంతం చేస్తాయని ప్రతి రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు దేశ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తాయన్నారు.

2014కి ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మిత్రపక్షాలు తమ ప్రభుత్వ వైఫల్యాలను దాచడానికి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నుల ద్వారా భారీ దోపిడీ జరిగిందని దోచుకున్న డబ్బును మరింత దోచుకున్నారని, దేశంలోని సామాన్య పౌరుడు పన్ను భారంతో ఇబ్బందిపడ్డాడని ప్రధాని పేర్కొన్నారు. తన ప్రభుత్వం పన్నులను గణనీయంగా తగ్గించిందని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టిందని, ప్రజల ఆదాయంతో పాటు పొదుపును పెంచిందన్నారు. రూ.12లక్షల వరకు ఆదాయాన్ని పన్ను నుంచి మినహాయించడం ద్వారా కొత్త జీఎస్టీ సంస్కరణలను అమలు చేయడం ద్వారా పౌరులు ఈ ఏడాది రూ.2.5లక్షల కోట్లు ఆదా చేస్తారన్నారు. దేశం జీఎస్టీతో పొదు పండుగ జరుపుకుంటోందన్నారు.

2014కి ముందు అధిక పన్ను భారం వ్యాపార ఖర్చులు, గృహ బడ్జెట్‌ను నిర్వహించడం కష్టతరం చేసిందని.. 2014కి ముందు రూ.1000 రేటుఉన్న చొక్కాపై రూ.170 పన్ను విధించారన్నారు. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చాక ఈ పన్ను రూ.50కి తగ్గిందన్నారు. సెప్టెంబర్ 22న అమలులోకి వచ్చిన సంస్కరణలతో అదే రూ.1000 విలువైన షర్ట్‌పై జీఎస్టీ రూ.35 మాత్రమేచెల్లించాల్సి ఉంటుందన్నారు.

2014లో టూత్‌పేస్ట్, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్ వంటి ముఖ్యమైన వస్తువులపై రూ.100 ఖర్చు చేస్తే రూ.31 పన్ను విధించారని, బిల్లు రూ.131 పెరిగిందని ఆరోపించారు. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత రూ.100 విలువైన వస్తువు ధర రూ.118కి తగ్గిందని, అంటే రూ.13 ఆదా అవుతుందని.. ఇటీవలి జీఎస్టీ సంస్కరణల తర్వాత ఈ ఖర్చు రూ.105కి తగ్గిందని, ఫలితంగా 2014 ముందు రేట్లతో పోలిస్తే ప్రజలకు మొత్తం రూ.26 ఆదా అవుతుందన్నారు.

2014లో నిత్యావసరాల కోసం ఏడాదికి రూ.లక్ష ఖర్చు చేసే కుటుంబం రూ.20వేల నుంచి రూ.25వేలవరకు పన్నులు చెల్లించాల్సి ఉంటుందని జీఎస్టీ సంస్కరణల తర్వాత రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్రమే చెల్లిస్తుందన్నారు. 2014కి ముందు ట్రాక్టర్ కొనుగోలు చేసేందుకు రూ.70వేల కంటే ఎక్కువగా పన్ను చెల్లించేదని ఇప్పుడు అదే ట్రాక్టర్‌పై రూ.30వేల మాత్రమే ఖర్చు అవుతుందని రూ.40వేల కంటే ఎక్కువగానే ఆదా అవుతుందని ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలన నాటి రోజుల పోలిస్తే ప్రస్తుతం స్కూటర్ల ధరలు రూ.8వేల నుంచి రూ.9వేలు తగ్గుతాయన్నారు. సంస్కరణల పేద, మధ్య తరగతుల వారందరికీ జీఎస్టీ సంస్కరణలతో ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.



# అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** భారత రక్షణ పరిశోధన సంస్థ(డిఆర్‌డిఒ) ఆధ్వర్యంలో నూతనంగా అభివృద్ధి చేసిన మధ్యశ్రేణి రేంజ్ 'అగ్ని ప్రైమ్ క్షిపణి' పరీక్ష విజయవంతమైంది. ఈమేరకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ 'ఎక్స్' ఖాతాలో వీడియోను షేర్ చేశారు. డిఆర్‌డిఒ శాస్త్రవేత్తలను అభినందించారు. ముఖ్యంగా భారత్‌వంటిదేశాలకు స్వల్ప, మధ్యస్థ, దీర్ఘశ్రేణి క్షిపణుల పరీక్ష అనేది సాధారణమే. అయితే ఇది సాధారణ క్షిపణి పరీక్ష కాదు. 2 వేల కి.మీ పరిధి కల్గిన అణ్వాయుధ సామర్థ్యం. గత అగ్ని ప్రైమ్‌ను భారతీయ రైల్వే లోకోమోటివ్ లాగిన్ లాంచ్ బెడ్ నుండి ప్రయోగించారు. ఈ ప్రయోగంతో రష్యా, అమెరికా, చైనా వంటి ఎలైట్ జాబితాలో భారత్ చేరింది. రైల్‌కార్ ఆధారిత ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు లేదా ఐసీబీఎంలను ప్రయోగించగల సామర్థ్యం కలిగి ఉంది. "ఈ రకమైన మొట్టమొదటి ప్రయోగం ప్రత్యేకంగా రూపొందించిన, రైలు ఆధారిత మొబైల్ లాంచర్ నుండి నిర్వహించబడింది" అని రక్షణ మంత్రి అన్నారు. ముందస్తు షరతులు లేకుండా రైలు నెట్‌వర్క్‌లో కదలగల సామర్థ్యం ఉంది. ఇది తక్కువ ప్రతిచర్య సమయం, క్రాస్-కంట్రీ మొబిలిటీని అనుమతిస్తుంది అని రాజ్‌నాథ్ సింగ్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చారు. ఈ విజయవంతమైన పరీక్ష భారత్‌ను ఆన్-ది-మూవ్ రైలు నెట్‌వర్క్‌ల నుండి క్యానిస్టరైజ్డ్ లాంచ్ సిస్టమ్‌లను అభివృద్ధి చేసిన ఎంపిక చేసిన దేశాల సమూహంలో చేర్చింది అని రక్షణ మంత్రి పేర్కొన్నారు.



## బీహార్ ఎన్నికల బిజెపి ఇన్‌చార్జిగా ధర్మేంద్ర ప్రధాన్

### బెంగాల్‌కు భూపేందర్ యాదవ్, తమిళనాడుకు బైజయంత్ పాండ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలకు బిజెపి ఎన్నికల ఇన్‌చార్జిలను ప్రకటించింది. బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఇప్పటికే ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్ షా బీహార్‌లో విస్తృతంగా పర్యటిస్తూ అనధికారికంగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అధికారం నిలబెట్టుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగానే బిజెపి అగ్రనాయకత్వం ఆ పార్టీ అగ్రనేత, కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జిగా నియమించింది. ప్రధాన్‌తోపాటు కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్, ఉత్తర్ ప్రదేశ్ మంత్రి కేశవ్ ప్రసాద్ మౌర్యలను సహ ఇన్‌చార్జులుగా వ్యవహరించనున్నారు. మరో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌ను పశ్చిమబెంగాల్‌కు ఇన్‌చార్జిగా ప్రకటించింది. ఆయనకు తోడుగా, త్రిపుర మాజీ సిఎం బిప్లబ్ కుమార్ దేబ్‌ను నియమించింది. ఢిల్లీకి చెందిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షుడు బైజయంత్ పాండాకు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించింది. పౌరవిమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహుల్ పాండాకు సహాయకారి పనిచేయనున్నాడు.

## సౌదీ గ్రాండ్ ముఫ్తీ కన్నుమూత

**దుబాయి, సెప్టెంబరు 25:** సౌదీ సామ్రాజ్యానికి ఇస్లామిక్ వ్యవహారాల సలహాదారుగా సుమారు రెండు దశాబ్దాలకుపైబడి పనిచేసిన గ్రాండ్‌ముఫ్తీ షేక్ అబ్దుల్ అజజ్ బిన్ అబ్దుల్లా బిన్ మొహ్మద్ ఆల్‌షేక్ కన్నుమూసారు. సౌదీ సామాజిక సరళీకరణకు కృషిచేసిన ఇస్లామిక్ పండితునిగా ఆయనకు పేరు ప్రఖ్యాతులు లభించాయి. గ్రాండ్ ముఫ్తీగా ఆయన సున్నీ ముస్లిం ప్రపంచంలో కీలక పాత్రపోషించారు. మహిళలడ్రైవింగ్‌కుఅనుమతించడాన్ని సినిమా థియేటర్ల ప్రారంభాన్ని, సామాజిక సరళీకరణను సమర్థించారు. ఉగ్రవాదసంస్థల కార్యకలాపాలు తీవ్రంగా వ్యతిరేకించారు. ముఫ్తీ మరణంతో సౌదీ అరేబియా ఒకగొప్ప విజ్ఞాన నిపుణుడిని కోల్పోయిందని సౌదీ రాజాస్థానం ప్రకటన విడుదలచేసింది.

# వితంతువు ఆస్తులు పిల్లలు లేకుంటే భర్త వారసులకే

## సుప్రీం కోర్టు సంచలన తీర్పు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** హిందూ వారసత్వ చట్టంపై సుప్రీం కోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. ఒక హిందూ మహిళ వీలునామా రాయకుండా భర్త, పిల్లలు లేకుండానే చనిపోతే, ఆమె ఆస్తి పుట్టింటి కుటుంబానికి కాకుండా భర్త వారసులకే చెందుతుందని కోర్టు పేర్కొంది. ఈ విషయంలో హిందూ సంప్రదాయాలు, వివాహ వ్యవస్థను పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. హిందూ వారసత్వ చట్టం 1956లోని సెక్షన్ 15(1)(బి)ని సవాల్‌చేస్తూ దాఖలైన ఒక పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ బి.వి. నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తూ.. పిటిషనర్ల వాదనలకు ముందు కొన్ని ముఖ్య విషయాలను గుర్తు చేసింది. "ఇది హిందూ వారసత్వ చట్టం. హిందూ అంటే ఏమిటి, హిందూ సమాజం ఎలా నియంత్రించబడుతుంది, దాని అర్థం ఏమిటో దయచేసి గుర్తుంచుకోండి. మీరు ఆ పదాలను ఉపయోగించడానికి ఇష్టపడకపోవచ్చు కానీ కన్యాదానం జరిగినప్పుడు ఒక మహిళకు గోత్రం మారుతుంది, పేరు మారుతుంది. ఆమెభర్తనుంచి జీవన భృతిని కోరగలదు" అని ధర్మాసనం పేర్కొంది. జస్టిస్ నాగరత్న దక్షిణ భారతదేశంలోని కొన్ని సంప్రదాయాలనుకూడా ప్రస్తావించారు. "దక్షిణ భారత దేశంలో జరిగే వివాహాలలో.. ఒకగోత్రం నుంచి మరొక గోత్రంలోకి మారుతున్నట్లు ఆచార బద్ధంగా ప్రకటిస్తారు. మీరు ఈ వాస్తవాలన్నింటినీ విస్మరించలేరు" అని ఆమె అన్నారు. ఒక మహిళ వివాహం చేసుకున్న తర్వాత చట్టం ప్రకారం ఆమె బాధ్యత భర్త, అతని కుటుంబంపై ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఆమె తన తల్లిదండ్రుల లేదా తోబుట్టువుల నుంచి జీవన భృతిని కోరలేదని గుర్తు చేసింది. ఒకమహిళ వివాహం చేసుకుంటే..చట్ట ప్రకారం ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించింది. అలాగే భర్త, అత్తమామలు, పిల్లలు, భర్త కుటుంబమే ఉంటుందని కోర్టే సమాధానం కూడాచెప్పింది. ఆమె తన సోదరుడిపై జీవన భృతి పిటిషన్ దాఖలు చేయలేదని కూడా వ్యాఖ్యా నించింది. ఒకమహిళకు పిల్లలు లేనట్లయితే.. ఆమె ఎప్పుడైనా వీలునామా రాసుకోవచ్చని జస్టిస్ నాగరత్న తెలిపారు. ఈ చట్టం అన్యాయం, వివక్షతో కూడుకున్నదని సీనియర్ అడ్వకేట్ కపిల్ సిబల్ వాదించారు. "ఒక పురుషుడు వీలునామా లేకుండా మరణిస్తే.. అతని ఆస్తి అతని కుటుంబానికి చెందుతుంది. మరి ఒకమహిళ పిల్లలులేనప్పుడు ఆమె ఆస్తి కేవలం ఆమె భర్త కుటుంబానికి మాత్రమే ఎందుకు చెందాలని ఆయన ప్రశ్నించారు. ఈ వాదనపై ధర్మాసనం స్పందిస్తూ న్యాయనిర్ణయాల ద్వారా వేల సంవత్సరాలుగా ఉన్న సంప్రదాయాలను మార్చడం సరికాదని హెచ్చరించింది.

# పెళ్లికోసమే మతమార్పిడి అయితే చెల్లదు!

## అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు



**అలహాబాద్, సెప్టెంబరు 25:** వివాహం కోసం జరిపే మతమార్పిడి చట్టవిరుద్ధమని తేలితే, ఆ వివాహానికి ఎలాంటి చట్టబద్ధత ఉండదని అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అలాంటి పెళ్లి దానంతట అదే రద్దయిపోతుందని, చట్టం దృష్టిలో వారు భార్యాభర్తలుగా పరిగణించబడరని స్పష్టం చేసింది. ఒక జంట వివాహానికి సంబంధించిన కేసులో ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. హిందూ మతానికి చెందిన చంద్రకాంత, ముస్లిం మతానికి చెందిన మహమ్మద్ బిన్ కాసీం అలియాస్ అక్బర్ ప్రేమించుకున్నారు.

పెళ్లి చేసుకోవడం కోసం చంద్రకాంత ఇస్లాం మతంలోకి మారినట్లుగా ఓ సర్టిఫికెట్‌ను సృష్టించారు. ఖాన్‌కారే ఆలియా అరిఫీయా అనే సంస్థ ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఈ ధ్రువపత్రం జారీ చేసినట్టుగా ఉంది. దాని ఆధారంగా మే 26న ఖాజీ వారికి ముస్లిం సంప్రదాయం ప్రకారం వివాహం జరిపించారు. అయితే, తమ కుమార్తెను మభ్యపెట్టి, నకిలీ సర్టిఫికెట్‌తో మతం మార్చి పెళ్లి చేసుకున్నారని చంద్రకాంత తల్లిదండ్రులు హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు, తమ వివాహంలో ఎవరూ జోక్యం చేసుకోకుండా ఆదేశాలుఇవ్వాలని కాసీంకూడా పిటిషన్ దాఖలు చేశారు. ఈ రెండు పిటిషన్లపై విచారణ జరిపిన న్యాయస్థానం అసలు నిజాన్ని రాబట్టింది. విచారణలో భాగంగా ఖాన్‌కారే ఆలియా అరిఫీయా సంస్థను కోర్టు వివరణ కోరగా, తాము చంద్రకాంతకు ఎలాంటి మతమార్పిడి సర్టిఫికెట్‌ను జారీ చేయలేదని ఆ సంస్థ కార్యదర్శి స్పష్టం చేశారు.

దీంతో సమర్పించిన ధ్రువపత్రం నకిలీదని నిర్ధారణ అయింది. దీని ఆధారంగా మతమార్పిడే చట్టవిరుద్ధమైనప్పుడు, దానిపై ఆధారపడి జరిగిన వివాహం కూడా చెల్లదని న్యాయమూర్తి తీర్పునిచ్చారు. అయితే, ఆ జంట కలిసి జీవించాలనుకుంటే మరో మార్గం ఉందని కోర్టు సూచించింది. మతమార్పిడి అవసరం లేని ప్రత్యేక వివాహ చట్టం కింద వారు తమ పెళ్లిని రిజిస్టర్ చేసుకోవచ్చని, దాని ద్వారా తమ బంధానికి చట్టబద్ధత కల్పించుకోవచ్చని న్యాయస్థానం మార్గం చూపింది.

# ఐరాసలో నాకు అవమానం..

## దర్యాప్తుకోసం సీక్రెట్ సర్వీస్‌కు ట్రంప్ ఆదేశం



**న్యూయార్క్, సెప్టెంబరు 25:** ఐరాస జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు వెళ్లే క్రమంలో ఎదురైన చేదు అనుభవాలపై ట్రంప్ సీరియర్‌గా స్పందించారు. సీక్రెట్ సర్వీస్ దానిపై దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు చేశారు. ఈ విషయాన్ని ట్రూత్ సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 'ఐరాసలో నిన్న నాకు అవమానం జరిగింది. ఒక్కసారి, రెండుసార్లు కాదు.. ఏకంగా మూడు దురదృష్టకర ఘటనలు జరిగాయి. తొలుత పైకి వెళుతున్న ఎస్కలేటర్ ఆగిపోయింది. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదు. అది దాదాపు 15 నిమిషాలు ఆగిపోయింది. కానీ, నా ప్రసంగానికి అద్భుతమైన రివ్యూలు వచ్చాయి' అని పేర్కొన్నారు. ఇక ఆడిటోరియంలోని సౌండ్ సిస్టమ్ ఘోరంగా ఉందని ఎద్దేవాచేశారు. తాను మాట్లాడిన తర్వాత భార్య మెలానియా వైపు చూడగా.. ఆమె ఒక్క ముక్క కూడా వినిపించలేదని పేర్కొన్నారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. ఈ మూడూ ఉద్దేశపూర్వకంగా చేసినవే అని పేర్కొన్నారు. ఈలోపాలపై దర్యాప్తు చేపట్టాలని ఐరాస సెక్రటరీ జనరల్‌కు లేఖ రాస్తానని చెప్పారు. దీనిలో సీక్రెట్ సర్వీస్‌ను భాగస్వామి చేయాలన్నారు. అయితే దీనిపై ఐరాస ప్రతినిధి స్టీఫెన్ దుజారిక్ స్పందిస్తూ.. అమెరికా అధ్యక్షుడి బృందంలోని ఓ విడియోగ్రాఫర్ ట్రంప్-మెలానియాను ఎదుటినుంచి చిత్రీకరిస్తూ ఎస్కలేటర్ సేఫ్టీ వ్యవస్థను పొరబాటున నొక్కి ఉండొచ్చని తమ దర్యాప్తులో భావిస్తున్నామన్నారు. భార్య మెలానియాతో కలిసి సర్వప్రతినిధి సభకు వచ్చిన ఆయన.. సమావేశ ప్రాంగణానికి చేరుకునేందుకు ఎస్కలేటర్ ఎక్కారు. వారిద్దరూ అలా అడుగుపెట్టారో, లేదో ఆ యంత్రం హఠాత్తుగా ఆగిపోయింది. వారు కాస్త తూలినట్లయ్యారు. దీంతో ఒక్క క్షణం అంతా బిత్తరబోయారు. మెలానియా కాస్త చొరవగా మెట్లెక్కి వెళ్లారు. ఆమె వెంటే ట్రంప్ అడుగులు వేశారు. ఈ విషయాలను ఆయన సమావేశంలో ప్రస్తావించారు. 'ఈ రోజు రెండు విషయాలు ప్రతికూలంగా జరిగాయి. ఒకటి చెత్త ఎస్కలేటర్.. రెండోది పనిచేయని టెలిప్రాంప్టర్. థాంక్యూ వెరీమచ్' అంటూ వ్యంగ్యంగా ప్రసంగాన్ని ప్రారంభించారు.

## జుబిన్‌గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తునకు సిట్ ఏర్పాటు: అసోం సిఎం మహంత

**గువాహతి, సెప్టెంబరు 25:** అస్సామీ గాయకుడు జుబిన్‌గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపించేందుకు అస్సాం ప్రభుత్వం 10 మంది సభ్యులతో సిట్ ఏర్పాటుచేసింది. సిఐడి స్పెషల్ డైరెక్టర్ జనరల్ ఎంపి గుప్తా ఈ సిట్‌కు నేతృత్వం వహిస్తారు. నిర్దిష్టమైన వ్యవధిలోపు సమగ్ర నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వశర్మ ఆదేశాలు జారీచేసారు. గార్గ్ మృతికి సంబంధించి ఎవరి ప్రమేయం ఉన్నప్పటికీ ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. గార్గ్ మృతదేహంనుంచి సేకరించిన నమూనాలను సిఎఫ్ఎస్ఎల్‌కు పంపించామని సమగ్ర పరీక్షల నివేదిక వచ్చినతర్వాత మరింత వేగం పుంజుకుంటుందన్నారు. సిట్‌కు దర్యాప్తులో పూర్తిస్వేచ్ఛనిస్తున్నట్లు తెలిపారు. గార్గ్ తన స్నేహితులు, సహచరులతో ఈత కొడతుండగానే సముద్రంలో మునిగి చనిపోయారని చెపుతున్నారు. ఇందుకు సంబంధించి అస్సాంరాష్ట్రం మొత్తంగా కనీసం 54 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. దీనితో సిఎం గార్గ్ మృతిపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. గాయకుడు, గీతరచయిత, నటుడు, చిత్రనిర్మాత అయిన 52 ఏళ్ల జుబిన్‌గార్గ్ ఈనెల 19 నుంచి 22వరకూ ఈశాన్య ఉత్సవాలు నిర్వహించేందుకు సింగపూర్‌కు వెళ్లారు. అస్సాం పారిశ్రామికవేత్త శ్యాంకను మహంతా ఈ వేడుకలను నిర్వహించారు. ఆరోగ్యం సజావుగా లేకున్నా గార్గ్‌ను ఈతకొట్టేందుకు ఎవరు అనుమతించారన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. సిట్‌దర్యాప్తుపై గార్గ్ సతీమణి, ఫ్యాషన్ డిజైనర్ గరిమా సైకియా గార్గ్ స్పందించారు. అస్సాం ప్రభుత్వం, దర్యాప్తుపైనా తనకు పూర్తి నమ్మకం ఉందని అన్నారు.

# సంక్షిప్తంగా..

## ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడికి ఐదేళ్లు జైలు, లక్ష యూరోల జరిమానా



**పారిస్, సెప్టెంబరు 25:** ఫ్రాన్స్ మాజీ అధ్యక్షుడు నికోలస్ సర్కోజీకి ఐదేళ్ల జైలు శిక్ష పడింది. అంతర్జాతీయ వేదికపై లిబియా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి బదులుగా అక్రమ నిధులు పొందడానికి గడాఫీతో ఒప్పందం కుదుర్చుకున్నారని సర్కోజీపై ఆరోపణలొచ్చాయి. చట్టవిరుద్ధమైన నిధులపై లిబియాతో నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు పారిస్ కోర్టుగా దోషిగా తేల్చింది. ఐదేళ్లు జైలు విధిస్తూ గురువారం తీర్పు వెలువరించింది.లక్ష యూరోల జరిమానా విధించింది. అవినీతితో సహా ఇతర ఆరోపణల నుంచి సర్కోజీని నిర్దోషిగా ప్రకటించారు. గడాఫీతో అలాంటి ఒప్పందం కుదుర్చుకున్నారని లేదా లిబియా పంపిన డబ్బు సర్కోజీ ప్రచార ఖజానాకు చేరుకుందని అనడానికి ఎటువంటి రుజువు లేదని న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు. నికోలస్ సర్కోజీకి శిక్ష విధించడంఅంటే, అతను అప్పీలు దాఖలు చేయాలావద్దా అనే దానితో సంబంధం లేకుండా సర్కోజీ జైలుకు వెళ్లాల్సి ఉంటుంది. కోర్టు తీర్పు అనంతరం నికోలస్ సర్కోజీ మీడియాతో మాట్లాడుతూ, తాను నిర్దోషినని, కోర్టు తనకు ఐదేళ్లు జైలు శిక్ష విధించిన తీర్పుపై అప్పీలు చేస్తానని అన్నారు.

## ఇండియాకు పెద్ద అభిమానినే కానీ..: అమెరికా మంత్రి క్రిస్‌రైట్

**న్యూయార్క్, సెప్టెంబరు 25:** తమ అద్భుత మిత్ర దేశమైన భారత్‌తో అమె రికా ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలని కోరుకుంటున్నట్లు అగ్రరాజ్య ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ తెలిపారు. ఉభయ దేశాల మధ్య ఇంధన, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసే అంశంపై భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్‌తో చర్చించినట్లు వెల్లడించారు. న్యూయార్క్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో క్రిస్ రైట్ ఈ వ్యాఖ్యలుచేశారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోలు అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. 'నేను భారత్‌కు పెద్ద అభిమానిని. ఆ దేశమంటే మాకు చాలా ఇష్టం. ప్రపంచం లోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింత పెంచుకునేందుకు మేం ఎదురుచూస్తున్నాం. అయితే, ప్రస్తుతం ఆ దేశం మరో విషయంలో (రష్యా చమురు కొనుగోలును ఉద్దేశిస్తూ) చిక్కుకుంది' అని క్రిస్ రైట్ అన్నారు.

## మిగ్ - 21 వీడ్కోలులో స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 25:** వాయుసేన తన ఒకప్పటి తురుపుముక్క మిగ్-21 ఫైటర్ జెట్లకు ఘనంగా తుది వీడ్కోలు పలికేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ క్రమంలో స్క్వాడ్రన్ లీడర్ ప్రియాశర్మ పేరు వార్తల్లో నిలిచింది. వాయుసేన చీఫ్ ఎపి సింగ్‌తో పాటు చివరి సార్టిలో పాల్గొనే పైలట్లలో ఈమె కూడా ఒకరు. సెర్మోనియల్ ఫ్లైపాస్ట్‌కు నిర్వహించిన రిహార్సల్స్‌లో ప్రియాశర్మ పాల్గొన్నారు. పాంథర్స్‌గా పిలిచే 23వ స్క్వాడ్రన్‌కు చెందిన మిగ్-21లు దీనిలో పాల్గొననున్నాయి. రాజస్థాన్‌లోని ఝున్‌ఝున్‌ను జిల్లాకు చెందిన ప్రియ ఇంజనీరింగ్ తర్వాత తండ్రి అడుగుజాడల్లోనే నడిచి వాయుసేనలో చేరారు. తన బ్యాచ్‌లో ఆమె ఒక్కరే మహిళ కావడం విశేషం. 2018లో 2018లో దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో ప్రియాశర్మ గ్రాడ్యుయేషన్ చేశారు.

## పదిరోజుల్లో కేజివాల్‌కు ఇంటిని కేటాయిస్తాం: కేంద్రం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు పది రోజుల్లోగా ప్రభుత్వ నివాసం కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు తెలియజేశారు. గురువారం వర్చువల్‌గా కోర్టు విచారణకు హాజరైన ఆయన జస్టిస్ సచిన్ దత్తాకు హామీ ఇచ్చారు. 'ఈరోజు నుంచి పది రోజుల్లోగా ఆయనకు (కేజ్రీవాల్) తగిన వసతి కేటాయిస్తాం. మీరు నా స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయవచ్చు' అని అన్నారు. కాగా, 2024 అక్టోబర్‌లో ఢిల్లీ సిఎం పదవినుంచి వైదొలిగిన అరవింద్ కేజ్రీవాల్, ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లోని అధికార నివాసాన్ని ఖాళీచేశారు. నాటినుంచి మండి హౌస్ సమీపంలోని మరో పార్టీసభ్యుడి అధికారిక గృహంలో ఆయన నివసిస్తున్నారు.

## హాస్టల్ భవనంపైనుంచి దూకి ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్య

**పాట్నా, సెప్టెంబరు 25:** ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ప్రిన్సిపాల్ వేధిస్తున్నట్లు విద్యార్థులుఆరోపించారు. బీహార్ రాజధాని పాట్నా సమీపంలోని చాంది ఇంజినీరింగ్ కాలేజీలో ఈ సంఘటనజరిగింది. ముంగేర్ జిల్లాలోని బరియార్‌పూర్ బ్లాక్‌కు చెందిన ఇంజినీరింగ్ రెండో ఏడాది విద్యార్థిని 20 ఏళ్ల సోనమ్ కుమారి సివిల్ ఇంజనీరింగ్ చదువుతోంది. బుధవారంరాత్రి హాస్టల్ బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడింది. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ నందన్, స్టూడెంట్లను వేధించడంతోపాటు బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. సోనమ్ రక్తం మడుగుల్లో అరగంట పడి ఉన్నప్పటికీ కాలేజీవాహనంలో ఆమెను హాస్పిటల్‌కుతరలించేందుకు ప్రిన్సిపాల్ నిరాకరించినట్లు విమర్శించారు.తర్వాత స్థానికఆసుపత్రికి తరలించగా అప్పటికేఆమెమరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు.

# సింధుజలాలు ఉత్తరాదికి మళ్లించే భారీ ప్రాజెక్టుకు శ్రీకారం



## డిపిఆర్ తయారీ ఎల్అండ్‌టికి అప్పగింత

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** ఉత్తరాది రాష్ట్రాల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సింధూ నదీ వ్యవస్థలో భారీ మార్పులకు కేంద్రంలో మోడీ సర్కారు సిద్ధమైంది. సింధూ నదిపై భారీ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టి 2029 ఎన్నిలకు ముందే సిద్ధం చేసే దిశగా అడుగులు వేస్తోంది. సింధూ నది వ్యవస్థలో భాగమైన సింధు, దాని ఉపనది బియాస్‌ను కలుపుతూ 14 కి.మీ పొడవైన సొరంగం నిర్మించేందుకు డిపిఆర్ సిద్ధమవుతోంది. ప్రాజెక్ట్ సమగ్రనివేదిక తయారీ బాధ్యతలను ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ లార్సెన్ అండ్ టుబ్రో (ఎల్ అండ్ టి)కి అప్పగించారు. మొత్తం 113 కి.మీ. పొడవైన కాల్వ ద్వారా సింధూ నది జలాలను ఉత్తరాది రాష్ట్రాలకు మళ్లించే అంశాన్ని కూడా సమీక్షించినట్టు తెలుస్తోంది. ప్రపంచ బ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య 1960లో సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరింది. ఈ ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి తర్వాత 'నీళ్లు, రక్తం కలిసి ప్రవహించలేవు' అని పేర్కొంటూ ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా భారత్ నిలిపివేసింది. అప్పటి నుంచి సింధూ నదీ జలాల వాటాను పూర్తిగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఇవి కార్యరూపం దాల్చేలా ఇంటర్ బేసిన్ సింధు జలాల బదిలీ పథకం కింద ఒక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్ట్‌ను ప్రభుత్వ అత్యున్నత స్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌లో అత్యంత సవాల్‌గా నిలిచేది 14 కిలోమీటర్ల సొరంగం నిర్మాణం అని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాంటి సొరంగానికి పర్వత రాళ్లపై సవివరంగా అధ్యయనం అవసరం ఉంటుంది. రాళ్ల బలహీనంగా ఉన్న ప్రాంతాల్లో సొరంగాన్ని పైపుల ద్వారా వేయాల్సి ఉంటుంది. దీనిపై ప్రభుత్వానికి డీపీఆర్ నివేదిక అందిన తర్వాతే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయి. త్వరగా, సురక్షితంగా సొరంగ తవ్వకానికి బోరింగ్ మెషీన్లు, రాక్ షీల్డ్ టెక్నాలజీని వినియోగించాలని ప్రతిపాదించారు. జమ్మూ కశ్మీర్ కథువా జిల్లాలోని ఉఝూ బహుళార్థకసాధక ప్రాజెక్ట్‌కు ఈ సొరంగాన్ని అనుసంధానం చేసి, రావి ఉప నది ఉఝూ నదినుంచి నీటిని బియాస్ బేసిన్‌లోకి తరలిస్తారు. ఈ సొరంగంతో రావిబియాస్ సట్లెజ్ వ్యవస్థ సింధు బేసిన్‌తో అనుసంధానమవుతుంది. దీని ద్వారా సింధూ నది జలాల్లో భారత్ తన వాటాను గరిష్టంగా వినియోగించుకునే అవకాశం లభిస్తుంది. అధికార వర్గాల అంచనాల ప్రకారం ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి మూడు నుంచి నాలుగేళ్ల పడుతుందని, 2028 నాటికి సిద్ధం కావచ్చని అంటున్నారు. దీనికి రూ.నాలుగునుంచి ఐదువేల కోట్ల వరకు వ్యయమవుతుందని అంచనా.

26-09pg6exHMNWJQE 10_26-09pg6exHMNWJQE.qxd 9/25/2025 10:37 PM Page 1






అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల కోసం నిర్మించిన భవన శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన స్పీకరు అయ్యన్నపాత్రుడు

# అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల భవనం

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** అసెంబ్లీ ప్రాంగణంలో చీఫ్ విప్, విప్‌ల కోసం నిర్మించిన భవనాన్ని శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గురువారం ఉదయం ప్రారంభించారు. ఆ భవనంలో చీఫ్ విప్, విప్‌ల కోసం 16 క్యాబిన్‌లు, అదే విధంగా డైనింగ్, మీడియా పాయింట్ ఏర్పాటు చేశారు. భవన ప్రారంభ సందర్భంగా అయ్యన్న మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈ భవనాన్ని పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి. నారాయణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ల సహకారంతో పూర్తి చేయగలిగామని తెలిపారు. సుమారు రూ.5 కోట్ల అంచనాతో నిర్మాణం చేపట్టగా కేవలం రూ.3 కోట్ల 67 లక్షల వ్యయంతో పూర్తి చేశారని వివరించారు. ఈ భవన నిర్మాణం పూర్తి చేయడంలో సహకరించిన మంత్రులు నారాయణ, పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మీడియా పాయింట్‌కు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రి డాక్టర్ పి.నారాయణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, శాసనసభ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్, సూర్యదేవర, విప్పు ఆంజనేయులు, రెడ్డప్ప మాధవి, ఇతర శాసనసభ్యులు పాల్గొన్నారు.

# వైసిపి హింసను ప్రోత్సహిస్తోంది!



**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగించిందని టిడిపి ఎంఎల్ఏ యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసి ప్రజల్ని ఇబ్బందు లకు గురిచేశారని చెప్పారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డుపై హత్య మార్చారని తెలిపారు. పల్నాడు ప్రాంతంలో టిడిపి కార్యకర్తలు గ్రామాల్లో ఉండలేని పరిస్థితి కల్పించారన్నారు. శాంతిభద్రతలపై శాసనసభలో జరిగిన లఘు చర్చలో యరపతినేని మాట్లాడారు. 'వైకాపా హయాంలో వ ఎ ఖ్య లో ఆ ల ం అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సోమిరెడ్డి వంటి వారిపై అక్రమ కేసులు పెట్టారు. టిడిపి కార్యకర్తలపై కేసులు పెట్టి వేధించారు. 2019-24 మధ్య రాష్ట్రంలో దాదాపు 90 మంది కార్యకర్తలు హత్యకు గురవ్వగా... 250 మంది గాయ పడ్డారు. వందలాది మహిళలు అత్యాచారాలకు గురయ్యారు.

# బొబ్బిలిలో గ్రోత్ సెంటర్ అభివృద్ధికి చర్యలు



**- పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** బొబ్బిలిలో గ్రోత్ సెంటర్ అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. గ్రోత్ సెంటర్‌లో అవకతవకలపై శాసనసభలో బొబ్బిలి ఎమ్మెల్యే రంగారావు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన మిచ్చారు. మినీ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు ఎవరైనా ముందుకు వస్తే సహకరిస్తామన్నారు. వైకాపా హయాంలో అడ్డగోలుగా ఇచ్చిన యూనిట్లనను రద్దు చేస్తామని తెలిపారు. గ్రోత్ సెంటర్‌లో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటును పరిశీలిస్తామని వివరించారు. ఇక శాసనమండలి ప్రశ్నోత్తరాల్లోను మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 3,48,891 మంది ఉపాధి కల్పించామని, ఇందులో మెగా డిఎస్సీ ద్వారా 15,941 ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. దీనిని వైసిపి సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము ప్రైవేట్ సంస్థలకు భూములు కేటాయింపులు ద్వారా కల్పించిన ఉద్యోగాలు గురించి అడిగామని, మంత్రి ఇచ్చిన సమాధానానికి ఆ ప్రశ్నకు పొంతన లేదని వారు అన్నారు. దీనికి జవాబుకు ఇచ్చిన అనుబంధం 2లో 1,46,890 ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని పొందుపరిచామని మంత్రి భరత్ చెప్పారు. ఆ సమాధానం కూడా తమకు అందలేదని, తాము ఎన్ని ఉద్యోగాలు ఇప్పటిదాకా వచ్చాయో చెప్పాలని అడిగామంటూ వైసిపి సభ్యులు ఆందోళనకు దిగారు. ఆ సమయంలో కొంత గందరగోళం నెలకొంది. అంతకుముందు వైసిపి సభ్యులు మాధవరావు మాట్లాడుతూ ఇండోసోల్ కంపెనీకి రూ.42వేల కోట్లు, బిపిఎల్ అనే కంపెనీకి రూ.72 వేల కోట్లు ప్రోత్సాహకాల రూపంలో ప్రభుత్వం సబ్సిడీ ఇస్తోందని తెలిపారు. కంపెనీలకు కల్పించే ఈ సబ్సిడీని ప్రభుత్వం ఎక్కడి నుంచి తెస్తోందో చెప్పాలన్నారు. లులూ అనేది షాపింగ్ మాల్ అని, ఆ కంపెనీ మలేషియాలో ఇప్పటికే దివాలా తీసిందన్నారు. అలాంటి కంపెనీకి విశాఖపట్నం, విజయవాడల్లో అత్యంత ఖరీదైన స్థలాలను ఎలా అప్పగిస్తారని నిలదీశారు. ప్రైవేట్ సంస్థలకు భూములు కేటాయించే సమయంలో స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

# మహిళలకు గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి

**● ఉచితంగా కుట్టుమిషన్, సర్టిఫికెట్ అందజేత ● గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి కల్పనకు కృషి ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** మహిళా సాధికారితలో భాగంగా టైలరింగ్‌లో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు రాష్ట్రంలోని వివిధ గార్మెంట్ పరిశ్రమల్లో ఉపాధి కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. శాసన సభా సమావేశాల్లో ఆరో రోజు గురువారం ఎమ్మెల్యే బత్తుల బాల రామకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత పైవిధంగా సమాధానమిచ్చారు. మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు అని, ప్రతి ఇంటి నుంచి మహిళను పారిశ్రామిక వేత్తగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో మహిళల సంక్షేమానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 2019-24 మధ్య అప్పటి ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని గాలికొదిలేసిందన్నారు. మళ్లీ సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా, ఏపీ బీసీ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి మహిళల జీవనోపాధి నిమిత్తం ఉచిత టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. 90 రోజుల పాటు టైలరింగ్ శిక్షణ అందజేస్తున్నామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడమే కాకుండా సర్టిఫికెట్ కూడా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో మహిళల కుట్టు శిక్షణ విజయంతంగా నిర్వహిస్తున్నామని, శిక్షణ పట్ల మహిళల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. శిక్షణకు హాజరయ్యే మహిళలను ఫేషియల్ రికగ్నేషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) హాజరు తీసుకుంటున్నామన్నారు. మహిళల ఉపాధి కల్పనకు ఏపీ స్కిల్ డవలప్‌మెంట్‌తో కలిసి పనిచేస్తున్నామన్నారు. పలు గార్మెంట్ సంస్థల యాజమాన్యాలతో మాట్లాడి, టైలరింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి సవిత సభకు వెల్లడించారు.

## దసరా నుండి దీపావళి వరకు

# జిఎస్టీ 2.0 ప్రయోజనాలపై ప్రత్యేక ప్రచారం

**సచివాలయం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు జిఎస్టీ 2.0 ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు అనగా దసరా నుంచి దీపావళి వరకు ప్రత్యేక ప్రచార అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. జిఎస్టీ 2.0ప్రయోజనాలపైకార్యదర్శులకు అవగాహన కల్పించేందుకు గురువారం రాష్ట్ర సచివాలయంలో సెన్సిటైజేషన్ సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల కార్యదర్శులు,శాఖాధిపతులు వారి శాఖలకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమాన్ని తీసుకెళ్లి విజయవంతంగా నిర్వహించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని సీఎస్ విజయానంద్ ఆదేశించారు.

# ధైర్య లక్ష్మీదేవిగా ఆదిలక్ష్మీ అమ్మవారు



**రాపూరు (నెల్లూరు), సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి పట్టమహిషి అయిన శ్రీ అధిలక్ష్మీ అమ్మవారికి నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలు నాల్గవ రోజైన గురువారం అమ్మవారికి శ్రీ ధైర్య లక్ష్మీదేవి అలంకారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి పట్టువస్త్రాల సమర్పణ, పూలాంగి సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారి ఉత్సవ మూర్తికి పాలు, పెరుగు, నెయ్యి, తేనె, పంచదార, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలు, పండ్ల రసాలతో ప్రత్యేకంగా స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. అమ్మవారి మూలమూర్తికి పూలాంగి సేవ, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పద్మపీఠోత్సవం, ఆస్థాన సేవ నిర్వహించారు. తదుపరి అమ్మవారికి ధైర్య లక్ష్మీదేవి అలంకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, సీనియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీనారాయణ, ఆలయ ప్రధానార్చకులు గుండ్లూరు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, ముఖ్య అర్చక స్వామి గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి,వినోద్ స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, సాయి స్వామి, నాగరాజు స్వాములు, ఉభయకర్తలుగా పల్లమాల రమేష్ శ్రీలిత, పీర్ల పెంచల నరసయ్య యాదవ్ బ్రదర్స్, రాపూరి ప్రభాకర్ రెడ్డి అనిల సింగానిలు వ్యవహించారు.

## పూజతో దేవి కరుణా కటాక్షాలు

నవరాత్రులలో ఏకాగ్రతతో దేవిని పూజించడం ద్వారా అమ్మ కరుణా కటాక్షాలు లభిస్తాయని భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తెలిపారు. పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలోని మణిద్వీప మహా సంస్థానంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో నాల్గవ రోజైన గురువారం ఉదయం 5 గంటలకు గర్భాలయంలోని శ్రీ లలితాంబికా దేవి, శ్రీ మహా లక్ష్మీదేవి, శ్రీ మహా సరస్వతీ దేవిలకు,శ్రీ మహా గణపతి, శ్రీ సుబ్రమణ్యేశ్వరల స్వాములకు అభిషేకాలు, సుప్రభాత సేవ నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు ఆశ్రమ వ్యవస్థాపకరాలు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి తన స్వహస్తాలతో అభిషేకాలు, విశేష అర్చనలు, కమలార్చనలు, మహా మంగళ హారతులు నిర్వహించి, భక్తులకు దేవి నవరాత్రుల ప్రాముఖ్యతను అనుగ్రహ బాషణం చేశారు. 9.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఆశ్రమంలోని యాగశాలలో శ్రీ మహా గణేశ హోమం, శ్రీ లలితా సహస్రనామ హోమం, శ్రీ ఛండీ హోమం, నవగ్రహ శాంతి హోమం, శ్రీ లక్ష్మీ నృసింహ హోమం,శ్రీ గురు దక్షిణా మూర్తి మూలమంత్ర హోమం, శ్రీ మేధా దక్షిణా మూర్తి హోమం, శ్రీ దత్తాత్రేయ హోమాలు నిర్వహించి భగవతి విజయేశ్వరీ దేవి పూర్ణహుతిని హోమ గుండాలలో సమర్పించారు. సాయంత్రం 6.30కి మణి ద్వీప మహా సంస్థానంలో సామూహిక శ్రీ లలితా సహస్రనామ కుంకుమార్చన, రాత్రి శ్రీ లలితాంబికా దేవికి శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరీ దేవి అలంకారం నిర్వహించి, అశ్వ వాహనంపై ఆశ్రమంలోని మాఢవీదులలో క్షేత్రోత్సవం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ముగ్గురమ్మలను దర్శించుకుని పూజలు నిర్వహించారు.



పెంచలకోనలోని శ్రీ మాతృదేవి విశ్వశాంతి ఆశ్రమంలో అమ్మవారికి మహా మంగళ హారతులు నిర్వహిస్తున్న దృశ్యం

# స్వచ్ఛభారత్ ప్రతి ఒక్కరి సంకల్పం కావాలి

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: స్వచ్ఛ భారత్ ప్రతిఒక్కరి సంకల్పంగా మారాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. గురువారం ఉదయం బారాషహీద్ దర్గా ప్రాంగణంలో నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛతహి సేవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల, మున్సిపల్ కమిషనర్ నందన్, కార్పొరేషన్ ఉద్యోగులు, సచివాలయాల సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని పరిసరాలను శుభ్రం చేశారు. దర్గా ప్రాంగణమంతా కలియ తిరుగుతూ చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను శుభ్రం చేసిన కలెక్టర్ ప్రతిఒక్కరిలో స్వచ్ఛభారత్ స్ఫూర్తి నింపారు.

# అరుదైన, ప్రాణరక్షక శస్త్రచికిత్స

**శ్వాసనాళం వరకు వ్యాపించిన పాపిల్లరీ థైరాయిడ్ క్యాన్సర్‌కి విజయవంతమైన శస్త్రచికిత్స**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ఇటీవల 52 ఏళ్ల మహిళకు శ్వాసనాళం (ట్రాకియా) వరకు వ్యాపించిన అరుదైన, సంక్లిష్టమైన పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా కేసును శస్త్రచికిత్స ద్వారా మణిపాల్ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. రక్తంతో దగ్గు (హీమోప్టిసిస్)తో ఆస్పత్రిని సంప్రదించిన ఈ రోగికి, మొత్తం థైరాయిడ్ గ్రంథి (టోటల్ థైరాయిడెక్టమీ), మధ్య మెడ లింఫ్ నోడ్ల తొలగింపు (సెంట్రల్ కంపార్ట్‌మెంట్ నెక్ డిసెక్షన్), శ్వాసనాళం భాగం తొలగింపు (ట్రాకియల్ రిసెక్షన్), తిరిగి కుట్టివేసే (ప్రైమరీ అనాస్టమోసిస్) వంటి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలు నిర్వహించారు. రోగిని మొదట రక్తస్రావం, శ్వాసలో ఇబ్బందులను పరిశీలించారు. సీటీ స్కాన్‌లో ట్రాకియాలో గడ్డ గుర్తించబడింది. మొదట ఇది ట్రాకియల్ అడినోకార్సినోమా అని అనుమానించగా, ఆపై వివరమైన ఇమ్యునోహిస్టో కెమిస్ట్రీ పరీక్షలు ఇది పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమా అని నిర్ధారించాయి. పీఈటీసీటీ స్కాన్‌లో శరీరంలోని ఇతర భాగాలకు వ్యాప్తి లేనందున, శస్త్రచికిత్సే ఉత్తమ చికిత్స అని తేల్చారు. ఆంకాలజీ, పాథాలజీ, రేడియాలజీ, సర్జరీ నిపుణులు బృందం మణిపాల్ ట్యూమర్ బోర్డు సమీక్ష అనంతరం, శస్త్రచికిత్స జాగ్రత్తగా ప్రణాళికాబద్ధంగా నిర్వహించింది. ట్యూమర్ శ్వాసనాళంలోకి విస్తరించినప్పటికీ, శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యింది. హిస్టోపాథాలజీ రిపోర్ట్ ప్రకారం ఇది అధునాతన దశలోని పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమాఅని నిర్ధారించబడింది. మణిపాల్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజీ డాక్టర్ వి. ధర్మేంద్ర కుమార్ మాట్లాడుతూ, ఇది తాము చేసిన అత్యంత క్లిష్టమైన థైరాయిడ్ క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో ఒకటి. పాపిల్లరీ థైరాయిడ్ కార్సినోమాలో ట్రాకియల్ ఇన్‌వాల్‌మెంట్ చాలా అరుదు. శస్త్రచికిత్స నైపుణ్యంతో పాటు బహుళ విభాగాల సమన్వయం కలగలిసి పూర్తి ట్యూమర్ తొలగింపునకు, దీర్ఘకాలిక జీవనావకాశాలకు దోహదపడ్డాయి. రోగి వేగవంతంగా కోలుకోవడంలో, మా సమగ్ర క్యాన్సర్ సేవల నైపుణ్యాన్ని చూపిస్తుంది" అని అన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి త్వరగా కోలుకున్నారు. ఆపై మిగిలి ఉండే సూక్ష్మ కణాలను నాశనం చేయడానికి అధిక మోతాదు రేడియోధార్మిక అయోడిన్ (ఐ131) చికిత్స అందించారు. ఈ సందర్భంగా మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ రామాంజనేయ రెడ్డి మాట్లాడుతూ, అత్యంత అరుదైన, అధునాతన స్థాయి క్యాన్సర్ కేసులను కూడా సుదీర్ఘ ప్రణాళిక, కచ్చితత్వంతో చికిత్స చేయగల సామర్థ్యం తమకు ఉందని ఈ విజయం మరోసారి నిరూపించిందన్నారు.



# కూష్మాండ అలంకారంలో దుర్గమ్మ

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. గురువారం ఆలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు 'కూష్మాండదేవి అలంకారం' ఆకట్టుకుంది. దసరా ఉత్సవాలను అమ్మవారి ఆలయంతో పాటు ఆలయంలో వెలసిన బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు, అలంకారాలు నిర్వహించారు. కాగా దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రతి రోజూ బంగారు చీరతో అలంకారం నిర్వహించారు. ఇక ముత్యాలమ్మ ఆలయంలో వెలసిన మూలవిరాట్టుకు, ఏడుగంగమ్మల ఆలయంలో అమ్మవారికి 'కుష్మాండ అలంకారం' నిర్వహించారు. ఈ ఆలయాలకు మహిళా భక్తులు తండోపతండాలుగా హాజరై పూజలు నిర్వహించారు. గురువారం ఆలయానికి విశేష సంఖ్యలో మహిళా భక్తులు హాజరౌతారని భావించిన శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయాధికారులతో సమీక్షించారు. చిన్న ఆలయాల పర్యవేక్షకులు లక్ష్మయ్య, ఈశ్వరయ్యలకు సూచనలు చేస్తూ వచ్చిన భక్తుల మనోభావాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అలాగే ప్రసాదాలు పుష్కలంగా ఏర్పాటు చేయాలని సూచించారు.

**భవాని మాతలతో ఆలయాలు కళ కళ:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది భవాని మాల ధరించిన మహిళలు, పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మాలధరించిన వారు వేకువ జామున స్నానమాచరించి పట్టణ నడిబొడ్డులోని కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మ, ముత్యాలమ్మ గుడివీధిలోని ముత్యాలమ్మ, ఏడుగంగమ్మల ఆలయంలో దర్శనానికి వస్తున్నారు. ఆలయాలు కళకళ లాడుతున్నాయి.

# నారా బ్రాహ్మణి రాహు, కేతు పూజలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం నారాబ్రాహ్మణి మహిమాన్విత రాహుకేతు దోష నివారణ పూజలు జరిపించుకున్నారు. రాష్ట్ర ఐటి శాఖ నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి కుమారుడు వేవాన్ష్‌లు స్వామి అమ్మవార్ల దర్శనానికి వచ్చారు. వారికి ఆలయ దక్షిణ గోపురం వద్ద డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి, ఏఈవో మోహన్ సారథ్యంలో వేదపండితులతో స్వాగతం పలికారు. ఆలయంలోని సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించారు. తరువాత వారికి స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా బ్రాహ్మణి శ్రీకాళహస్తిలోని శిల్పకళను చేసి ఆశ్చర్యం వ్యక్తం చేసారు. ఇక క్షేత్ర ప్రాశస్త్యం గురించి పూజారులు, వేదపండితులను అడిగి తెలుసుకున్నారు. దక్షిణామూర్తి ఆలయం వద్ద ఆమెకు వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు. తరువాత ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డిచే స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో విద్యాసాగర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సుదర్శనం నాయుడు, ఏపీఆర్‌వో రవి, హరియాదవ్, వేదపండితులు కరుణాకర్ గురుకుల్, అర్ధగిరి ప్రభాకర్‌శర్మ, శ్రీనివాస గురుకుల్, అవినాష్‌లు తదితరులు పాల్గొన్నారు.



నారా బ్రాహ్మణికి స్వామి వారి చిత్రపటం అందిస్తున్న దృశ్యం

# జీవనశైలి వ్యాధుల చికిత్సకు రూం నంబరు 222

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** భోధనాస్పత్రుల్లో వైద్యసేవల కోసం వెళ్ళేవారు ఓపీ(అవుట్ పేషెంట్) గది నంబర్ల ఆధారంగానే ఆయా విభాగాలకు చేరుకోవాల్సి ఉంటుంది. దీని కోసం ఒక్కో ఆస్పత్రిలో ఒక్కో ఓపీ గది కేటాయిస్తుంటారు. అయితే జీవనశైలి సంబంధిత వ్యాధుల చికిత్సకు వెళ్ళే వారి కోసం మాత్రం రాష్ట్రవ్యాప్తంగా '222' అనే ప్రత్యేక ఓపీ నెంబరుతో సేవలు అందిస్తున్నారు. రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాల్లో ఉన్న భోధనాస్పత్రులన్నింటా ఈ సంఖ్యతోనే ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్లను నిర్వహిస్తున్నారు. అసంక్రమిత వ్యాధి బాధితులకు ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, అస్పత్రులకు వచ్చేవారు గందరగోళానికి గురికాకుండా ఇలా చేస్తున్నారు. ప్రతి సోమ, బుధవారాల్లో ఊబకాయం, పోషకాహార లోపం, బీపీ, మధుమేహం తదితర జీవనశైలి సంబంధిత వ్యాధులకు చికిత్సలు అందిస్తారు. వాటి బారిన పడకుండా వివిధ రకాల థెరపీలపై అవగాహన కల్పిస్తారు. ప్రతి మంగళ, గురువారాల్లో నోటి గర్భాశయ ముఖద్వార, రొమ్ము క్యాన్సర్ బాధితులకు వైద్యసేవలు అందిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన క్యాన్సర్ అనుమానితులను నేరుగా ఇక్కడికి పంపించి నిపుణులతో పరీక్షిస్తున్నారు. ఈ యూనిట్‌లో సేవల కోసం భోధనాస్పత్రిలో ఓపీ చీటీ రాయించుకోనవసరం లేదు. ఎన్‌సీడీ సర్వేలో గుర్తించిన వారికి పీహెచ్‌సీ వైద్యులు ఓ పింక్ రిఫరల్ స్లిప్ ఇస్తారు. దానిని పట్టుకుంఒని నేరుగా వచ్చేస్తే వైద్యులు చికిత్స అందిస్తారు.



విలేకరులతో మాట్లాడుతున్న చిత్తూరు ప్రీతం, వేలూరు నర్వీ ఆస్పత్రుల వైద్యులు

# చిత్తూరులో వేలూరు నర్వి ఆస్పత్రి వైద్య సేవలు

**చిత్తూరుహెల్త్, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** తమిళనాడు వేలూరులో ప్రసిద్ధి చెందిన నర్వి ఆస్పత్రి వైద్య సేవలు ఇకపై చిత్తూరులో అందుబాటులోకి రానున్నాయని ప్రీతం ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. చిత్తూరు ప్రీతం ఆస్పత్రిలో గురువారం వేలూరు నర్వి ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గుండె రోగులు, గుండె సంబంధిత వ్యాధులు వున్న వారికి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రీతం ఆస్పత్రి నిర్వాహకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, నర్వీ హాస్పిటల్ కార్డియాక్ సర్జన్లు డాక్టర్ వినాయక్ శుక్లా, డాక్టర్ రేజార్జ్, నరంబిల్ సర్జన్ డాక్టర్ డాక్టర్ లోకేష్, విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు పరిసర ప్రాంతాల నుండి తమిళనాడు వేలూరులోని నర్వి ఆస్పత్రికి అత్యధిక రోగులు చికిత్స కోసం వస్తుంటారని, వారి సౌలభ్యం కోసం ప్రీతం ఆస్పత్రిలో నర్వి ఆస్పత్రి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. ప్రతి నెలలో రెండు రోజులు నర్వి ఆస్పత్రి వైద్యులు ప్రీతం ఆస్పత్రిలో ఓపిలు నిర్వహించి రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారన్నారు. ఆపరేషన్లు వేలూరు నర్వి ఆస్పత్రికి తీసుకెళ్ళి ఆపరేషన్లు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నర్వి ఆస్పత్రి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శరవణన్ రామన్, ప్రీతమ్ ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సరమట్టపల్లెలో హెరిటేజ్ చిల్లింగ్ సెంటర్

**గంగవరం, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి గురువారం చిత్తూరు జిల్లా గంగవరం మండలం సరమట్టపల్లెలో హెరిటేజ్ ఫుడ్స్ చిల్లింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం హెరిటేజ్ సంస్థ ద్వారా రోజుకు 18 లీటర్ల పాలను దేశంలోని 9 రాష్ట్రాల్లో 9వేల గ్రామాల నుండి 3లక్షల మంది రైతుల ద్వారా సేకరిస్తున్నామని తెలిపారు. చిత్తూరు జిల్లాలోనే రోజుకు 2 లక్షల లీటర్ల పాలు సేకరిస్తున్నామని వివరించారు. పలమనేరు, పరిసర ప్రాంతాల రైతుల సంక్షేమం కోసం ఈ చిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, ఇది మొదట 10 వేల లీటర్ల సామర్థ్యంలో ప్రారంభమై త్వరలో 20 వేల లీటర్లకు పెరుగుతుందన్నారు. మహిళా సాధికారతపై ప్రత్యేక దృష్టితో ఈ సెంటర్‌లో 100 శాతం మహిళలే పనిచేస్తారని ప్రారంభ దశలో 26 గ్రామాలకు సేవలు అందించి త్వరలో 60 గ్రామాలకు విస్తరించనున్నట్లు తెలిపారు. గత 33 ఏళ్ళుగా హెరిటేజ్ సంస్థ ద్వారా సమయానికి పాల బిల్లులు చెల్లిస్తున్నామని, ఒక్క చిత్తూరు జిల్లాలోనే ఏడాదికి రూ.300 కోట్లకు పైగా పాల బిల్లులు అందజేస్తున్నట్లు విరించారు. రైతు సంక్షేమం కోసం కంపెనీ ఉచిత జిపిఎ బీమా, పశుబీమా సేవలు, ఉచిత వైద్యశిబిరాలు, పశుదాణా సరఫరా, రుణ సహాయం వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 27 కుటుంబాలకు బీమా క్లైమ్ రూపంలో రూ.32.11 లక్షల సహాయం అందించామన్నారు. హెరిటేజ్ పాలసేకరణ శాఖ అధిపతి రామ్మోహన్‌రావు, జోనల్ హెడ్ గోపాల క్రిష్ణన్, రైతు సంక్షేమ అధికారి భానోత్ శ్రీను, రీజనల్ హెడ్ సర్వోత్తమరెడ్డి ఆపరేషన్ హెడ్ హరిబాబు, ఏరియా మేనేజర్ ఆదినారాయణ, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చిత్తూరు జిల్లా హెరిటేజ్ చిల్లింగ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి

# పర్యాటక ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు

**- కొత్త పర్యాటక విధానం అమలుకు మార్గదర్శకాలు**

**విజయవాడ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ రాష్ట్ర పర్యాటక విధానం 2024-29 అమలుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేసింది. ఈ మార్గదర్శకాలను అనుసరించి పర్యాటక ప్రాజెక్టలను మొత్తం ఆరు క్యాటగిరీలుగా ప్రభుత్వం విభజించింది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, భారీ, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులుగా పేర్కొంది. రూ.కోటి నుంచి రూ.500 కోట్లకు పైగా పెట్టుబడులను దృష్టిలో పెట్టుకొని ఈ వర్గీకరణం చేసింది. ఇప్పటికే ఉన్న పర్యాటక ప్రాజెక్ట్‌ల్లో కనీసం 25శాతం స్థిర పెట్టుబడి, 20శాతం సామర్థ్యం పెంపు జరిగితే అలాంటి వాటిని విస్తరణ ప్రాజెక్టులుగా గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తారు. ఇప్పటికే ఉన్న ప్రాజెక్ట్‌లో కనీసం 25శాతం కొత్త స్థిర పెట్టుబడి, 20శాతం సామర్థ్యం పెంపు జరిగితే అలాంటి వాటిని విస్తరణ ప్రాజెక్టులుగా గుర్తించి ప్రోత్సాహకాలు అందిస్తారు. పెంపు జరిగితే వైవిధ్యమైన ప్రాజెక్టుగా పరిగణిస్తారు. ఈ ఉద్యోగాలు తప్పనిసరిగా ఏపీలోనే ఉండాలి. ఈ నెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా మార్గదర్శకాల వివరాలతో పుస్తకాలు ఆవిష్కరించనున్నారు. పర్యాటక రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడులు ఆకర్షించేందుకు కూటమి ప్రభుత్వం గత 15 నెలల్లో అనేక కీలక నిర్ణయాలు తీసుకుంది. పర్యాటక విధానాన్ని ప్రకటించడంతో పాటు పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించింది. పన్నులు, విద్యుత్తు రిజిస్ట్రేషన్లపై స్టాంపు డ్యూటీ తదితర అంశాల్లో పెద్ద ఎత్తున రాయితీలు ప్రకటించింది. పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టే వారు రాయితీలు ఎలా వినియోగించుకోవాలి. ఇందుకోసం జత చేయాల్సిన పత్రాలు, ఇతర ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు పొందేందుకు అనుసరించాల్సిన విధానం తదితర వివరాలను మార్గదర్శకాల్లో పర్యాటక శాఖ పేర్కొంది.

26-9P□g7exHMNWJQE GV_26-9P□g7exHMNWJQE.qxd 9/26/2025 12:34 AM Page 1





# బతుకమ్మకుంట పునరుద్ధరణ శభాష్

## మంత్రి కొండా సురేఖతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రి కొండా సురేఖతో గురు వారం సచివాయలంలోని అటవీ శాఖ మంత్రి ఛాంబర్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ భేటీ అయ్యారు. బతుకమ్మ కుంట పునరుద్ధరణ విషయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను మంత్రి సురేఖ అభినందించారు. బతుకమ్మకుంట పునరుద్ధరణకు శభాష్ అంటూ కితాబు ఇచ్చారు. అయితే, తన పరిధిలో ఉన్న ఎండోమెంటు శాఖలోని భూముల పరిరక్షణకు హైడ్రా సాయం అవసరమని మంత్రి గుర్తు చేయగా... సీఎం అనుమతితో చర్యలు తీసుకుంటామని రంగనాథ్, మంత్రి సురేఖకు వివరణ ఇచ్చారు. దేవాదాయ శాఖ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని పరిక్షించేందుకు ఇప్పటికే డీజీపీఎస్ సర్వే చేపడుతున్నట్టు చెప్పారు. అందు కోసం ప్రభుత్వ పరంగా... శాఖ పరంగా కావాల్సిన సాంకేతిక అంశాలపై దృష్టి సారిస్తామని చెప్పారు. హైడ్రా వచ్చాక చేపట్టిన పనుల వివరాలను రంగనాథ్... మంత్రికి సమగ్రంగా వివరించారు. అయితే, మంచి పనులు చేసే సందర్భంగా కొన్ని ఇబ్బందులు ఎదరవుతాయని... కానీ, సామూహిక ప్రయోజనంలో భాగంగా చేశారని మంత్రి సురేఖ కొనియాడారు. హైడ్రా చేస్తున్న పనులు రానున్న కాలంలో అందరికీ తెలుస్తాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ వరంగల్ నాలాల ఆక్రమణలను కూడా రంగనాథ్‌తో చర్చించారు. వాటిని పరిష్కరించేందుకు తమకు సహకరించాలని అన్నారు. అందుకు ఆయన సుముఖత తెలిపారు. కాగా, బతుకమ్మ కుంట వేడకులకు మంత్రి సురేఖను, రంగనాథ్ ఆహ్వానించారు.

# పునరుద్ధరించబడిన బతుకమ్మకుంటకు నేడు సిఎం రేవంత్ ప్రారంభం

## మాజీ పిసిసి అధ్యక్షుడు విహెచ్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** కెసిఆర్ అనుచరుడి కబ్జానుంచి విముక్తిచేసి పునరుద్ధరించబడిన బతుకమ్మకుంటను శుక్రవారం సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారని మాజీ పిసిసి ప్రసిడెంట్ మాజీ ఎంపి వి. హనుమంతరావు తెలిపారు. గాంధీ భవన్‌మాజీ ఎంపీ హనుమంతరావు మాట్లాడుతూ బతుకమ్మ కుంటను కాపాడిని ఘనత సిఎం రేవంత్ రెడ్డికి, హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు దక్కుతుందని అన్నారు. రాజీవ్ గాంధీని ప్రధానిని చేయాలని ఆరోజు నేను కోరాను. ఇప్పుడు రాహుల్ గాంధీ కూడా ప్రధాని కావాలని కోరుకుంటున్నా, రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే దేశ ప్రజలకు న్యాయం జరుగుతది అని ఆయన అన్నారు.

బతుకమ్మ కుంటను కాపాడాలని కెసిఆర్‌ను కలిసిన కానీ ఆయన అనుచరుడే కబ్జా చేశాడు కాబట్టిసప్పుడు చేయలేదని ఆరోపించారు. బతుకమ్మ కుంటను కాపాడడానికి పోరాటం చేసి సీఎం రేవంత్ రెడ్డి బతుకమ్మకుంటను కాపాడి పునరుద్ధరణ చేశాడు. శుక్రవారం బతుకమ్మకుంటను సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభోత్స వానికి మహిళలు పెద్దఎత్తున బతుకమ్మలతో వచ్చి నీరాజనాలు పట్టాలని కోరారు.

# పాలిథిలిన్ పైపులు, ఉత్పత్తుల పరిశ్రమపై బిఐఎస్ దాడులు

## ధ్రువీకరణ లేని రూ.3 లక్షల విలువైన ఉత్పత్తుల జప్తు : డైరెక్టర్ పివి.శ్రీకాంత్

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:** బిఐఎస్ ధ్రువీకరించిన ఐఎస్ఐ మార్కు లేని ఉత్పత్తులను చేశారన్న సమాచారంతో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) హైదరాబాద్ శాఖ అధికారులు రాంపల్లి, మేడ్చల్ మల్కా జిగిరి పరిశ్రమపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బీఐఎస్ ధ్రువీకరణ పొందని పాలిథిలిన్ పైపులు గుర్తించి సీజ్ చేసినట్లు బిఐఎస్ డైరక్టర్ పివి.శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరా బాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ ఆదేశాలతో బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ సుజాత తమ్మడి, డిప్యూటీ డైరెక్టర్ కెవిన్, సీనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్ యమ్. శివాజీ, వి సురేందర్, అటెండర్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. రాంపల్లి, మేడ్చల్ మల్కాజిగిరి లో ఉన్న ఓ పరిశ్రమలో బుధవారం బీఐఎస్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దాదాపు రూ.3 లక్షల పైగా విలువైన 2485 మీటర్లు ఉత్పత్తులకు బీఐఎస్ ధ్రువీకరణ లేదని గుర్తించినట్లు తెలిపారు. ఐఎస్ఐ మార్క్ లేని, నకిలీ ఐఎస్ఐ ముద్ర ఉన్న ఉత్పత్తులను జప్తు చేసినట్లు వెల్ల డించారు. వీటిలో 32 ఎంఎం, 40 ఎంఎం, 75ఎంఎం పైపులు తదితర వస్తువులను జప్తు చేసి కేసు నమోదు చేయ నున్నట్లు వెల్లడిం చారు. బీఐఎస్ అనుమతి పొందకుండా వస్తు వులు తయారు చేసినా, విక్రయించినా, నిల్వ చేసినా కఠిన చర్యలు తప్పవని బీఐఎస్ హైదరాబాద్ శాఖాధిపతి పీవీ శ్రీకాంత్ వెల్లడించారు. భారతీయ ప్రమాణాలపై ప్రతీ ఒక్క వినియోగ దారుడూ అవగాహన కలిగి ఉండాలని, బీఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యతా ప్రమా ణాలను గుర్తించాలని, ఉల్లంఘనలను గుర్తిస్తే అదే యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు.

## అన్నపర్రు సచివాలయంలో తహశీల్దార్ ఆకస్మిక తనిఖీ

పెదనందిపాడు సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త పెదనందిపాడు మండలము లోని అన్నపర్రు గ్రామ సచివాలయం ను గురువారం పెదనందిపాడు తహసీల్దార్ హేనాప్రియ ఆకస్మిక తనిఖీ చేశారు .సచివాలయము లో గల అనేక రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఉద్యోగుల పనితీరు మెరుగు పరచుకోవాలని తెలిపారు. సచివాలయం ఆవరణ ను కూడా స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర సూత్రములకు లోబడి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం వారు చేపట్టు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు తెలియజేయు విధముగా గ్రామ సచివాలయం నందు పోస్టర్లు అంటించవలెను అని ఆదేశించారు. తహసిల్దారు వెంట కార్యాలయ సిబ్బంది ఉన్నారు

## కోటనెమలిపురిలో స్వస్థినారి ...స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం



రాజుపాలెం, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మండలంలోని కోటనెమలిపురి గ్రామంలో స్వస్థినారి ...స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని డాక్టర్ ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రామంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ బిజెపి నాయకులు కోటిరెడ్డి రామలింగయ్య, వెంకట్రావు, రమణారెడ్డి, తిరుపతయ్య, కోటారెడ్డి, బాలిరెడ్డిలు వైద్య శిబిరాన్ని పర్యవేక్షించారు. జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ పద్మజా, డాక్టర్ ఆర్.శ్రీనివాస్, డాక్టర్ స్వర్ణలత, డాక్టర్ కాంచన వైద్య పరీక్షలను నిర్వహించారు.

## నూతన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ప్రవీణ్ అభినందన



అమరావతి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : పెదకూరపాడు నియోజకవర్గంలో డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయులుగా ఎంపికైన 76 మందికి గురువారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గం విద్యారంగంలో మరింత ముందుకు సాగేందుకు కొత్తగా ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు కృషి చేయాలని సూచించారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైన సేవ అన్నారు. పిల్లలకు పాఠాలు నేర్పించడంతో పాటు వారిని సన్మార్గంలో నడపించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో తీసుకువస్తున్న సంస్కరణలతో నియోజకవర్గం ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలియజేశారు.

## పిహెచ్‌డి ప్రదానం



విజయవాడ,సెప్టెంబరు 25,ప్రభాతవార్త: ఆంగ్ల అధ్యాపకురాలిగా సింగరేణి కాలరీస్ విమెన్స్ డిగ్రీ కళాశాల,కొత్తగూడెం కళాశాలలో పనిచేస్తున్న జి.మంజుల నాగార్జున యూనివర్సిటీలో ఇంగ్లీషు విభాగపు ఆచార్యులు జి.చెన్నారెడ్డి పర్యవేక్షణలో 'ఎక్స్‌ప్లోరింగ్ అమెరికన్ డ్రీం ఇన్ ది సెలక్ట్ పొయట్రీ ఆఫ్ బాబ్ డైలాన్: ఎస్టడీ అనే అంశంపై పరిశోధన చేసి పిహెచ్‌డి పట్టాను అందుకున్నారని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ వి.సుధాకర్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా మంజులను పలువురు అభినందించారు.

# సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా మళ్లీ డి.రాజా

## సెంట్రల్ కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా నారాయణ

## కమిటీ సభ్యులలో ఎపి నుంచి పి.దుర్గాభవాని

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 25:** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ ప్రధాన కార్యదర్శిగా డి రాజా తిరిగి ఎన్నికయ్యారు. చండిగడ్‌లో జరిగిన పార్టీ 25వ జాతీయ మహాసభల్లో రాజాను మరోసారి జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. జాతీయ మహాసభలు ఈ నెల 21 నుంచి 25 వరకు చండిగడ్‌లో జరిగాయి. మహాసభల్లో 11 మంది జాతీయ కార్యదర్శులు, 31 మంది ఎగ్జిక్యూటీవ్ కమిటీని ఎన్నుకున్నారు. సెంట్రల్ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్‌గా డాక్టర్ కె నారాయణను ఎన్నుకున్నారు. జాతీయ కార్యదర్శిగా పల్లా వెంకటడ్డిని ఎన్నుకోగా.. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును జాతీయ కార్యవర్గంలోకి తీసుకున్నారు. సిపిఐ జాతీయ సమితిలో తెలంగాణ రాష్ట్రానికి సముచిత స్థానం లభించింది. సిపిఐ జాతీయ కార్యదర్శిగా పల్లా వెంకట్ రెడ్డి తొలిసారిగా ఎన్నికయ్యారు. ఇప్పటి వరకు జాతీయ కార్యదర్శివర్గంలో తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ ఎంపి సయ్యద్ అజీజ్ పాషా తప్పుకున్నారు. నల్లగొండ జిల్లాకు చెందిన పల్లా వెంకట్ రెడ్డి ఎఐఎస్ఎఫ్ నుంచి తన ప్రస్థానాన్ని ప్రారంభించి జాతీయ కార్యదర్శిగా ఎదిగారు. ఆయన సిపిఐ ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహించారు.

ఆయన గతంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడిగా, 2004లో మునుగోడు నియోజకవర్గం నుంచి శాసనసభ సభ్యులుగా ఎన్నికయ్యారు. అలాగే సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కూడా వ్యవహరించారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ జాతీయ కార్యవర్గంలోకి ఎన్నికయ్యారు. అలాగే కంట్రోల్ కమిషన్ సభ్యులుగా తెలంగాణ రాష్ట్రం నుంచి ఎం.డి.యూసుఫ్ ఎన్నికయ్యారు. కంట్రోల్ కమిషన్ సభ్యులుగా ఆయన జాతీయ సమితికి శాశ్వతాహ్వానితులుగా ఉంటారు. రాష్ట్రం నుంచి సిపిఐ జాతీయ సమితికి పది మంది సభ్యులు ఎన్నికయ్యారు. కూనంనేని సాంబశివరావు,పశ్య పద్మ,పల్లా వెంకట్ రెడ్డి, తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు, ఇ.టి.నర్సింహా, బాగం హేమంతరావు, కలవేన శంకర్, ఎం.బాలనర్సింహా, ఎస్.కె.సాబీర్ పాషా ఉన్నారు. క్యాండిడేట్ సభ్యుడుగా పాల్మాకుల జంగయ్య ఎన్నికయ్యారు. వారిలో ఎస్.కె.సాబీర్ పాషా, పాల్మాకుల జంగయ్య తొలిసారిగా ఎన్నికయ్యారు.

## గాంధీ శిల్పబజార్‌ను సందర్శించిన సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్: ఆలపాటి సురేష్ కుమార్



ఆలపాటి సురేష్ కుమార్‌ను సత్కరిస్తున్న చేతివృత్తుల అభివృద్ధి కమీషన్, అపిటికో సంస్థల ప్రతినిధులు

**విజయవాడ, సెప్టెంబర్ 25. ప్రభాతవార్తప్రతినిధి:** చేతివృత్తుల,చేనేత కళాకారుల ఉత్పత్తులను ప్రజలకు చేరువ చేయడంలో చేతివృత్తుల అభివృద్ధి కమీషన్, అపిటికో సంస్థలు చేస్తోన్న కృషిని సి.ఆర్.మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ ప్రశంసించారు. స్థానిక మెరిస్టెల్లా కాలేజి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తోన్న "గాంధీ శిల్ప బజార్" ను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాల వృత్తి కళా కారులు, చేనేత కళాకారుల ఉత్పత్తులను ఆయన ఆసక్తిగా తిలకించారు. ఆయా ఉత్ప త్తుల తయారీలో వారి వారి అనుభవాలను,సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా వృత్తి కళాకారులకు శ్రమకు తగిన ప్రతిఫలం అందుతుందో లేదో అడిగి తెలుసుకున్నారు. పశ్చిమ బెంగాల్ కు చెందిన బాటిక్‌పెయింటింగ్ వస్త్ర ఉత్పత్తులను చైర్మన్ పరిశీలించారు. అనంతరం తూరుగోదావరి జిల్లా ఉప్పాడ కు చెందిన "జాంధని" చేనేత వస్త్రాల ప్రత్యేకతలను ఆయన అడిగితెలుసుకున్నారు. చీర రెండువైపులా ఒకే విధంగా దారపు పోగులు కనపడకుండా నాణ్యత కలిగి ఉండడం ఆ వస్త్రాల ప్రత్యేకతగా ఉత్పత్తిదారులు చైర్మన్ కు వివరించారు. ఇటీవల ఢిల్లీలో యేర్పాటు చేసిన ప్రదర్శనలో ఇటువంటి చీరలు రెండు రాష్ట్రపతి కొనుగోలుచేశారని వారు తెలిపారు. అదేవిధంగా మన్యం జిల్లాకు చెందిన ఖిసవరఖి గిరిజనుల చేతివృత్తుల కళాకారులు నైపుణ్యంతో తయారు చేసిన వస్త్రాలను, పెయింటింగ్ లను ఆయన తిలకించారు. తెలంగాణా కు చెందిన ఖిలేసుఖి కళాకారుల ఉత్పతులను, హైదరాబాద్ కు చెందిన గాజుల తయారీదారులు ఉత్పత్తులను ఆయన ప్రశంసించారు. ప్రదర్శనలో 86 స్టాళ్లలో వివిధ రాష్ట్రాల చేతి ఉత్పత్తుల కళాకారులు, చేనేత కళాకారులు పాల్గొని, తమ ఉత్పత్తుల అమ్మకాలు కోన సాగిస్తున్నారని, అపిట్కో వైస్ ప్రెసిడెంట్ శ్రీ ఐ.ఎస్. రావు, సీనియర్ కన్సల్టెంటు శ్రీ పి.డి. సుధాకర్ లు చైర్మన్ కు వివరించారు. వృత్తి కళాకారుల ఉత్పత్తులకు సరైన ధరలు అందించేందుకు వీలుగా ఆర్టిసాన్ ప్రొడ్యూసర్ కంపెనీలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. చేతివృత్తుల కళలు ప్రస్తుత తరం తో ఆగి పోయే ప్రమాదం వుందని, దీన్ని నివారించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్టు వారు వివరించారు. చేతి వృత్తుల కళా కారుల కోసం ఏర్పాటుచేసిన క్లస్టర్లను ఒకసారి సందర్శించాలసిందిగా వారు చైర్మన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో సి.ఆర్.మీడియా అకాడమీ మేనేజర్ శ్రీ ఎం.భాస్కర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాత్యాయనీదేవిగా దుర్గమ్మ - శ్రీశైలం, అన్నవరం దేవస్థానాల నుండి పట్టువస్త్రాలు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త** సకల లోకాల రక్షణకు అవతరించిన శ్రీ కాత్యాయని దేవిగా బెజవాడ దుర్గమ్మవారు గురువారం భక్తులను అనుగ్రహించారు. కాత్యాయన మహర్షి తపఃఫలితంగా ఆవిర్భవించిన కాత్యాయనిదేవిగా దుర్గమ్మవారిని సాయంత్రం 5 గంటలవరకు 66,313 మందిదర్శించుకున్నారని ఇఓ వికె శీనా నాయక్ తెలిపారు. 18,028 మంది అమ్మవారి అన్నప్రసాదం స్వీకరించారని ఇఓ తెలిపారు. విఐపిల దర్శనాలతో సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. గురువారం సాయంత్రానికి రు.29లక్షల ఆదాయం వచ్చిందన్నారు. భక్తులకందుతున్న సౌకర్యాలను కలెక్టర్ లక్ష్మిషా, సబ్‌కలెక్టర్, ఆర్డీవో కావూరి చైతన్య, దేవదాయ శాఖ కమీషనర్, ఇఓ లు పరిశీలిస్తు తగు చర్యలు తీసుకున్నారు. దుర్గమ్మవారికి శ్రీశైలం, అన్నవరం పుణ్యక్షేత్రాల నుండి గురువారం పట్టువస్త్రాలు అందించారు. శ్రీశైలం దేవస్థానం ఇఓ శ్రీనివాస్, అన్నవరం దేవస్థానం ఇఓ సుబ్బారావు తమ బృందాలతో కలిసి పట్టువస్త్రాలను ఆలయానికి తీసుకురాగా ఇఓ వికె శీనా నాయక్ వారికి మంగళవాయిద్యాలు, మేళతాళాలు, వేదమంత్రపఠనాల నడుమ స్వాగతం పలికి శ్రీ దుర్గమ్మవారి సన్నిధికి తొడ్కొనివెళ్ళారు. అక్కడప్రత్యేక పూజలు చేసిన అనంతరం వారికిదుర్గమ్మవారి దర్శనంఏర్పాటు చేసి శ్రీ అమ్మవారి ప్రసాదాలు,శేషవస్త్రం,మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలుపలికారు. దుర్గమ్మవారిని దర్శించుకునే భక్తులకందిస్తున్న సౌకర్యాలను కలెక్టర్ లక్ష్మిషా, సబ్‌కలెక్టర్ ఇలక్కియ పరిశీలిస్తూ పలు సూచనలందిస్తున్నారు. శ్రీ



దుర్గమ్మకు కుంకుపూజ



ముద్దాడ రవిచంద్రకు దుర్గమ్మవారి జ్ఞాపిక

కాత్యాయనిదేవిగా దర్శనమిచ్చిన బెజవాడ దుర్గమ్మవారిని పలువురు విఐపిలు గురువారం దర్శించుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయ ప్రిన్సిపల్ సెక్రటరీ ముద్దాడ రవిచంద్ర, ఎంపి అప్పలనాయుడు తదితరులు దుర్గమ్మవారిని దర్శించుకున్నారు.

## మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర



మాచర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జరుగుతున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో మున్సిపల్ కమిషనర్ ధూళిపాళ్ల వేణుబాబు ఆధ్వర్యంలో శానిటరీ సిబ్బంది, సీహెచ్‌సీ సూపరింటెండెంట్ డా॥ కేపీ చారి, డాక్టర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది, స్వామి వివేకానంద సేవాసంసన్థ అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి, రోటరీక్లబ్ మాచర్ల అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్, క్లబ్ సభ్యులు, పట్టణ కౌన్సిలర్‌లతో కలిసి స్వచ్ఛందంగా ఆసుపత్రి పరిసరాలన్నీ శుభ్రం చేశారు. అనంతరం హరితోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిలో మొక్కలు నాటారు. ప్రజలందరూ స్వచ్ఛత పట్ల చైతన్యంతోపాటు, పర్యావరణ హితం కోసం మొక్కలు నాటారు. ప్రజలు స్వచ్ఛత పట్ల చైతన్యంతో ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పట్ల ఆసుపత్రికి వచ్చే రోగులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## చలమయ్య కుటుంబాన్ని పరమర్శించిన ఎమ్మెల్యేలు

మాచర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: మాచర్ల మండలం బెల్లంకొండవారిపాలెం గ్రామంలో టీటీడీ జేఈఓ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి తండ్రి చలమయ్య (85) మృతికి ఎమ్మెల్యేలు గురువారం సంతాపం తెలిపారు. చలమయ్య భౌతిక కాయానికి



మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డితో పాటు ప్రత్తిపాటి పులా ్లరావు, చింత మనేని ప్రభాకర్, భాష్యం ప్రవీణ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలయజేశారు. కార్యక్రమంలో మండల తెదేపా నేతలు, నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాలకు నోడల్ అధికారులు

మాచర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: మాచర్ల పురపాలక పరిధిలోని వార్డు సచివాలయాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఒకటో తేదీనే పంపిణీ చేయడానికి పర్యవేక్షణ అధికారులను నియమించినట్లు పురపాలక సంఘ కమిషనర్ డి.వేణుబాబు తెలిపారు. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ప్రతినెలా 1వ తేదీన ఉదయం 6.30 గంటల నుంచి సచివాలయాల సిబ్బందితో సమర్థవంతంగా పంపిణీ చేసేలా నోడల్ అధికారులను నియమించారు. 1, 2, 3 సచివాలయాలకు సీహెచ్ శ్రీకాంత్, 4, 5, 6, 9 సచివాలయాలకు టీటీసీ ఆశిస్‌కుమార్, 7, 8, 10 సచివాలయాలకు పి.సాంబశివరావు, 11, 12, 13 సచివాలయాలకు బి.వెంకగయ్య, 14, 15, 16 సచివాలయాలకు కంప వెంకటరావు నోడల్ అధికారులుగా విధులు నిర్వహించనున్నారు. వార్డు సచివాలయాల పరిధిలోని క్లస్టర్స్ ద్వారా 101 మంది వార్డు సెక్రటరీలతో 6,394 మంది లబ్ధిదారులకు రూ.2,84,72,000 నగదును పంపిణీ చేయనున్నారు. నిర్ధేశించిన సమయానికి బట్వాడా సిబ్బంది పింఛను పంపిణీ చేసే యాప్‌లో లాగిన్ అయి త్వరితగతిన పింఛన్లు పంపిణీ చేసే విధంగా పర్యవేక్షించనున్నారు.

## సత్తెనపల్లిలో దసరా శరన్నవరాత్రులు



సత్తెనపల్లి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : పట్టణంలోని వడ్డవల్లి పెద్దబొడ్డురాయి సెంటర్‌లో లలితాంబికదేవి శరన్నవరాత్రి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారు కాత్యాయిని దేవి అలంకరణలో భక్తులకు దర్శనమి చ్చారు. వెంకటపతికాలనీలో వేంచేసియున్న శ్రీలక్ష్మి అమ్మవార్ల పీఠం నందు దసరా మహోత్సవాలలో భాగంగా నాల్గవ రోజు అమ్మవారు కాత్యాయినిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.


## వివాహ మహోత్సవానికి హాజరైన డాక్టర్ 'గజ్జల'



సత్తెనపల్లి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : మండలం లోని రెంటపాళ్ళ గ్రామంలో ఏకుల పెద్దమత్తయ్య - రాణిల కుమారుడు శ్యామ్‌సోన్ వివాహ కార్యక్రమానికి వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్‌రెడ్డి గురువారం హాజరయ్యారు. కొర్లకుంట వెంకటేశ్వర్లు, కె.శివశంకర్, గాబ్రీన్, చంద్రయ్య, కుప్పయ్య, ఇస్మాయిల్ ఉన్నారు.

## 'తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించాలి'

సత్తెనపల్లి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : తడి, పొడి చెత్తలను వేర్వేరుగా అందించాలని గురువారం శిక్షణా కార్యక్రమంలో అధికారులు తెలియజేశారు. అమరావతి, అచ్చంపేట, బొల్లాపల్లి, దాచేపల్లి మండలాల నుండి




నూతనంగా ఎంపికైన కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్స్‌కు ఇన్‌చార్జి ఎంపిడివో పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమాన్ని పట్టణంలో నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి రోజూ గ్రామాలలో హరిత రాయబారులతో వెంట ఉండాలన్నారు. చెత్త సేకరణ సమయంలో నివాసితులకు తగిన సూచనలు చేయాలన్నారు. డిఆర్‌పి నరసింహానాయక్, డిప్యూటీ ఎంపిడివో షేక్ ఎ రెహమాన్, సర్పంచ్ బలిజేపల్లి రమాదేవి, కార్యదర్శులు కృష్ణప్రసాద్, రమాదేవి పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి రూ.లక్ష విరాళం

అమరావతి, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : అమరావతిలోని అమరేశ్వరస్వామి దేవస్థాన ఆవరణలో



బాల చాముండికా సమేత దేవాలయానికి గుంటూరుకు చెందిన చతుర్వేదుల శ్రీనివాసశాస్త్రీ రూ.లక్ష విరాళాన్ని గురువారం అందించారు. ఆలయంలో జరిగే అన్నదాన కార్యక్రమానికి ఈ మొత్తాన్ని ఆలయ అధికారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు.

## మెగా డిఎస్సీతో నిరుద్యోగ యువత కల సాకారం చేసిన ఘనత ఎన్డీయే కూటమిదే : ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు క్రైమ్, సెప్టెంబర్ 25,ప్రభాతవార్త : మెగా డిఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసే మహోత్సవం ఏపి సచివాలయ ప్రాంగణంలో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్యఅతిథులుగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్,బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ హాజరయ్యారు.పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 58మంది అభ్యర్థులకు ఎమ్మెల్యే మాధవి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయబడ్డాయి.పశ్చిమ నియోజకవర్గానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన 3మంది డీఎస్సీకి ఉత్తీర్ణులు అవ్వడంతో వారిని ఎమ్మెల్యే మాధవి ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ మెగా డిఎస్సీ నిర్వహించిన ఘనత పూర్తిగా ఎన్డీయే కూటమి ప్రభుత్వానిదే.గతంలో ఎన్నడూ లేని విధంగా 5.3లక్షల మంది అభ్యర్థులు మెగా డీఎస్సీ పరీక్షలకు హాజరయ్యారు. అదేవిధంగా ..సీఎం చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన వేంటనే తొలి సంతకం మెగా డీఎస్సీపై చేశారు.విద్యా శాఖమంత్రి నారా లోకేష్ ఎన్ని అడ్డంకులు ఎదురైనా కేవలం 150రోజుల్లోరికార్డు స్థాయిలో డిఎసీ ్స నిర్వహించి నియామక పత్రాలు అందజేయడం చరిత్రలో నిలిచిపోతుంది అని మాధవి పేర్కొన్నారు.

## వర్సిటీలో ఫార్మాశిస్టుల దినోత్సవం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబరు25, ప్రభాతవార్త: వర్సిటీలోని ఫార్మశీ కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఫార్మాశిస్టుల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి థింక్ హెల్త్ - థింక్ ఫార్మాశిస్ట్ అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎ.ప్రమీళారాణి మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరి ఆరోగ్య సంరక్షణకు ఫార్మాశిస్టుల పాత్ర కీలకమన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతీ ఒక్కరు క్రమశిక్షణతో కూడిన జీవనశైలి అలవర్చుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డా.రవిశంకర్ రెడ్డి, డా.అన్నపూర్ణ, డా.సుజనా, డా. మస్తానమ్మ, డా.ప్రవల్లిక, డా.గాయత్రీ రమ్య, డా.విజయ్‌కిషోర్, డా.పి.రవి, ప్రొఫెసర్ తేజోమూర్తి, ప్రొఫెసర్ జ్యోతిర్మయి తదితరులు పాల్గొన్నారు.

---

## పెద్దగొట్టిపాడు లో పొలంబడి

ప్రత్తిపాడు సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త): మండలంలోని గొట్టిపాడు గ్రామంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కేంద్రీయ సస్యరక్షణ కేంద్రం ప్లాంట్ ప్రొటెక్షన్ సహాయ అధికారి వై. మానస మరియు మండల వ్యవసాయ అధికారి షేక్.సుగుణ బేగం హాజరైనారు. షణ్ముఖ వీహెచ్ఎ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది. .

## పెదనందిపాడులో దసరా ఉత్సవాలు

పెదనందిపాడు సెప్టెంబర్ 25 (ప్రభాతవార్త) పెదనందిపాడు లో దసరా వేడుకల సందర్భంగా దేవాలయాలు విద్యుత్ దీప కాంతులతో వెలిగిపోతున్నాయి. దేవాలయాలలో అమ్మవారి అలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. రామ సీతమ్మ. నాగలక్ష్మి ౖ. పార్వతి. చెన్నకేశవరావు. సత్య హర్ష. తడవర్తి సురేష్ బాబు. దాసరి సత్యనారాయణ. వసుంధర దేవి. సుబ్రహ్మణ్యం. కిషోర్. వీరేంద్ర గుప్తా. అర్జున్ రావు. శ్రీధర్. శేఖర్. రమాదేవి. ధనలక్ష్మి ౖ. పద్మ. కళావతి. తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా శిబిరాన్ని సద్వినియోగపరచుకోండి

పెదనందిపాడు.సెప్టెంబరు 25: (ప్రభాతవార్త) తేళ్ళ నారాయణ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో దసరా సెలవులను పురస్కరించుకుని గురువారం నుండి పిల్లలకు శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమని విద్యార్థులు ఈ శిబిర్యాన్ని సద్వినియోగపరుచు పోవాలని ఎస్టీయూ జిల్లా నాయకులు గేరా మోహన్ రావు అన్నారు. తొలుత ఈ శిబిరాన్ని మోహనరావు ప్రారంభించి మాట్లాడారు. పిల్లలు ఈ శిబిరంలో ఆటలు, పాటలు, లెక్కలు, ఇంగ్లీషు, సైన్స్, జనరల్ నాలెడ్జి లాంటివి నేర్చుకోవాలని కోరారు.

26-09pg10 final 10_26-09pg10 final.qxd 9/25/2025 10:41 PM Page 1



ఆట

## ప్రపంచ ఆర్చరీ ఛాంపియన్‌షిష్:
# హర్విందర్ నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** పారాలింపిక్ ఛాంపియన్ హర్విందర్ సింగ్ ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్‌ల నుంచి వైదొలిగాడు. దక్షిణ కొరియాలోని గ్వాంగ్జులో గురువారం జరిగిన 2025 ప్రపంచ ఆర్చరీ పారా ఛాంపియన్‌షిప్‌లో అనారోగ్యం కారణంగా పారాలింపిక్ ఛాంపియన్ హర్విందర్ సింగ్ వ్యక్తిగత ఎలిమినేషన్ రౌండ్ నుండి నిష్క్రమించాడు. రెండుసార్లు పారాలింపిక్ పతక విజేత రికర్వ్ ఆర్చర్ తన తొలి వ్యక్తిగత ప్రపంచ పతకాన్ని సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. కానీ దురదృష్టవశాత్తు, అతను పోటీ నుండి వైదొలగాల్సి వచ్చింది. అలాగే పురుషుల మరియు మహిళల వ్యక్తిగత విభాగాలలో ఆదిల్ మొహమ్మద్ అన్సారీ, శ్రియ జోషి ఇద్దరూ తమ ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లలో ఓడిపోవడంతో డబ్ల్యూ1 విభాగంలో భారత్ మరో ఎదురుదెబ్బను ఎదుర్కొంది. గ్వాంగ్జులో అంతర్జాతీయ అరంగేట్రం చేస్తున్న శ్రియ, చ్చియాకు చెందిన రెండవ సీడ్ సరికా ముసిలోవా చేతిలో ఓడిపోగా, ఆదిల్ చైనాకు చెందిన టాప్ సీడ్ టియాక్సిన్ జాన్ చేతిలో ఓడిపోయింది. శీతల్ దేవి మరియు రాకేష్ కుమార్‌తో సహా అగ్రశ్రేణి భారత కాంపౌండ్ ఆర్చర్లు, అలాగే మహిళల రికర్వ్‌లో పూజా జత్యన్ కూడా రోజు తర్వాత తమ వ్యక్తిగత ఎలిమినేషన్ రౌండ్లను ప్రారంభిస్తారు.

## ఫుట్‌బాల్ ఆసియా కప్‌లో
# భారత్ విజయం
### 1-4 తేడాతో మంగోలియా ఓటమి



**న్యూఢిల్లీ:** ఎఎఫ్‌సి ఫుట్‌బాల్ ఆసియా కప్ 2026 క్వాలిఫయర్స్‌లో మంగోలియాను ఓడించి భారత్ తొలి ఫుట్సల్ విజయం సాధించింది. కువైట్‌లో జరుగుతున్న ఫుట్‌బాల్ ఆసియా కప్ 2026 క్వాలిఫయర్స్ భారత్‌కు అగ్ని పరీక్ష లాంటిది. ఆతిథ్య కువైట్ చేతిలో 1-4 తేడాతో ఓడిన తర్వాత, ఆస్ట్రేలియా చేతిలో 1-10 తేడాతో పరాజయం పాలైంది. కానీ నేడు జరిగిన చివరి గ్రూప్ ఎ మ్యాచ్‌లో ఫుట్‌బాల్ టైగర్స్ మంగోలియాను 3-0 తేడాతో ఓడించి పట్టికలను తిప్పికొట్టింది, ఇది భారత్ యొక్క అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మొట్టమొదటి విజయంగా నమోదైంది. మంగోలియాపై, ఫుట్‌బాల్ టైగర్స్ తన పూర్తి శక్తియుక్తిలను ఉపయోగించి ఆట 17వ నిమిషంలో సియోన్ డిసౌజా గోల్ ఖాతా తెరిచాడు. తదుపరి 33వ నిమిషంలో మరో గోల్ చేశాడు. రెండు నిమిషాల తర్వాత, అన్మోల్ అధికారి మంగోలియన్ గోల్ చేసి మ్యాచ్‌ను ముగించాడు. ఈ మొట్టమొదటి ఫుట్‌బాల్ విజయం అయినప్పటికీ, 14 సంవత్సరాలకు పైగా అంతర్జాతీయ ఫుట్‌బాల్ అనుభవంతో 110వ స్థానంలో ఉన్న మంగోలియన్ జట్టుపై ఈ విజయం భారత్‌కు కీలకంగామారింది.



## జూనియర్ వరల్డ్ కప్‌లో..
## భారత్‌కు తొలి రోజు 5 పతకాలు

**న్యూఢిల్లీ:** భారత్ తమ ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచ కప్ ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించింది. తొలి రోజు గురువారం ఐదు పతకాలతో, స్వదేశంలో భారత్ తన ఆధిపత్యాన్ని నొక్కి చెప్పింది. మహిళల 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ పోడియంను భారత్ కైవసం చేసుకుంది. పురుషుల విభాగంలో రజత, కాంస్య పతకాలను గెలుచుకుంది. 50 మీటర్ల రైఫిల్ ప్రోన్ ఈవెంట్‌లో మహిళా షూటర్లు మూడు పోడియం స్థానాలను కైవసం చేసుకున్నారు. డాక్టర్ కర్ణి సింగ్ రేంజ్స్‌లో జరిగిన ఈవెంట్ ప్రారంభ రోజున పురుషులు రజతం మరియు కాంస్య పతకాలను జోడించారు. యువ అనుష్క థోకూర్ 621.6 స్కోరుతో మహిళల టైటిల్‌ను గెలుచుకుంది. 18 ఏళ్ల ఈ థోకూర్ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో జూనియర్ స్వర్ణం సాధించింది. ఆమె తర్వాతి స్థానంలో 18 ఏళ్ల అన్విక 619.2 పాయింట్లతో రజతం గెలుచుకుంది. 20 ఏళ్ల ఆధ్యా అగర్వాల్ 615.9 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. ఆతిథ్య జట్టు క్లీన్ స్వీప్ చేసింది. పురుషుల ఈవెంట్ కూడా భారతదేశానికి విజయాన్ని తెచ్చిపెట్టింది, దీపేంద్ర సింగ్ షెకావత్ మరియు రోహిత్ కన్యన్ తమ తొలి అంతర్జాతీయ పతకాలను సాధించారు. ఆసియా ఛాంపియన్‌షిప్‌లో 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో పోటీ పడిన దీపేంద్ర, 10 షాట్‌ల ఆరు సిరీస్‌లలో 617.9 పాయింట్లు సాధించి రెండవ స్థానంలో నిలిచాడు. రోహిత్ 616.3 పాయింట్లతో కాంస్యం సాధించాడు. 11 షూటర్ ఫీల్డ్‌లో 618.9 పాయింట్లు సాధించిన ఇండివిజువల్ న్యూట్రల్ అథ్లెట్ షూటర్ కమిల్ నురియాఖ్మెటోవ్‌కు బంగారు పతకం దక్కింది. ఇతర భారతీయులలో, కజకిస్తాన్ ఆసియా ఛాంపియన్‌షిప్‌లో కాంస్య పతక విజేత నితిన్ వాగ్మారే (615.6) ఐదవ స్థానంలో నిలిచారు, కుషాగ్రా సింగ్ (611.6), కునాల్ శర్మ (590.9) వరుసగా ఎనిమిదవ మరియు పదకొండవ స్థానంలో నిలిచారు.

## ఆసియా కప్:
# నేడు భారత్, శ్రీలంక ఢీ





### సూపర్ ఫోర్‌లో 6వ మ్యాచ్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025, సూపర్ ఫోర్‌లో భాగంగా ఇండియా శ్రీలంక మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ నెల 26వ తేదీ, శుక్రవారం దుబాయ్‌లోని ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో జరుగుతున్న ఆసియా కప్ సూపర్ ఫోర్స్ దశలోని ఆరవ మ్యాచ్‌లో భారత్ లంకేయులతో తలపడనుంది. అయితే టీమిండియా ఇప్పటికే ఫైనల్‌కు చేరుకోగా, శ్రీలంక పోటీ నుండి నిష్క్రమించింది. బంగ్లాదేశ్‌పై 41 పరుగుల తేడాతో సునాయాసంగా విజయం సాధించిన భారత్, సూపర్ ఫోర్స్‌లో రెండు మ్యాచ్‌ల్లో రెండు విజయాలు నమోదు చేసి, అగ్రస్థానంలో తన స్థానాన్ని పదిలం చేసుకుంది. అభిషేక్ శర్మ 37 బంతుల్లో 75 పరుగులు, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ బౌలింగ్ తో జట్టు అజేయంగా నిలిచింది. నాలుగు పాయింట్లు, మంచి నెట్ రన్ రేట్ తో సూర్యకుమార్ యాదవ్ సేన శ్రీలంక మ్యాచ్‌లో తమ కాంబినేషన్లను మెరుగుపరుచుకునే అవకాశంగా ఉంది. భారత్ జట్టులో అభిషేక్ శర్మ ఇప్పటివరకు అత్యుత్తమ బ్యాట్స్‌మన్. అతను ఆడిన ఐదు ఆటలలో, శర్మ 49.60 సగటు మరియు 206.66 స్ట్రైక్ రేట్‌తో 248 పరుగులు చేయగలిగాడు. భారత జట్టు ఫైనల్ పోరుకు వెళ్లే ముందు తదుపరి ఆటలో మరో అద్భుతమైన ఆటతీరును కనబరిచే అవకాశం ఉంది. అలాగే శ్రీలంక మ్యాచ్‌లో భారత స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ జాగ్రత్తగా ఆడాల్సిన బౌలర్ కావచ్చు. ఐదు ఇన్నింగ్స్‌లలో యాదవ్ 8.08 సగటుతో 12 వికెట్లు పడగొట్టి 5.65 ఎకానమీ రేటును కలిగి ఉన్నాడు. రాబోయే మ్యాచ్‌లో కూడా ఈ చైనామన్ ఆటగాడు ఇదే జోరును కొనసాగించనున్నాడు. మరోవైపు శ్రీలంక జట్టు నిరాశతో ఉంది. లంకేయులు ఆడిన బంగ్లాదేశ్, పాకిస్తాన్ రెండింటితోనూ జరిగిన మ్యాచ్‌ల్లో ఓటమిపాలయింది. రెండు మ్యాచ్‌లలో సున్నా పాయింట్లతో, శ్రీలంక అధికారికంగా పోటీ నుండి నిష్క్రమించింది. ఈ నిరుత్సాహంతో ఉన్న లంక టీమిండియాతో ఏ మేరకు విజయం సాధించుతుందనేది అనుమానమే. ఇక పిచ్ గుర్చి చూస్తే దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం ఇటీవల జరుగుతున్న కాంటినెంటల్ పోటీలలో బ్యాట్స్‌మెన్‌కు అనుకూలమైన వేదికగా మారింది. మిడిల్ ఓవర్లలో గోల్ చేయడం సవాలుతో కూడుకున్నప్పటికీ, పవర్‌ప్లే మరియు డెత్ ఓవర్లలో బ్యాట్స్‌మెన్ స్వేచ్ఛగా ఆడటం సులభంగా ఉంటుంది. ఇక్కడ ఛేజింగ్ చేసే జట్లకు పిచ్ మరింత సహాయకారిగా ఉంటుందని భావిస్తున్నారు.



## కొరియా ఓపెన్‌లో ప్రణయ్ నిష్క్రమణ
### అనుపమ, ఆయుష్, కిరణ్ ఓటమి

**న్యూఢిల్లీ:** కొరియా ఓపెన్ 2025లో హెచ్ఎస్ ప్రణయ్ మధ్యలోనే టోర్నీ నుండి నిష్క్రమించడంతో భారత్ ప్రచారం మొదటి రౌండ్‌లోనే ముగిసింది. దక్షిణ కొరియాలో జరిగిన కొరియా ఓపెన్‌లో ప్రణయ్‌తో సహా అందరు షట్లర్లు ముందుకు సాగకపోవడంతో భారత నిరాశపరిచింది. ప్రణయ్ ఆటమధ్యలో వైదొలగగా, మిగిలిన ఆయుష్ శెట్టి, కిరణ్ జార్జ్, అనుపమ ఉపాధ్యాయ వంటి ఇతర భారతీయులు కూడా ప్రారంభంలోనే నిష్క్రమించారు. ఇక పురుషుల సింగిల్స్ ప్రారంభ మ్యాచ్ ప్రారంభమైన 12 నిమిషాలకే, ఇండోనేషియాకు చెందిన చికో ఆరా ద్వి వార్డోయోతో జరిగిన మ్యాచ్‌లో ప్రణయ్ గాయం కారణంగా టోర్నీ నుండి వైదొలగాడు. ప్రణయ్ 8-16తో వెనుకబడిన సమయంలో క్రాస్‌కోర్ట్ స్మాష్ భారత ఆటగాడు ఆఫ్ గార్డ్‌కు క్యాచ్ ఇవ్వడంతో అతను మ్యాచ్‌ను మధ్యలో వదిలివేయాల్సి వచ్చింది. పురుషుల సింగిల్స్‌లో, శెట్టి 18-21, 18-21 తేడాతో సు లి యాంగ్ చేతిలో ఓడిపోగా, కిరణ్ జార్జ్ సింగపూర్‌కు చెందిన లోహ్ కీన్ యూ చేతిలో 55 నిమిషాల్లో 14-21, 22-20, 14-21 తేడాతో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో అనుపమ ఉపాధ్యాయ ఇండోనేషియాకు చెందిన నాల్గవ సీడ్ పుత్రి కుసుమ వార్దానీ చేతిలో 16-21, 15-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో మోహిత్ జగ్లాన్ మరియు లక్షిత జగ్లాన్ జంట కూడా మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. భారత జంట యుచి షిమోగామి మరియు సయాకా హోబారా జంట చేతిలో 7-21, 14-21 తేడాతో వరుస సెట్లలో ఓడిపోయింది.



వాణిజ్యం

## రూ.13 వేల కోట్ల నిధుల సమీకరణకు
# ఐపిఒ రూటులో 15 కంపెనీలు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** భారత్‌లోని ఫార్మారంగం హెల్త్‌కేర్ పరిశ్రమలు ఐపిఒలకు సిద్ధం అవుతున్నాయి. సుమారు 12 వేల కోట్లనుంచి రూ.13 వేల కోట్లవరకూ ఐపిఒలు జారీచేసి నిధులు సమీకరించుకోవాలని నిర్ణయించాయి. రానున్న ఆరునుంచి తొమ్మిదినెలల్లోనే మొత్తం 15 కంపెనీలు ప్రైమరీ మార్కెట్‌లోకి వస్తున్నాయి. ఇందుకు సంబంధించి ఈ కంపెనీలన్నీ కూడా సెబీ వద్ద డ్రాఫ్ట్‌రెడ్ హెర్రింగ్‌ప్రాస్పెక్టస్‌లను దాఖలుచేసాయి. ఇందిరా ఐవిఎఫ్ గత జులైలోనే రూ.3500 కోట్లమేర సేకరించాలని నిర్ణయిస్తే సహజానంద్‌మెడికల్ టెక్నాలజీస్ రూ.1500 కోట్ల ఇష్యూతో వస్తోంది. ఇతర ఫైలింగ్స్ చూస్తే నెఫ్రోప్లస్ సుమారు రు.2వేల కోట్లు, మాల్‌బయో డయాగ్నస్టిక్స్ రూ.200 కోట్లు, కోటెక్ హెల్‌నతకేర్ రూ.500 కోట్లతో వస్తుండగా సుదీప్ ఫార్మా రూ.95 కోట్లకు సెబీవద్ద దరఖాస్తులుచేసాయి. ఇక గాడియమ్ ఐవిఎఫ్, వుమన్ హెల్త్ కూడా రూ.500 కోట్లతో ఐపిఒలకు వస్తున్నాయి. కొన్ని కంపెనీలు ఇప్పటికే సెబీనుంచి అనుమతులు సాధించాయి. రుబికాన్ రీసెర్చ్ 1085 కోట్లు, కరోనా రెమిడీస్ రూ.800 కోట్లు, ఇతర ఆమోదం పొందిన సంస్థల్లో పరమేవుబయోటెక్ రూ.600 కోట్లు, ఆల్‌కెమ్ లైఫ్‌సైన్సెస్ రూ.190 కోట్లు, పరాస్ హెల్త్‌కేర్ రూ.900 కోట్లు, వీడా క్లినికల్ రీసెర్చి రూ.500 కోట్లు, గుజరాత్ కిడ్నీ, సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రి రూ.128 కోట్లకు ఐపిఒలు జారీచేసేందుకు ఇప్పటికే అనుమతులు సాధించాయి. శామ్‌కో సెక్యూరిటీస్ రీసెర్చి అనలిస్టు సౌరవ్ చౌబే మాట్లాడుతూ పునరుత్పత్తి విభాగంలో వ్యూహాత్మక మార్పులు వస్తున్నాయని ఇన్వెస్టర్‌ల ఆసక్తికూడా ఈ రంగంపై పెరుగుతోందని అన్నారు. దీనికితోడు నపుంసకత్వం కేసులు రోజురోజుకూ పెరుగుతుండటంతో ఎఆర్‌టి వైద్యవ్యవస్థకు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. ఈ రంగం సమిష్టిగా 15 శాతంమేర వృద్ధికి అవకాశం ఉందన్నారు. ఇందిరా ఐవిఎఫ్, గాడియమ్ ఐవిఎఫ్‌లు రహస్యరూటులో ఐపిఒలకు వస్తున్నాయి. కొవిడ్‌కాలంనుంచే ఎక్కువగా భారత్, ఇండియాలు ఈ రెండురంగాల్లో పెట్టుబడులనుప్రోత్సహిస్తున్నట్లు ఆనంద్‌రాఠి సలహాసంస్థ సిఇఒ సమీర్ బెహల్ అన్నారు.

## 95% సంపద దాతృత్వానికే!
### ప్రపంచ దిగ్గజ బిలియనీర్ ఎల్లిసన్



**ముంబయి, సెప్టెంబరు 25:** ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడు, టెక్ దిగ్గజం ఒరాకిల్ వ్యవస్థాపకుడు లారీ ఎల్లిసన్ సంచలన నిర్ణయం ప్రకటించారు. తన మొత్తం సంపదలో 95 శాతాన్ని దానం చేయాలని నిర్ణయించుకున్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ సూచీలోచూస్తే లారీ ఎల్లిసన్ సంపద ప్రస్తుతం 393 బిలియన్ డాలర్లు (రూ. 34.6 లక్షల కోట్లు). ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో వచ్చిన అనూహ్యమైన వృద్ధి కారణంగా 2025లో ఒరాకిల్ షేర్ల విలువ భారీగా పెరిగింది. కంపెనీలో ఇప్పటికీ 41 శాతం వాటా ఉన్న ఎల్లిసన్ సంపద ఒక్క రోజులోనే అమాంతం పెరిగింది. దీనికి తోడు టెస్లాలో కూడా ఆయనకు గణనీయమైన వాటాలు ఉన్నాయి. ఇక తన సంపదను దాతృత్వానికి వినియోగిస్తానని 2010లోనే ఎల్లిసన్ 'గివింగ్ ప్లెడ్జ్' తీసుకున్నారు. ఇందులో భాగంగా తన సంపదలో 95 శాతం విరాళంగా ఇస్తానని ప్రతిజ్ఞ చేశారు. అయితే, ఆయన ఇతర బిలియనీర్లలా సంప్రదాయ స్వచ్ఛంద సంస్థల వైపు మొగ్గు చూపడం లేదు. దానికి బదులుగా తన సొంత సంస్థల ద్వారానే ఈ బృహత్కార్యాన్ని చేపట్టాలని ఎల్లిసన్ భావిస్తున్నారు. ఇందులో భాగంగానే ఎల్లిసన్ తన దాతృత్వ కార్యక్రమాల్ని ప్రధానంగా ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన లాభాపేక్ష లేని సంస్థ ఎల్లిసన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ద్వారా కొనసాగిస్తున్నారు. ఇది ముఖ్యంగా ఆరోగ్య సంరక్షణ, ఆహార భద్రత, వాతావరణ మార్పులు, తి। పరిశోధన.. ఈ నాలుగు కీలకమైన ప్రపంచ సవాళ్లపై దృష్టి సారిస్తోంది.



## ఒక్కరోజులో రూ.3 లక్షలకోట్లు ఆవిరి!

**ముంబయి, సెప్టెంబరు 25:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఐదోరోజు నష్టపోయాయి. మెటల్ సూచీలు మినహా మిగతా రంగాల్లో అమ్మకాలతో మార్కెట్లు ఒత్తిడికి గురయ్యాయి. ట్రంప్ హెచ్1బీ పాలసీ నేపథ్యంలో మరోసారి ఐటీ స్టాక్స్ భారీగా పతనమయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,574.31 పాయింట్ల నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 81,092.89 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్ 81,840.73 పాయింట్ల గరిష్టానికి చేరుకుంది. చివరగా 555.95 పాయింట్లు పతనమై.. 81,159.68 వద్ద స్థిరపడింది. ఒక్కరోజులోనే బిఎస్ఇ మూడు లక్షలకోట్ల మేర టర్నోవర్ లాస్ అయినట్లు తేలింది. ఎన్ఎస్ఇ నిఫ్టీకూడా 166.05 పాయింట్లు తగ్గి 24,890.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు దాదాపు 1,405 షేర్లు లాభపడగా.. 2,586 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా మోటార్స్, ట్రెంట్, శ్రీరామ్ ఫైనాన్స్, టీసీఎస్, పవర్ గ్రిడ్ నష్టాలను చవిచూశాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో, యాక్సిస్ బ్యాంక్, ఓఎన్‌జీసీ, హీరో మోటోకార్ప్ లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే మెటల్ 0.22 శాతం లాభపడగా.. మిగతా అన్ని సూచీలు కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆటో, పవర్, రియాల్టీ ఒక్కొక్కటి ఒకశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ సూచీలు ఒక్కొక్కటి 0.7శాతం తగ్గాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని యూఎస్ సర్కారు ఇటీవల హెచ్1బీ వీసాపై చేసిన ప్రకటన ఐటీ కంపెనీల షేర్లు నష్టాలను పెంచింది. ఇప్పటివరకు వరుసగా ఐదు సెషన్లలో నష్టాలను నమోదు చేయడంలో ఈ ఇండెక్స్ ఇప్పుడు 6శాతానికిపైగా పడిపోయింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (గదిళీ) షేర్లు ఇండెక్స్‌లో అత్యధికంగా నష్టపోయాయి. 2.5 శాతానికి పైగా పడిపోయి 52 వారాల కనిష్ట స్థాయి రూ.2,956.90కి చేరుకున్నాయి. పెర్సిస్టెంట్ సిస్టమ్స్, హెచ్‌సీఎల్ టెక్ షేర్లు దాదాపు 2శాతం తగ్గాయి.

## రూ.40వేలకోట్లతో ఫుడ్‌ప్రాసెస్ ఇండస్ట్రీస్
### ఒకటి కర్నూలు, 2 మహారాష్ట్రలో.. కేంద్ర ఆహార మంత్రిత్వశాఖతో రిలయన్స్ ఒప్పందం

**ముంబయి, సెప్టెంబరు 25:** రియలన్స్ కన్స్యూమర్ ఉత్పత్తులవిభాగం కేంద్ర ఆహారమంత్రిత్వశాఖతో ఒప్పందం చేసుకుంది. రూ.40 వేల కోట్లతో ఆహారశుద్ధి పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఒడంబడికపై ఢిల్లీలో జరిగిన వరల్డ్ ఫుడ్ ఇండియా సదస్సులో సంతకాలు జరిగాయి. గత ఆగస్టులోనే రిలయన్స్ ఇండస్ట్రీస్ ఇందుకు సంబంధించి ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుచేస్తున్నట్లు ప్రకటించింది. ఆసియాలోనే అతిపెద్ద సమీకృత ఫుడ్ పార్కులు ఎఐ ఆధారిత యాంత్రీయకరణ, రోబోటిక్స్, అధునాతన టెక్నాలజీతో వీటిని నిర్మిస్తామని ప్రకటించింది. రిలయన్స్ కన్స్యూమర్ విభాగం రిలయన్స్ రిటైల్‌నుంచి వచ్చిందే. రిలయన్స్‌గ్రూప్‌తో నేరుగా అనుబంధ సంస్థగా నిలుస్తోంది. స్థాపించిన మూడేళ్లలోనే రూ.11వేలకోట్ల రాబడులుసాధించింది. ఎంఒయుప్రకారం రిలయన్స్ కన్స్యూమర్ విభాగం రూ.1500 కోట్లకుపైగా నిధులతో ఇంటిగ్రేటెడ్ వనరులున్న ఫుడ్ పార్కులు ఏర్పాటుచేస్తుంది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్, కాటోల్ వద్ద ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలులోను ఈ పార్కులు ఏర్పాటుచేస్తుంది. రిలయన్స్ డైరెక్టర్ ఇషా అంబాని మాట్లాడుతూ గ్రూప్ గ్రోత్ ఇఇజిన్‌లలో ఈ ఆర్సీపిఎల్ ఒకటని ఐదేళ్లలో లక్షకోట్ల రాబడులు సాధించే లక్ష్యంతో ఉన్నట్లు వెల్లడించారు.

## వచ్చే ఏప్రిల్ నుంచే డిజిటల్ పేమెంట్ వ్యవస్థలో
# చెల్లింపులకు రెండంచెల ధృవీకరణ వ్యవస్థ!
### తప్పనిసరిచేస్తూ ఆర్బీఐ మార్గదర్శకాలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** డిజిటల్ లావాదేవీలు మరింత సురక్షితంగా కొనసాగించేందుకువీలుగా ఆర్బీఐ రెండంచెల ధృవీకరణను తప్పనిసరిచేస్తోంది. కొత్త వ్యవస్థను వచ్చే ఏడాది ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి అమలుచేయాలనినిర్ణయించింది. అన్ని చెల్లింపుల వ్యవస్థ కంపెనీలు పేమెంట్ వ్యవస్థల కల్పన సంస్థలు ఈ రెండంచెల ధృవీకరణ వ్యవస్థను విధిగా అమలుచేయాలని ఆర్బీఐ ఆదేశాలు జారీచేసింది. బ్యాంకులు, నాన్‌బ్యాంకింగ్‌కంపెనీలు కూడా వీటిని అమలుచేయాల్సి ఉంటుంది. అన్ని లావాదేవీల్లోను ఎస్ఎంఎస్ ఆధారిత ఒటిపిని రెండంచెల ధృవీకరణలో అమలుచేస్తాయి. ఈ మార్గదర్శకాలు అన్ని దేశీయ డిజిటల్ చెల్లింపులతోపాటు కార్డ్‌నాట్‌ప్రెజెంట్, క్రాస్ బోర్డర్ అంటే అంతర్జాతీయ లావాదేవీలకు సైతం వర్తిస్తాయి. అంతర్జాతీయ లావాదేవీలకు కార్డు కస్టమర్లు ఈ చెల్లింపుల వ్యవస్తను 2026 అక్టోబరు ఒకటినుంచి అమలుచేయాలి. కార్డు సిద్ధంగాలేనిపక్షంలో ఈ లావాదేవీల్లో ఒటిపిలు తప్పనిసరి అవుతాయి. చెల్లింపులు విఫలం అయితే అందుకు కస్టమర్లకు చెల్లింపు వ్యవస్థల కంపెనీలే బాధ్యత వహించాలి. ఈ మార్గదర్శకాలు డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ చట్టం 2023 ప్రకారం కూడా అమలుచేస్తున్నట్లు ఆర్బీఐ ప్రకటించింది.

## రూ. 62,370 కోట్ల వ్యయంతో
# 97 తేజాస్ యుద్ధ విమానాలు
### రక్షణ మంత్రిత్వశాఖతో హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఒప్పందం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 25:** రక్షణమంత్రిత్వశాఖ 62,370 కోట్ల రూపాయల వ్యయంకాగల 97 తేజాస్ మార్క్ 1ఎ యుద్ధవిమానాలను తయారుచేసి ఇచ్చేందుకు ఒప్పందంచేసుకుంది. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ ఈ విమానాలను తయారుచేసి రక్షణ మంత్రిత్వశాఖకు సరఫరాచేస్తుంది. ఎయిర్‌క్రాఫ్ట్ తయారీలో మొట్టమొదటి భారీస్థాయి స్వదేశీ డీల్‌గా ఈ ఒప్పందంరికార్డయింది. రక్షణరంగ వ్యవహారాల కేబినెట్‌కమిటీ గత ఆగస్టులోనే ఈ ఒప్పందానికి ఆమోదం తెలిపింది. ఐఎఎఫ్‌వద్ద ఉన్న మిగ్ 21 స్క్వాడ్రన్ విమానాలకు వీడ్కోలు చెప్పడం వాటిస్థానంలో 87 తేజాస్ యుద్ధవిమానాలను కొనుగోలుచేయాలని ఆనాడే నిర్ణఇంచారు. ఈ కొత్త విమానాలకు గగనతల రక్షణ వ్యవస్థతోపాటు మారిటైమ్ సామర్థ్యంతోపాటు శత్రువిమానాలను తుదముట్టించే సామర్థ్యం కూడా ఉంటుంది. మొత్తం 68 సింగిల్ సీట్ యుద్ధవిమానాలు 29 రెండు సీట్ల శిక్షణ యుద్ధవిమానాలు తయారవుతాయి. 2027-28నుంచి వీటి డెలివరీలు ప్రారంభం అయి ఆరేళ్లలో మొత్తం తేజాస్ విమానాలను రక్షణ వ్యవస్థకు అప్పగిస్తారు. పన్నులు మినహాయించి ఈ ఒప్పందం 62,370 కోట్ల విలువైనదిగా ఉంది. కొత్త ఒప్పందం గతంలో చేసుకున్న 83 తేజాస్ ఎంకె 1ఎ యుద్ధవిమానాలు 48 వేల కోట్లతో నిర్మించి ఇవ్వాలన్నది కూడా ఉంది. అయితే ఈ ఒప్పందం అమలులో జాప్యం జరిగింది. తాజా కొనుగోళ్లతో భారత్ విదేశీ రక్షణ వ్యవస్థలపై ఆధారపడటం కూడా తగ్గించుకోగలుగుతుంది. తేజాస్ విమానం తయారీ 105 భారత సరఫరాదారులనుంచి అందుతుంది. దీనివల్ల 11,750 ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించినట్లవుతుంది. స్వయంరక్షాకవచ్ ఎలక్ట్రానిక్ వార్‌ఫేర్ వ్యవస్థను కూడా ఈ తేజాస్‌లో అమరుస్తున్నారు. ఉత్తమ్ ఏసా రాడార్ వ్యవస్థలు కూడా ఉంటాయి. తయారీ మొత్తం దేశీయ విడిభాగాలతోనే ఉంటుంది. కొత్తగా 67 స్వదేశీ పరికరాలు కూడా వీటిలో అమరుస్తున్నారు. వీటితో ఇప్పటివరకూ ఉన్న మిగ్21 విమానాలు క్రమేపీ తొలగిస్తుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14